విద్యావికాసం
2024-25

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
Advt Spl. Feature

పేజీలు 16 | ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

సర్వీస్ రూల్స్ సమస్య తీరేదెన్నడు

- 20 ఏండ్లుగా కోర్టులో నలుగుతున్న కేసు
- ఇన్‌చార్జ్ ఎంఈవోలు ఇంకెన్నాళ్ళు
- ప్రస్తుత నిబంధనలతో తాత్కాలిక భర్తీలకు బ్రేక్
- 4 మండలాలకు ఒక్క ఎంఈఓ
- 45 మండలాలకు 14 మందే
- పాఠశాలల పర్యవేక్షణ కరువు
- కుంటుపడుతున్న ప్రభుత్వ విద్య
- రాష్ట్రంలో 61 లక్షల మంది విద్యార్థులు
- 20 వేల ఉపాధ్యాయ ఖాళీలు
- 492 ఎంఈఓ పోస్టులు అవసరం
- తీవ్రంగా నష్టపోతున్న విద్యార్థులు
- చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలు

సీఎం చొరవ తీసుకోవాలి : టీఎస్‌యూటీఎఫ్



ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరచడం కోసం, నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు నాణ్యమైన బోధన జరిగేలా చూసే బాధ్యత మండల విద్యాశాఖ అధికారులది. ఇలాంటి పోస్టులను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్యలను గాలికి వదిలేసి ఉన్న పాఠశాలలను నిర్వీర్యం చేసి ప్రయివేటును ప్రోత్సాహించిందనే విమర్శలు వచ్చాయి. వీటిని కప్పిపుచ్చుకోవడానికే కేజి టూ పీజీ విద్యను ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంది.

మిగతా 2లో...

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తెలిపారు. మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు అమ్మ ఆదర్శ పాఠశాల పథకంతో పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోనే ముందున్నామని చెప్పారు. 2020 నుంచి 2024 వరకు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచి ఫలితాలను సాధించిందని, భవిష్యత్‌లో కూడా మంచి ఫలితాల కోసం కృషి చేస్తామని తెలిపారు. నవతెలంగాణ విద్యారంగంపై తీసిన ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంశాలు ఈ విధంగా ఉన్నాయి.



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

- పదవ తరగతిలో 90.39 శాతం ఉత్తీర్ణత
- 20 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం
- భద్రాద్రి కొత్తగూడెం విద్యా శాఖ అధికారి వెంకటేశ్వరచారి

నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరిగైన విద్యను అందిస్తున్నామని డీఈవో వెంకటేశ్వర చారి అన్నారు. ఈ జిల్లాలో కార్పొరేట్ విద్యకు సంబంధించిన అనేక పాఠశాల ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం అందిస్తున్న మెరుగైన విద్యకు విద్యార్థులు అధిక సంఖ్యలో చేరుతున్నారని తెలిపారు. జిల్లాలో 2023 -24 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 90.39 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తం 12,341

మిగతా 2లో...

సర్వీస్ రూల్స్ సమస్య తీరేదెన్నడు

నవతెలంగాణ-ఇల్లందు

ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరచడం కోసం, నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు నాణ్యమైన బోధన జరిగేలా చూసే బాధ్యత మండల విద్యాశాఖ అధికారులది. ఇలాంటి పోస్టులను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్యలను గాలికి వదిలేసి ఉన్న పాఠశాలలను నిర్వీర్యం చేసి ప్రయివేటును ప్రోత్సాహించిందనే విమర్శలు వచ్చాయి. వీటిని కప్పిపుచ్చుకోవడానికే కేజి టూ పీజీ విద్యను ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంది.

నాటి ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు ప్రమాద ఘటికలు మోగుతున్నాయి. ప్రాథమిక విద్యపై తగిన పర్యవేక్షణ లేకపోవడంతో విద్య కుంటుపడుతోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోతోంది. దీనికి ప్రధాన కారణం దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈఓ ఇన్‌చార్జీల పాలన కొనగాగడమే. ప్రస్తుతం ఈ వ్యవస్థలకు గ్రహణం పట్టింది. ప్రభుత్వ ఉత్తర్వులు వస్తే తప్ప కనీసం ఇన్‌చార్జి ఎంఈఓలు నియమించే అవకాశం కలెక్టర్లకు కూడా లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వ విద్య నిర్వీర్యమైయ్యే ప్రమాదం పొంచి ఉంది.

20 ఏండ్లుగా కోర్టులో నలుగుతున్న కేసు

ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠాశాలల్లో ఉండే పీజీహెచ్ఎంలు ఎంఈఓ పోస్టులకు అర్హులు. ఈ ప్రకారం నాటి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2005 వరకు కలెక్టర్‌లే ఇన్‌చార్జి ఎంఈఓ పోస్టులను భర్తీ చేశారు. అనంతరం సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పిజి హెచ్ఎంలకే ఎంఈఓ పోస్టులు ఇవ్వాలని ప్రభుత్వ పాఠాశాలల సంఘం గత 20 ఏండ్ల క్రితం కోర్టులో కేసు వేసినట్లు తెలిసింది. దీంతో ఈ కేసు ఎటూ తేలక పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. దీంతో అప్పటి నుండి ఎంఈఓ పోస్టుల భర్తీకి బ్రేక్ పడింది. అప్పటి ఎంఈఓలే నేటికి కొనసాగుతున్నారు. యేటా ఎంఈఓలు రిటైర్డ్ అవుతుండటంతో వారి సంఖ్య తగ్గుముఖం పట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాలకు 6గురు ఇన్‌చార్జి ఎంఈఓలు ఉండగా ఖమ్మం జిల్లాలో 21 మండలాలకు రెగ్యులర్ 2, ఇంచార్జిలు 6గురులు ఉన్నారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 45 మండలాలకు 14 మంది ఎంఈఓలు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం ఒక్క ఇన్‌చార్జి 3, 4 మండలాలను పర్యవేక్షించాల్సి వస్తోంది. ఇక వారు ప్రాతినిద్యం వహిస్తున్న పాఠశాలలో బోధనకు సమయం లేకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం మండల కేంద్రాల్లో రెగ్యులర్ ఎంఈఓలు నియమించడం లేదు. ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని, కోర్టు కేసులు, సర్వీసు రూల్స్ తదితర కారణాలతో ప్రభుత్వం రెగ్యులర్ ఎంఈఓలను నియమించడంలేదని తెలిసింది.



ప్రభుత్వ విధానాలతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో ప్రాథమిక కుంటుపడుతోంది. దీందో విద్య అస్తవ్యస్తంగా మారింది. ఖమ్మం జిల్లాలో 21 మండలాలు ఉన్నాయి. జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాలలు 2,500. ప్రాథమికోన్నత-450, ఉన్నత పాఠశాలలు-398, ఆంగ్ల పాఠశాలలు-225. సుమారు 70 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 10 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా 800 ఖాళీలు ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో సుమారు 61 లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలలో 31, రాష్ట్రంలో 492 మంది ఎంఈఓల పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. ఇల్లందు మండలంలో ప్రాథమిక పాఠశాలలు 63, ప్రాథమికోన్నత 13, ఉన్నత 13, ఆశ్రమ-3. 6,332 మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయ పోస్టులు 51 ఖాళీగా ఉన్నాయి.

పర్యవేక్షణ లోపం

మన విద్యా వ్యవస్థ మారుతున్న సమాజ అవసరాలకు, ప్రజల అభీష్టానికి అనుగుణంగా ఉండాలని అందరూ కోరుకుంటారు. విద్యాలక్ష్యాలు నెరవేరే రీతిలో పాఠశాల వ్యవస్థ రూపొందించాల్సిన అవసరం ఉంది. ప్రణాళికా రచన, పాలన వ్యవహారాలలో వారధిలా పనిచేయడానికి రెగ్యులర్ ఎంఈఓలో ఉండాలి. అలా జరగడం లేదు. జిల్లాలో ఎంఈఓలను నియమించకుండా మండలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్లకే అదనపు బాధ్యతలు ఇచ్చి ఇన్‌చార్జి ఎంఈఓలుగా నియమిస్తున్నారు. వారు రెండు బాధ్యతలు నిర్వర్తించడం భారంగా మారింది. దీంతో పాఠశాలలను పూర్తిస్థాయిలో సందర్శించి పర్యవేక్షణ చేయలేకపోతున్నారు. ఉపాధ్యాయుల పనితీరు, బలహీనతలు, బోధనాభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల ప్రగతి, సామర్థ్యానికి అవసరమయ్యే వృత్యంతర శిక్షణలు, పరీక్షల నిర్వహణ, వేతనాలు, ఇంక్రిమెంట్లు, బిల్లులు, మధ్యాహ్నా భోజన పథకం తదితరాలు అనేక అంశాలు పరిశీలించాల్సి ఉంది. ఎంఈఓ కార్యాలయంలో క్లర్క్స్ లేకపోవడంతో ఉపాధ్యాయులచేత పనులు చేయిస్తున్నారు. ఎంఈఓ తన పాఠశాలను చూసుకుంటూ మండలంలోని దాదాపు వందకు పైగా పాఠశాలలను పర్యవేక్షించడం కష్టసాధ్యమైన పని దీంతో ప్రాథమిక విద్య కుంటుపడుతోంది. 10వ తరగతి విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలతో పోటీ పడలేకపోతున్నారు. దీంతో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలు సాధించలేకపోతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న కొందరు ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనిచేసే చోటే ఉపాధ్యాయులు నివసించాలనే నిబంధన ఎవరూ పాటించడం లేదు. పట్టణాల నుంచి గ్రామాలలోని పాఠశాలలకు సకాలంలో హాజరు కాలేకపోతున్నారు. జిల్లాలోని పలు తండాలు, శివారు గ్రామాల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న చోట ఒకరు వస్తే మరొకరు గైర్హాజరతున్నారనే విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షణ అధికారుల లేకపోవడతో ప్రాథమిక విద్య కుంటుపడుతోంది.



ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలి : టీఎస్‌యుూటీఎఫ్ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల ప్రధాన కార్యదర్శులు

ప్రాథమిక విద్య బలోపేతానికి, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు రెగ్యులర్ ఎంఈఓలను నియమించాల్సిన అవసరం ఉందని టీఎస్‌యుూటీఎఫ్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శులు జివి. నాగమల్లేశ్వరరావు, కిషోర్ సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించాలి. దీని ప్రకారం రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి. స్కూల్ అసిస్టెంట్స్ సినియారిటీ ప్రకారం తాత్కాలికంగా ఎంఈఓలను ఎంపిక చేయాలన్నారు. ఎంఈఓ కార్యాలయంలో వివిధ రకాల పనులు ఉపాధ్యాలయులతో చేయిస్తున్నారు. దీనిని నిరోధించి క్లర్క్ పోస్టులు ఏర్పాటు చేయాలి.



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

మొదటిపేజీ తరువాయి

మంది విద్యార్థులు ఉండగా 12291 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 1112 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 1182 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. అందులో 10 / 10 జీపీఏ, 70 మంది విద్యార్థులు సాధించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించమని పిల్లలకు సాయంత్రం అల్పాహారం కూడా అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కోసం మరమ్మతులు జరుగుతున్నాయని అన్నారు. 20 కోట్ల రూపాయలతో ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తయ్యాయని రెండోదశ ఐటిడిఏ సంబంధించిన పాఠశాలలో 220 పాఠశాల సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమయ్యా త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. జిల్లాలో 697 పాఠశాలల్లో పనులు చేసే విధానంపై ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో తాగునీరు, మిషన్ భగీరథ నీటిని అందించకుండా పాఠశాల ఆవరణలో గాని, తరగతిలో గాని స్టీల్ ట్యాంక్ ఏర్పాటు చేసి దానికి సెడ్మెంట్ ఫిల్టర్ బిగించవలసిందిగా ఆదేశించారు. దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించి వర్షాకాలంలో వచ్చేటటువంటి వ్యాధులనైనా నివారించవచ్చని తెలిపారు.

పిల్లలు భోజన సమయంలో చేతులు కడుక్కోవడానికి, భోజన అనంతరం ప్లేట్స్ కడగడానికి స్టీల్ వాష్ బేసిన్ ఏర్పాటు చేయాలని, వాడిన నీరు ఇంకడానికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రికల్ పనులకు సంబంధించి వైరింగ్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు బిగించవలసిందిగా, వైరింగ్ మొత్తం కన్సిల్డ్ పద్ధతిలో చేయించవలసిందిగా సూచించారు. ఏకరూప దుస్తులు కోసం 1,26,380 మీటర్ల క్లాతు అవసరం ఉండగా మండలాల పాఠశాలకు అందజేశామని చెప్పారు.

పరీక్షలు ఏవైనా.. ఫలితాల్లో ప్రథమమే ధ్యేయం...

ఉత్తమ బోధన.. ఉన్నతమైన లక్ష్యం "బ్రిలియంట్" సొంతం

బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్



నవతెలంగాణ-బూర్గంపాడు

అందరికీ విద్య అందించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ అన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యా సంస్థ ఎల్కేజి నుండి నేడు జూనియర్ కాలేజ్ స్థాయికి ఎదిగి దినదినా అభివృద్ధి చెందుతూ 18 వసంతాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు. బ్రిలియంట్ విద్యా సంస్థ సమాజం విద్యతోనే చైతన్యం సాధ్యమవుతుందని తమ విశ్వాసమని ఆయన అన్నారు. విద్యార్థులను ఉన్నతమైన ఆశయాలతో వారి లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులకు అన్ని విధాల చదువుపై అవగాహన కలిగించడం బ్రిలియంట్ విధానాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు. సారపాకలో బ్రిలియంట్ విద్యాసంస్థ రాకముందు విద్యా విధానానికి బ్రిలియంట్ విద్యాసంస్థ స్థాపించిన తరువాత విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు కేరాఫ్ అడ్రస్ బ్రిలియంట్ నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ చేయడం మా ప్రత్యేకత అని ఆయన అన్నారు. వేం వం అనుసరించే విద్యా ప్రణాళి కల వల్ల అతి తక్కువ కాలంలో అత్యంత ఎక్కువ మంది విద్యార్థుల తల్లిదండ్రుల గుండె చప్పుడు బ్రిలియంట్ వెలుగుందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్, ఏకలవ్య వంటి జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను తయారు చేస్తూ ఎందరో పేద విద్యార్థులకు జాతీయ స్థాయి విద్యనందించుటకై నిరుపేద గ్రామీణ విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామని ఆయన అన్నారు. తిరుగు లేని విజయాలను బ్రిలియంట్ విద్యా సంస్థ సొంతం చేసుకొందని పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధిస్తూ నూరు శాతం ఫలితాలను సాధించి అందరి మన్ననలను బ్రిలియంట్ పొందుతుందని ఆయన అన్నారు. ఇంటర్లో కూడా రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్రస్థాయిలో నిలిపిన ఘనత ఒక బ్రిలియంట్కే సాధ్యమైందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా ప్రణాళికలతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉన్నతికి మార్గ దర్శకంగా బ్రిలియంట్ నిలిచిందని ఆయన అన్నారు. నిరంతరం ఎందరో విద్యార్థులను జేఎన్టీయూ, లయోలా కాలేజ్, కోటి ఉమెన్స్ లాంటి అత్యున్నత విశ్వ విద్యాలయాలకు ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాయించి సీటు సాధించడమే "బ్రిలియంట్" లక్ష్యమని ఆయన అన్నారు. ఒకటి కాదు రెండు కాదు నవోదయ, ఏకలవ్య, సైనిక్, టెన్త్ క్లాస్, ఇంటర్, ఎంసెట్ పరీక్ష ఏదైనా ఫలితాలలో తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంటూ విద్యా వ్యవస్థకే ఒక బ్రాండ్ అంబాసిడర్గా నిలిచిందని ఆయన అన్నారు.

అద్భుత విజయం..

10కి 10 జీపీఏలో ఆరుగురు

మాంటిస్సోరి గ్రూప్ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ నెడుంతుండం



నవతెలంగాణ-ఇల్లందు

పట్టణంలోని మాంటిస్సోరి గ్రూప్ఆఫ్ స్కూల్స్ గ్రేడుల్లోనూ గ్రేటెస్ట్ ఫలితాల్లోనూ హానెస్ట్గా నిలుస్తున్నట్లు పాఠశాలల చైర్మెన్ అండ్ కరస్పాండెంట్ జోస్ నెడుం తుండం తెలిపారు. ఈ యేడాది 10వ తరగతి ఫలితాలలో వై.అర్చన గౌడె, ఎ.మనస్విని, ఎస్. కోమలి, జి.ప్రహర్ష, జి.శ్రీవర్ధన్, బి.శ్రీకర్లు 10కి10జిపిఎ సాధించి నియోజకర్గంలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు. 141 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 139 మంది ఉత్తీర్ణులయ్యారు. 98.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. మారుతున్న విద్యావిధానాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా శాస్త్రీయ బోధననందిస్తూ గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులను భావి విజేతలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉదాత్త లక్ష్యభావనకు మొక్కబోని అంకితభావం, పట్టుదల కలిగిన ఉపాధ్యాయ బృందం నిరంతర కృషి చేస్తోందన్నారు. ఇంగ్లీషు మీడియంలో తనదైన ఒరవడిని కొనసాగిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగుతోందన్నారు.



అత్యధిక ఫలితాల అగ్రగామి శ్రీ సరస్వతి విద్యాలయం : ప్రిన్స్‌పాల్, కం డైరెక్టర్ సుధాకర్ నామ

నవతెలంగాణ-ఇల్లందు

పట్టణంలో పదవ తరగతి ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యాలయం అగ్రగామిగా నిలిచిందని ప్రిన్స్‌పాల్, కం డైరెక్టర్ సుధాకర్ నామ అన్నారు. 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 15 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. డి.భవ్యశ్రీ 9.5, ఎండి.సమీర భాను 9.2, ఎస్కె.సమ 8.8, ఓ.పర్షిత్ 8.8 జీపీఏ సాధించారని తెలిపారు. 37వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంలో తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



అసాధారణ ఫలితాలు మాస్టర్ మైండ్‌కే సాధ్యం

ప్రిన్స్‌పాల్ కం డైరెక్టర్ సర్వేశ్వరరావు

నవతెలంగాణ-ఇల్లందు

విద్యార్థులలో అసాధారణ ఫలితాలు సాధించడం మాస్టర్ మైండ్ కే సాధ్యమని ప్రిన్స్‌పాల్ కం డైరెక్టర్ సర్వేశ్వరరావు అన్నారు. ఎండి.సఫియా సుల్తానా 9.7, ఎస్ డొనాన్స్ లలెక్స్ 9.3, జె.భవ్యశ్రీ 9.3, కె.లక్ష్మి ప్రసన్న 9.3, పి.సంజన 9.2, ఎండి.అయేషా 9.2 జిపిఏ సాధించారని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయాలకు కారకులైన అధ్యాపక బృందానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యలో మేటి స్వప్నం 'శ్రీచైతన్య'

- అంచలంచెలుగా ఎదుగుతున్న విద్యాసంస్థ
- తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 110కి పైగా బ్రాంచీలు
- లక్ష మంది విద్యార్థులకు విద్యాబోధన
- పదివేల మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి
- అమెరికాలోని నాసలో 'శ్రీ చైతన్య' ప్రజెంటేషన్
- ఏడాదిలోనే ఇంజనీరింగ్ విద్యలోనూ తనదైన గుర్తింపు
- శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'శ్రీ చైతన్య' పేరుకు తగినట్టే చైతన్య స్ఫూర్తిని చాటుతూ...అంచలంచెలుగా ఎదుగుతోంది. 1997వ సంవత్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల 'ఇంతింతై వటుడింతై...' అన్నట్టుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థగా ఆవిర్భవించి 110కి పైగా బ్రాంచీలతో ముందుకు సాగుతోంది. నేడు లక్ష మందికి పైగా విద్యార్థులు ఈ విద్యాసంస్థలో చదువుతున్నారంటే అతిశయోక్తి కాదు. 2008లో స్కూల్ ఎడ్యుకేషన్‌లోకి ప్రవేశించి తెలంగాణ అంతా విస్తరించింది. శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రిసెర్చ్ పేరుతో 2023లో ఇంజినీరింగ్ విద్యలోకి ప్రవేశించింది. ఇలా గత రెండున్నర దశాబ్దాలుగా గుణాత్మక విద్యతో పాటు ఇంటర్మీడియెట్ విద్యారంగంలో కూడా అత్యున్నత విద్యాప్రమాణాలను పాటిస్తున్నట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య తెలిపారు. జేఈఈ, ఎంసెట్, నీట్, ఒలంపియాడ్...ఇలా పోటీ పరీక్షలేవైనా 'శ్రీ చైతన్య' మేటి అనిపించుకుంటోందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల గురించి మరెన్నో విషయాలను 'నవతెలంగాణ'తో పంచుకున్నారు.

వివరాలు శ్రీ విద్య మాటల్లోనే...

'లక్ష'లాది మందికి పైగా విద్యార్థులతో...

1997లో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ చైతన్య రాష్ట్రవ్యాప్తంగా 110కి పైగా శాఖలతో నేడు లక్ష మందికి పైగా విద్యార్థులతో కొనసాగుతోంది. పదివేల మందికి ప్రత్యక్షంగా ఈ సంస్థ ఆధారంగా జీవనోపాధి పొందుతున్నారు. గ్రామీణస్థాయి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెట్రోపాలిటిన్ స్థాయి క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను తెలంగాణ మారుమూల ప్రాంతాలకు విస్తరించిన ఘనత శ్రీ చైతన్య విద్యాసంస్థల సొంతం. అందరికీ అందుబాటులో ఉండే ఫీజులతో నిర్వహిస్తున్నాం. క్వాలిటీ ఎడ్యుకేషన్‌తో దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీ, నీట్, మెడికల్, సివిల్ సర్వీసెస్ వంటి ఎగ్జామినేషన్స్‌కు ఫౌండేషన్ నిర్మిస్తున్నాం. పోటీ పరీక్ష ఏదైనా ప్రతి సంవత్సరం వేలాది మంది ర్యాంకులు సాధించేలా తోడ్పాటునిస్తున్నాం. ఇటు స్కూల్, అటు జూనియర్ కళాశాలలతో తెలంగాణ శ్రీ చైతన్య అత్యధిక స్ట్రెంత్‌తో నెంబర్ 1గా నిలబడింది.

వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి...

తెలంగాణలో ఎమ్మెస్సీ, బీఎడ్‌లు చదువుకున్న ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలను శ్రీ చైతన్య కల్పిస్తోంది. పదివేల మందికి పైగా ఫ్యాకల్టీ విద్యాబోధన చేస్తోంది. ప్రతి సంవత్సరం టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేస్తున్నాం. అధ్యాపకులు, అభ్యాసకుల మధ్య సహృద్భావ వాతావరణం నెలకొల్పుతున్నాం. ఉద్యోగులు, విద్యార్థులకు సుందర స్వప్నంగా శ్రీ చైతన్య బాసిల్లుతోంది.

ఇంజనీరింగ్ విద్యారంగంలోకి...

శ్రీ చైతన్య గతేడాది నుంచి ఇంజినీరింగ్ విద్యారంగంలోకి అడుగిడింది. తల్లంపాడు సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలను శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రిసెర్చ్ పేరుతో నిర్వహిస్తున్నాం. ఏడాది కాలంలోనే దీనికీ మంచి గుర్తింపు తీసుకొచ్చాం. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌తో కెరియర్ డెవలప్‌మెంట్ ధ్యేయంగా కళాశాలను స్థాపించాం. ఇంటర్మీడియెట్, స్కూల్ ఎడ్యుకేషన్‌లో హైదరాబాద్, విజయవాడల్లో ఎలాంటి విద్యనిస్తున్నారో అలాంటి విద్యను ఖమ్మంలోనూ అందించాలనే సంకల్పంతో శ్రీ చైతన్య టెక్నాలజీ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. ఆ దిశగా సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్తున్నాం.

అమెరికా వరకు 'శ్రీ చైతన్య' ప్రతిభ..

2008లో స్కూల్ ఎడ్యుకేషన్‌లోకి అడుగుపెట్టి తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాం. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నాస ఐఎస్‌డీసీ వరల్డ్‌వైడ్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. అమెరికాలోని నాస సెంటర్లో మా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రజెంటేషన్ ఇచ్చి అవార్డులు పొందాం. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ నేతృత్వంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలను మరింత ముందుకు తీసుకెళ్తున్నాం.

ఇంటర్, డిగ్రీలలో సంచలనాలను సృష్టిస్తున్న సాహితీ

నవతెలంగాణ-ఇల్లందు

గత 22 సంవత్సరాలుగా ఇల్లందు విద్యారంగంలో సాహితీ జూనియర్, డిగ్రీ కళాశాలలు సంచలనాలను సృష్టిస్తున్నాయి. ఈ సంవత్సరంలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఇంటర్ విద్యకు సరికొత్త నిర్వచనం ఇచ్చి, నూతన పంథాను ఆవిష్కరించి నేడు సాహితీ విజయానికి వేదికగా వేలాది విద్యార్థుల గుండెల్లో నిలిచింది. విశాలమైన తరగతి గదులు, అనుభవంగల లెక్చరర్లచే విద్యాబోధన, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, ఈ యేడాది కూడా డిగ్రీ ఫలితాలలో సాహితీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు అన్ని గ్రుపులలో రాష్ట్ర జిల్లా స్థాయి ర్యాంకులు పొందారు.

సరికొత్త 'విజన్'తో...



- బోధన.. ఫలితాలు.. ర్యాంకుల్లో మభ్యపెట్టడం ఉండదు..
- ర్యాంకుల ప్రకటనల్లో తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలి...
- ర్యాంకుల ప్రకటనల్లో 'న్యూ విజన్'లో మోసాలు ఉండవు..
- తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు
- ఒక్క స్కూల్‌కు విభాగాల వారీగా ఐదుగురు ప్రిన్సిపాల్స్
- వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థుల మేలు కోసం..
- 'న్యూ విజన్' విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థుల మేలు లక్ష్యంగా 'న్యూ విజన్' విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. కొన్ని విద్యాసంస్థల మాదిరిగా బోధన, ఫలితాలు, ర్యాంకుల ప్రకటనల్లో మోసాలు..మభ్యపెట్టడం తమ సంస్థలో ఉండదని తెలిపారు. తెలంగాణలోనే ఐఐటీ, మెడికల్, ఎంసెట్ ఏ విభాగంలోనైనా 'న్యూ విజన్' ముందంజలో ఉందన్నారు. ఓపెన్, రిజర్వేషన్ ర్యాంకులను విడివిడిగా చూపించి పూర్తి పారదర్శకతతో ప్రకటనలు ఇచ్చే ఆనవాయితీ తమదని చెప్పారు. 'నవతెలంగాణ'తోఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. **వివరాలు సీహెచ్ జీకే ప్రసాద్ మాటల్లోనే...**

వ్యాపార దృక్పథం లేదు...

వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థులకు న్యాయం చేయాలనే ఆలోచనతో 2014-15లో న్యూవిజన్ కళాశాలను ఏర్పాటు చేశాం. ఖమ్మం నుంచి విద్యార్థులు ఐఐటీ ఇతరత్ర కోచింగ్‌లకు హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు పడుతున్న ప్రయాసలను దృష్టిలో ఉంచుకొని ఆ స్థాయి కోచింగ్‌ను ఇక్కడే ఇవ్వాలని సంకల్పించాం. రాష్ట్రంలోనే బెస్టు ఫ్యాకల్టీతో బోధన చేయిస్తూ ఫస్టు బ్యాచ్‌లోనే మెరుగైన ఫలితాలు సాధించాం. నీట్, జేఈఈ అడ్వాన్డ్, మెడికల్ ఇలా ఏ పోటీ పరీక్ష అయినా న్యూవిజన్ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని చెప్పేందుకు గర్వపడుతున్నాం.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటాం...

ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్-2024 ఫలితాల్లో న్యూవిజన్ ఓపెన్ కేటగిరీలో కళాశాల విద్యార్థులు కొప్పుల వర్షిత 395, గనిపిశెట్టి మహాశ్వి 732, గాదె శ్రీరామ్ 1039 ర్యాంకులు సాధించారు. 22 మంది విద్యార్థులు 99కి పైగా పర్సంటైల్ సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని విజయం ఖమ్మం జిల్లా నుంచి న్యూవిజన్ సాధించింది. వివిధ కేటగిరీల్లో వెయ్యి లోపు 17 ర్యాంకులు, ఐదువేల లోపు 54 ర్యాంకులు పొందాం. జిల్లాలోనే కాకుండా తెలంగాణ జిల్లాలోనే ఐఐటీ, మెడికల్, ఎంసెట్ ఏ విభాగంలోనైనా తెలంగాణ జిల్లాలోనే న్యూవిజన్ ముందుందని చెప్పేందుకు గర్వపడుతున్నాం. న్యూవిజన్ విద్యార్థులు ప్రతి ఏటా నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు.

స్కూల్ ఎడ్యుకేషన్‌లోనూ ముందంజ...

స్కూల్ ఎడ్యుకేషన్ విషయంలోనూ న్యూవిజన్ స్కూల్ ముందుంది. ఐఐటీలో మా కళాశాలకు వచ్చే ర్యాంకుల్లో 80 శాతం మా స్కూల్ విద్యార్థులు సాధించినవే. మా స్కూల్‌లో మొత్తం 2,800 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 250 మంది బోధన, బోధనేతర సిబ్బంది వారి కోసం పాటుపడుతున్నారు. పాఠశాలలో విభాగాల వారీగా ఐదుగురు ప్రిన్సిపాల్స్ ఉన్నారు. ప్రైమరీ, ప్రీ ప్రైమరీ, హైస్కూల్, ఫౌండేషన్, ఒలంపియాడ్‌లకు ప్రత్యేకంగా ప్రిన్సిపాల్స్‌ను ఏర్పాటు చేశాం. నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీపడకుండా ఉంటున్నాం కాబట్టే అత్యధిక మంది విద్యార్థులకు పదికి పది జీపీఏ, ఒలంపియాడ్‌లో చోటు దక్కించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలోనూ గత ఏడాది నుంచే 'న్యూవిజన్' స్కూల్ ప్రారంభమైంది.

కళాశాల విషయానికొస్తే...

కొద్ది మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కళాశాల ఏర్పాటు చేశాం. ప్రస్తుతం న్యూవిజన్ కళాశాలలో వెయ్యి మంది విద్యార్థులుంటే వారికి 40 మంది స్టేట్‌లోనే బెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా బోధన చేయిస్తున్నాం. ఫలితంగానే తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం.

ర్యాంకుల్లో మోసాలు లేవు...

కొన్ని విద్యాసంస్థల మాదిరిగా ర్యాంకుల్లో మోసాలు చేయడం 'న్యూ విజన్'కు ఏనాడూ అలవాటు లేదు. ఆలిండియా స్థాయి పోటీ పరీక్షల్లో రిజర్వేషన్, జనరల్ ర్యాంకులను విడివిడిగా చూపిస్తూ పారదర్శకంగా ప్రకటనలు ఇస్తున్నాం. ర్యాంకుల పేరుతో బురిడీ కొట్టిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకునే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్, జనరల్ ర్యాంకులు విడివిడిగా ప్రకటిస్తూ న్యాయబద్ధంగా వ్యవహరిస్తున్నాం. మిగతా విద్యాసంస్థలు కూడా ఇదేరీతిన ప్రకటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

శ్రీనలంద జూనియర్ కాలేజీ "స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం"

- కళాశాల చైర్మన్ ఎంవీ.చౌదరి, సీఈఓ ఎం.చైతన్య కృష్ణ

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 2024లో జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేయటం జరిగింది. ఈ ఫలితాలలో కొత్తగూడెం శ్రీ నలంద జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ ఎంవి.చౌదరి, సిఇఓ ఎం.చైతన్య కృష్ణ తెలిపారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విధ్యార్థులను వారు అభినందించారు. కళాశాలలో జరిగన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపిసీ విభాగం నందు లిక్కి విష్ణుత్ స్టేట్ 468/470 మార్కులతో స్టేట్ ఫస్ట్‌గా నిలిచాడని చెప్పారు. షేయిక్ రుబీనా స్టేట్ 467/470, గొడుగు గ్రీష్మ స్టేట్ 467/470, షేయిక్ నగీనా సాఫియా స్టేట్ 467/470, ధారావత్ సింధు 466/470, సాయి ప్రియదర్శిని 466/470. రౌతు ప్రసన్న లక్ష్మీ స్టేట్ 466/470, కె.భాను ప్రకాష్‌రెడ్డి స్టేట్ 465/470 మార్కులతో స్టేట్ టాపర్స్‌గా నిలిచారని తెలిపారు. ఇంకా



ఒకే క్యాంపస్ నుండి 26మంది విద్యార్థులు 460 మార్కులుపైగా సాధించి విజయకేతనం ఎగరవేశారని వెల్లడించారు.

జూనియర్ ఇంటర్ బైపీసి విభాగం నందు ఎం. భావనశ్రీ లక్ష్మి స్టేట్ 436/440, తాడిపర్తి ఝాన్సీ స్టేట్ 436/440, మహమ్మద్ మహినూర్ స్టేట్ 435/440, మహమ్మద్ సుమయ 434/440, ఎం.జోగేంధర్ స్టేట్ 434/440 మార్కులతో అఖండ విజయం సాధించారని, ఒకే క్యాంపస్ నుండి 440కి 430కి పైగా మార్కులు 12 మంది విద్యార్థులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేశారని తెలిపారు. జూనియర్ ఇంటర్ సీఇసీ విభాగం నందు కె.చర్విత‌శ్రీ స్టేట్ 452/500 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు పగడాల సాయి మనోజ్ స్టేట్ 989/1000, గుబ్బా పావని స్టేట్ 989/1000, జి.సాయి చరణ్ స్టేట్ 988/1000, జంగా వర్ష స్టేట్ 988/1000, గులామ్ శాహిర్ అన్సారీ స్టేట్ 987/1000, బి.నవన్ స్టేట్ 986/1000, పి.స్నేహా స్టేట్ 986/ 1000, కె.వరుణ్ స్టేట్ 986/1000 స్టేట్ అత్యున్నత మార్కులతో విజయం సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగం నందు జ్ఞాన చరిత స్టేట్ 989/1000, బి.సాయి సమైఖ్య స్టేట్ 983/1000 మార్కులతో విజయం సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంఇసీ విభాగం నందు నోముల రాజేష్ స్టేట్ 942/1000 మార్కులతో విజయకేతనం ఎగురవేశారని చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ ఎంవీ. చౌదరి, సీఈఓ ఎం. చైతన్య కృష్ణ అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ పటిష్ట ప్రణాళిక, అత్యుత్తమ అధ్యాపక





బృందం నిరంతర పర్యవేక్షణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గత రెండు సంవత్సరాలు జేఇఇ మేయిన్స్, అడ్వాన్స్ పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతూ ఇంటర్‌లోను స్టేట్ ఫస్ట్ మార్పులు సాధించటం శ్రీనలంద అకాడమిక్ ప్రోగ్రామ్ యొక్క విశిష్టతగా పేర్కొంటూ విజేతలైన విద్యార్థులను వారి తల్లితండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐవి.మల్లికార్జునరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంకితభావంతో బోధనలు.. 100 శాతం ఉత్తీర్ణత

- జవహర్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటస్వామి

నవతెలంగాణ-ఇల్లందు



పది ఫలితాలలో ఇంగ్లీషు మీడియం 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించామని కరస్పాండెంట్ కె.వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయులు సాయి అన్నారు. కె.మధుమిత 9.5, ఎన్.నవ్యశ్రీ 9.5, టి.తేజశ్రీ 9.2, ఎం.నందిని 9.2 బి.కావ్య, బి.సుశ్మశ్రీ 9.0 జిపిఏ సాధించినట్లు పేర్కొన్నారు. అనునిత్యం అంకితభావంతో అహర్నిషలు కష్టించి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. 1996లో పాఠశాల ప్రారంభించామన్నారు. 28 సంవత్సరాల నుండి తెలుగుమీడియం పాఠశాల నడుపుతూ ఎందరో విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దామని అన్నారు.ఆ అనుభవంతోనే 2010లో ఇంగ్లీషు మీడియంలో అత్యున్నత ప్రమాణాలతో విద్యనందించుటకు ముందుకు వచ్చామన్నారు. పిల్లలను ఉత్తమమైన ఐఐటీ, అయోన్స్, మెడికోస్‌గాను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. నర్సీరీ 10వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు మీడియం బోధన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. డే అండ్ రెసిడెన్సియల్ నడుపుతున్నట్లు తెలిపారు. విజయానికి కారకులైన తల్లిదండ్రులకు, అద్యాపక బృందానికి హృదయపూర్వక శుభాభివందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

- కళాశాల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు

నవతెలంగాణ-కొత్తగూడెం



ఇంటర్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని కళాశాల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకుల సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లి,దండ్రులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపిసీ గ్రూపులో కె.హాసిని 470కి 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థాయిలో నిలిచారని చెప్పారు. అదే విధముగా ఏ.భరత్ 467 మార్కులు, ఎస్. సాయి సంజన 466 మార్కులు, డి.నిఖిల్ 466 మార్కులు, వై. స్ఫూర్తి 466 మార్కులు, ఏ.వర్షిత 464 మార్కులు, ఎల్. అభిజిత్ 464 మార్కులు, ఎస్.శివ శంకర వరప్రసాద్ 464 మార్కులు, బి.సంహిత 464 మార్కులు, షేక్.తమన్నా 463 మార్కులు, సయ్యద్ అబ్దుల్ నదీమ్ 463





మార్కులు, ఎం. భవిత 462 మార్కులు, షేక్ అఫ్రీన్ 462 మార్కులు, ఏ.లహరి 462 మార్కులు, ఏ.సంతోష్ 462 మార్కులు, బి. పూజిత 462 మార్కులు, ఎం. గౌతమ్ భరత్ 461 మార్కులు, డి. హర్షవర్ధన్ సింగ్ 461 మార్కులు, కె.తనూష్ 460 మార్కులు సాధించారని చెప్పారు. బైపీసీలో బి.జ్యోత్స్న 440కి 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థాయిలో నిలిచారని చెప్పారు. అదే విధముగా పి.సిరి మహలక్ష్మి 437 మార్కులు, టి.క్షీరజ 436, కె. నవ్యశ్రీ435 మార్కులు సాధించారని వివరించారు. సీనియర్ ఇంటర్‌లో బైపీసీ గ్రూపులో కె.సాయి కిరణ్ 1000 మార్కులకు గాను 989 మార్కులు, ఎం సాధ్విక్ 988, ఎల్. పూజిత 987, షేక్ అయేషా తరన్నుమ్ 987 మార్కులు సాధించారని, ఎంపిసీ గ్రూపులో జి. చందన ప్రియ 1000కి 986 మార్కులు సాధించి కాలేజి కీర్తి ప్రతిష్టను ఇనుమడింపచేశారని తెలిపారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన అధ్యాపక బృందానికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించినందుకు డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీశ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణ కిషోర్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మున్ముందు విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

ఇల్లందులో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్న విద్యాసంస్థ శ్రీచైతన్య

నవతెలంగాణ-ఇల్లందు

తల్లిలాంటి శిక్షణ, తండ్రిలాంటి రక్షణతో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల స్థిరమైన ఫలితాలనందిస్తోంది. మూసధోరణులకు దూరంగా పాఠ్య పుస్తకాలు, అధ్యాపక బృందమే పునాదులుగా నాణ్యమైన అకడమిక్ సౌధాను నిర్మిస్తోంది. విద్యార్థులను స్వేచ్ఛగా ఆలోచింపజేసి సృజనాత్మకంగా మారుస్తోంది. అధ్యాపకుల నుండి విద్యార్థికి నాలెడ్జి ట్రాన్స్‌ఫర్ అత్యంత మెరుగ్గా అందేలా చేస్తోంది. బట్టీ పద్ధతులకు వ్యతిరేకంగా ప్రయోగాత్మక పద్ధతుల్లో బోధిస్తూ సబ్జెక్టుపై పట్టు సాధింపజేస్తోంది. శ్రీ చైతన్య అంతిమ లక్ష్యం సక్సెస్ మంత్రం ఇదేనని ప్రిన్స్‌పాల్ పత్తి శ్రీనివాస్ నవతెలంగాణతో అన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



నవతెలంగాణ-కొత్తగూడెంటౌన్

ఐటీడీఏ భద్రాచలం పరిధి లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా 2024 పదో తరగతి ఫలితాలలో (22/22) 100% రిజల్ట్ సాధించి ధరవత్ సంతోష్ అత్యధికంగా జీపీఏ 9 సాధించి పాఠశాల టాపర్ నిలిచాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ. భద్రు నవతెలంగాణకు తెలిపారు. 10 మంది విద్యార్థులు 8 ఆ పైన జీపీఏ సాధించి ప్రైవేటు పాఠశాలకు దీటుగా నడుపుతున్న పాఠశాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా. ఒకటి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన కలదు. అనుభవం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన, ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాలుగు జతల యూనిఫామ్స్, కాస్మోటిక్స్, టూత్ పేస్ట్ అండ్ బ్రష్, దుప్పట్లు టవల్ అందిస్తున్నారు. ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించి సైన్స్ ల్యాబ్ ద్వారా కృత్యాధార బోధన సౌకర్యం, క్రీడలలో శిక్షణ, డిజిటల్ టీవీ ద్వారా బోధన, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ కలదు. ప్రతినెలా ఉచితంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించబడును.



వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ మరియు సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ గావించి చున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో విశాలమైన వసతిగృహం కలిగి వుండి అనేక మంది గిరిజన విద్యార్థులను సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారన్నారు.

ఉత్తమ విద్యకు పునాదులు వేసిన రాధిక కాన్సెప్ట్ పాఠశాలలు

నవతెలంగాణ-మణుగూరు

మంచి లక్ష్యంతో పనిచేస్తున్న విద్యాసంస్థలు రాధిక కాన్సెప్ట్ పాఠశాలలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పాఠశాల భవనం ఏసీ తర్వాత గదులు, శిక్షణ పొందిన సీనియర్ ఉపాధ్యాయులతో అత్యుత్తమ ఫలితాలను ఏజెన్సీలో అందిస్తున్న విద్యాసంస్థ రాధిక కాన్సెప్ట్ పాఠశాలలు పారిశ్రామికంగా వేగంగా దూసుకుపోతున్న పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును మరో నూతన విద్యా కేంద్రం ప్రారంభమై రెండవ సంవత్సరంలోకి విజయాలతో ముందు అడుగు వేసింది. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విజయాలు సాధిస్తున్నామని యాజమాన్యం తెలిపింది. కిండర్ గార్డెన్ నుండే లెర్నింగ్, రీడింగ్, స్పీకింగ్, రైటింగ్ స్కిల్స్‌పై కేంద్రకరించి విద్యాబోధన నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలైన ఐఐటీ, జేఈఈ, ఎన్ఈఈ ఈటీ సాట్ ఫౌండేషన్ లక్ష్యంతో విద్యార్థులను సన్నద్ధం చేస్తూ శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యతోపాటు



డ్యాన్స్, మ్యూజిక్, యోగా, కరాటే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌తో పాటు కోకరికులం ఆక్టివిటీస్ రెగ్యులర్‌గా అందిస్తున్నామన్నారు. క్లాస్ రూమ్‌లో ఒత్తిడి లేకుండా విశాలమైన తరగతి గదులు పరిమితి విద్యార్థులతోనే తరగతుల నిర్వహణతో విద్యాబోధన నిర్వహిస్తున్నమన్నారు.

విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడమే శ్రీవిద్య లక్ష్యం

• కరస్పాంటెండెంట్ చైతన్య

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానంతో కూడిన మార్పులు తీసుకురావడంలో విద్య ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. అలాంటి విద్య శ్రీవిద్య పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి కొరత లేకుండా లభిస్తుంది. ఉపాధ్యాయుల ఎంపికలో యాజమాన్యం తీసుకునే నిర్ణయాలు అత్యంత ప్రామాణికతను కలిగి ఉంటుంది. అలాగే విద్యార్థులకు సైన్స్ ల్యాబ్, గణితం ల్యాబ్ అందుకు సంబంధించిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు వాటికి తగిన పీరియడ్స్‌ను కేటాయించడం జరుగుతుంది. విద్యార్థులకు మానసిక వికాసం కోసం స్కూలు యాజమాన్యం మాస పత్రికలను ప్రతి ఒక్క విద్యార్థికి ఇవ్వడం జరుగుతుంది. ఆ పత్రికలో ఉన్న అంశాలను విద్యార్థులు చదివి అర్థం చేసుకొని తెలియని



విషయాలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావడం, ఉపాధ్యాయులు వెంటనే వాటి పరిష్కార మార్గాలను చూపడం జరుగుతుంది. క్యారమ్స్, చెస్ పదవినోదం లాంటి ఆటలను ఆసక్తి ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ప్రతిరోజు శిక్షణ ఇవ్వడం, వీటితోపాటు సంగీత శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. అలాగే శారీరక వికాసం కోసం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రికెట్ మొదలైన ఆటల్లో ప్రోత్సహిస్తారు. అలాగే ఆత్మ రక్షణ కోసం బాలికలకు మాత్రమే ప్రత్యేక కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఆసక్తి ఉన్న బాలురు కూడా ఈ కరాటే శిక్షణలో తర్ఫీదు తీసుకుంటారు. అలాగే ప్రతి ఏటా విద్యార్థులకు వినోద యాత్ర కానీ, విజ్ఞాన యాత్ర కానీ, విహారయాత్రల కోసం బయటకు తీసుకువెళ్లడం జరుగుతుంది. విద్యార్థుల చేతిరాత అందంగా ఉంటే తలరాత మారుతుందనే నానుడిని నిజం చేయడానికి విద్యార్థులకు కాలిగ్రఫీ కోసం నిష్ణాతులైన టీచర్స్‌ని నియమించుకుంటారు. ఈ విధంగా విద్యార్థుల శారీరక మానసిక వికాసాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ఒలంపియాడ్ లాంటి పోటీ పరీక్షల కోసం 6వ తరగతి నుంచి విద్యార్థులకు సన్నద్ధం చేస్తున్నారు. ఈ విధంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ మా ఈ శ్రీవిద్య పాఠశాల హైదరాబాద్, ఖమ్మం, చీరాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం బ్రాంచుల్లో ప్రతి తరగతి గదిలో ఏసీలను ఏర్పాటు చేసి 30 మంది విద్యార్థులు మించకుండా గదులను సిద్ధం చేయడం జరిగింది.

100 శాతం ఉత్తీర్ణత సాధించాం

• ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్న కాకతీయ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్

నవతెలంగాణ-ఇల్లందు

కాకతీయ హైస్కూల్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తోందని ప్రిన్స్‌పాల్ కం. డైరెక్టర్ డి.రామచంద్రరావు అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాన్ని జోడించి విజ్ఞానపు మైనపు బొమ్మలుగా తీర్చి దిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలకు తగ్గట్లుగా పిల్లలను తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. ఈ యేడు 10కి10 జీపీఏ సాధించామన్నారు. డి.శ్రీహరి 10 జిపిఏ సాధించి పట్టణంలో చరిత్ర సృష్టించారని అన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. పదవ తరగతి పరీక్షకు 34 మంది హాజరు కాగ 34 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.



2023-24 విద్యా సంవత్సరంలో...

ఛాంపియన్ 'లిటిల్ ఫ్లవర్స్' విద్యా సంస్థలు

పరీక్ష ఏదైనా విజయం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతం

- 10, ఇంటర్‌తో పాటు పోటీ పరీక్షలలో అఖండ విజయాలను అందుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

2023-24 విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించి ఈ విద్యా సంవత్సరంలోనే భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు ఛాంపియన్‌గా నిలిచాయి. తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ బిట్ల హాసిని 10/10 జీపీఏ సాధించటంతో పాటు 100శాతం ఉత్తీర్ణతతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పాఠశాల విద్యలో లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలిచాయి. అదేవిధంగా ఇంటర్ ఫలితాలలో 467 మార్కులను సాధించడమే కాక 49 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించి చరిత్రను సృష్టించారు.



అంతేకాకుండా ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాలలో నలజల లిఖిత 468/470, బాజీ మౌనిక 468/470, ఎండి సన తబస్సు 468/470 మార్కులు సాధించి రాష్ట్ర సెకండ్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా బైపీసీ విభాగంలో సైతం డిటెక్టర్స్ విద్యార్థినీ గ్లోరీ 438/440 మార్కులతో సంచలనం సృష్టించారు. ఇంటర్, 10 ఫలితాలతో పాటు ఎంసెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులదే పై చేయి అని చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో మోడీ మేఘన 3831 ర్యాంకును సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చరిత్రను సృష్టించింది. అంతేకాకుండా చలపాక వాసుదేవ మణిదీప్ కుమార్ సైతం 6352 ర్యాంకుని సాధించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను రాష్ట్రవ్యాప్తంగా వినిపించారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులకు ప్రశంసలు

ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి ఫలితాలను సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన నివాస గృహంలో ప్రత్యేకంగా అభినందించారు. గత 40 ఏళ్లుగా విజయం పరంపరను కొనసాగిస్తున్న లిటిల్ విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యాసంస్థలు రాజ్యమేలుతున్న రోజుల్లో కూడా సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ర్యాంకులను సాధించడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని వెన్ను తట్టి ప్రోత్సహించారు. ఇంటర్లో ఉత్తమ



ఫలితాలను సాధించడమే కాక ఎంసెట్ జేఈఈలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి మెమెంటోలను బహూకరించారు. ఎంతోమంది విద్యావేత్తల ప్రశంసలు అందుకుంటున్న లిటిల్ విద్యాసంస్థలు అందరికీ విద్య అన్న మాగంటి సూర్యం లక్ష్యసాధనలో పనిచేస్తూ లక్షలు పెట్టే కోచింగ్‌లు అవసరం లేకుండా నితిన్ ఫ్లవర్స్ విద్యా సంస్థలోనే అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు అర్థమయ్యే సులభ పద్ధతిలో విద్యను అందిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను సాధిస్తూ ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత శిఖరాలు అవరోధించేలాగా తయారు చేస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.

ఫలితాల్లో ప్రథమం...

- ఉత్తమ విద్యాబోధనకు నిలయం
- ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలం సారపాకలోని ముత్యాలమ్మ పేటలోగల ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమంగా..విద్యార్థుల భావిత రానికి మార్గదర్శకంగా నిలిచింది..ప్రముఖ విద్యావేత్త, సంఘ సేవా కర్త సానికొమ్ము బ్రహ్మారెడ్డి సారథ్యంలోని ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్లో అతి తక్కువ ఫీజులతో విశాలమైన తరగతి గదులు, వసతులు, సౌకర్యాలతో, పేద విద్యార్థులకు అందుబాటులో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థగా ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్ పేరుగాంచింది. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థుల భావి తరాలకు మార్గదర్శకంగా నిలిచింది. సారపాక చుట్టుపక్కల ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గం విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రముఖ విద్యావేత్త సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఈ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యా సంస్థను వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ప్రారంభించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవి ష్యత్తుగా మార్చారు. ఇక్కడ విద్యా భ్యాసం చేసిన ఎందరో విద్యార్థులు ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో ఉన్నతమైన ఉద్యోగాలలో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సాఫ్ట్‌వేర్ రంగాలలో వ్యాపారాలలో ఎందరో నిలిచి స్థిరపడ్డారు. సారపాకలో దాదాపు నలభై సంవత్సరాలుగా ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్లో చదువుకునే విద్యార్థులకు ఉత్తమమైన, క్రమశిక్షణ కలిగిన విద్యను అందిస్తోంది. ఈ హైస్కూల్ నుంచి ఇప్పటి వరకు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మూడు వేల పైగా ఉన్నారు.



విద్యాసంస్థ పేరే ఇంటి పేరుగా మారిన ప్రగతి బ్రహ్మారెడ్డి

సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఉన్నతమైన విద్యను అభ్యసించిన తర్వాత పేదలకు ఈ ప్రాంతంలో విలువలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రగతి విద్యానికేతన్ పాఠశాలను ప్రారంభించారు. అప్పటికే మంచి విద్యావేత్తగా పేరుగాంచిన సానికొమ్ము బ్రహ్మారెడ్డి తన పాఠశాలలో తనదైన శైలిలో అనేక మార్పులు, చేర్పులు తీసుకొచ్చి పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టారు. ఎందరో పేద విద్యార్థులకు విద్యా దానం చేసిన బ్రహ్మారెడ్డి తన ఇంటి పేరు బదులుగా తన పాఠశాల పేరే ప్రజలలో ప్రాచుర్యం పొందింది. దీంతో సానికొమ్ము బ్రహ్మారెడ్డి పేరు ప్రగతి బ్రహ్మారెడ్డిగా మారింది. తక్కువ ఫీజులతో విశాలమైన సౌకర్యాలతో, ఉత్తమమైన, క్రమశిక్షణతో కలిగిన అభ్యసించడమే ధ్యేయంగా తాను ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేసినట్టు ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యా సంస్థ అధినేత ప్రగతి బ్రహ్మారెడ్డి 'నవతెలంగాణ'కు తెలిపారు.

విద్యార్థుల్లోకానికి త్రివేణి స్కూల్ ఒక వెలుగు దివ్వెచి

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

వినూత్న విద్యా విధానాలతో కొత్తగూడెం పట్టణానికి వన్నె తెచ్చింది త్రివేణి. 31 ఏళ్ల విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు త్రివేణి సొంతం. యాజమాన్యం అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత శాస్త్రీయమైన విద్యా విధానాలతో పాఠ్యాంశాల బోధన జరిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉన్నతమైన విద్యాసంస్థగా అటు పిమ్మట హైదరాబాద్ మహా నగరంలో కూడా త్రివేణి పాఠశాల సంస్థలను స్థాపించి అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ క్లాస్ రూమ్స్, యాక్టివిటీ బేస్డ్ ఎడ్యుకేషన్, ఐఐటీ ఫౌండేషన్, ఐఐటీ ఇంపాక్ట్, నీట్, ఐఐటీ ఇగ్నైట్ మొదలైన కార్యక్రమాలతో విద్యారంగంలో ఎప్పటికప్పుడు నూతనంగా వస్తున్న విధానాలను అందించడం, విద్యార్థులకు ఉత్తమ శిక్షణను అందిస్తున్నది త్రివేణి పాఠశాల. అత్యుత్తమ సౌకర్యాలతో ఫైన్ సైన్స్ ల్యాబ్, పుస్తక గ్రంథాలయం త్రివేణి పాఠశాల ప్రత్యేకత. గణితం సులభంగా నేర్చుకోవడం కోసం అబాకస్, స్టడీ అవర్ ప్రోగ్రాం, వీటితో పాటుగా వేకప్ కాల్స్, గేమ్స్ అండ్ డ్రాయింగ్, కల్చరల్ ఆక్టివిటీస్, ఇంట్రా అండ్ ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం నిరంతరం త్రివేణిలో జరుగుతూనే ఉంటుంది. కెమెరాలతో పర్యవేక్షించడం, అంతేకాకుండా ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు ఆచరణాత్మక పద్ధతిలో బోధించడం కోసం ఫీల్డ్ ట్రిప్స్ ఇన్ని ప్రత్యేకతలు ఉన్న త్రివేణి విద్యాసంస్థలు 1994వ సంవత్సరం జూన్ 23వ తేదీన 135 మంది విద్యార్థులతో ఆరుగురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులతో ప్రారంభమై నేడు దాదాపు 12 వేలకు పైగా విద్యార్థులు, 1000 మందికి పైగా బోధన, బోధ నేతర సిబ్బంది, 15 బ్రాంచ్‌లు, 25 క్యాంపస్లతో ఐదు జిల్లాల్లో విస్తరించింది. తన కృషి ఫలితంగా రాష్ట్రస్థాయిలోనూ, జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ఫలితాలను త్రివేణి విద్యార్థులు సొంతం చేసుకుంటున్నారు. పూర్వం ఉన్న మార్కుల విధానంలోనూ అత్యధిక మార్కులను సాధించి పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన త్రివేణి, ప్రస్తుతం ఉన్న గ్రేడింగ్ విధానంలోనూ అత్యధిక 10/10 గ్రేడ్లను సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలకు త్రివేణి చిరునామాగా మారింది. పరీక్షా



ఫలితాలలోనే కాకుండా త్రివేణి విద్యార్థులు అనేక పోటీలలో పాల్గొని స్వర్ణ పతకాలు సాధించారు. త్రివేణి విద్యార్థి జెడ్.రామ్ గోపాల్ ఇన్స్పైర్లో జాతీయ అవార్డును సాధించి జపాన్లో జరిగిన సుఖురా అనే కార్యక్రమానికి ఎంపికయ్యాడు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో 2018 సంవత్సరానికి త్రివేణి సైన్స్ క్లబ్ విద్యార్థి గొల్లపూడి జిజ్ఞాస్ చౌదరి ఎంపికయ్యాడు. అంతర్జాతీయ చెస్ పోటీలలో త్రివేణి విద్యార్థి సుమేర్ హర్ష కాండిడేట్ మాస్టర్ అయ్యాడు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా అవార్డులు కూడా అనేకం త్రివేణి విద్యార్థులకు లభించాయి. ప్రతి సంవత్సరం ఐఐటి జేఈఈ పరీక్షలలో జాతీయస్థాయిలో అత్యుత్తమమైన ప్రతి పని కనబరుస్తూ పదిలోపు ర్యాంకులను సొంతం చేసుకుంటూనే ఉన్నారు త్రివేణి విద్యార్థులు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక ట్రిపుల్ ఐటీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు మొదలైన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో త్రివేణి అధునాతన సౌకర్యాలతో, బాల బాలికలకు వేరు వేరుగా, సమగ్ర విద్యాభ్యాసం, సంపూర్ణ పౌష్టికాహారం, పరిపూర్ణ వికాసం లక్ష్యాలుగా త్రివేణి హాస్టల్స్‌ను స్థాపించింది త్రివేణి. అత్యుత్తమ విద్యని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా అందించాలని సంకల్పంతో గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిలు, డైరెక్టర్లుగా కలిసి 1993లో కృష్ణవేణి జూనియర్ కళాశాలను స్థాపించి తదనంతరం త్రివేణి పాఠశాలను నెలకొల్పారు. త్రివేణి విద్యాసంస్థలు దినదిన ప్రవర్తమానమై అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థగా వెలుగొందుతున్నది.

జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల

- చైర్మెన్ డాక్టర్ భరత్ కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

ఉత్తమ విద్యా ప్రమాణాల ద్వారా అనుబోస్ విద్యా సంస్థ విద్యారంగంలో సత్తాచాటుతోందని విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కృష్ణ తెలిపారు. పాల్వంచలోని అనుబోస్ విద్యా సంస్థ విద్యారంగంలో 16 ఏండ్లు పూర్తి చేసుకుందని, ఈ విద్యాసంవత్సరం 2024-25 నుండి అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (AICTE) ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏకైక మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా గుర్తింపు పొందడం, జాతీయస్థాయిలో NAAC B ++ గ్రేడ్ సాధించడం జరిగిందని తెలిచేసారు. జిల్లాలోనే సువిశాల మైన ప్రాంగణం, విశ్వేతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బందితో బోధన, మౌలిక సదుపాయాల కల్పన, విశాలమైన క్రీడాప్రాంగణం, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతోపాటు అత్యుత్తమ ల్యాబ్స్ ద్వారా ప్రాక్టికల్ విద్యాబోదన కల్పిస్తున్నామన్నారు. స్థాపించిన నాటి ఇప్పటి వరకు జిల్లాలోనే ఇంజనీరింగ్, డిప్లొమాలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న సంస్థగా నిలిచిందని తెలియచేసారు.



ప్రతి విద్యార్థిని విజేతగా నిలపటమే 'జ్యోతి హై స్కూల్' లక్ష్యం

- కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యా ప్రపంచంలో విజేతగా నిలపడమే జ్యోతి హై స్కూల్ ప్రధాన లక్ష్యం అని కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి నవతెలంగాణతో అన్నారు. పట్టణంలోని భూపతి రావు కాలనీలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అత్యుత్తమ విద్యను అందించే లక్ష్యంతో జ్యోతి హై స్కూల్‌ని స్థాపించామని శ్రీధర్ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణతతో పాటు జ్యోతి హై స్కూల్ విద్యార్థులు వి.పల్లవి 9.8 జీపీఏ, భార్గవి 9.8 సాధించి జ్యోతి హై స్కూల్‌కి తిరుగు లేదని చాటి చెప్పారని అన్నారు. అంతేకాకుండా ఎస్కే రషీద్ పి.భవ్య, సాయి, సింధు, యు.ఐశ్వర్యా 9.5 జీపీఏ సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అతి తక్కువ ఫీజులతో అందరికీ విద్యను అందించే విధంగా సొంత స్కూల్ భవనంలో విశాల తరగతి గదులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే జ్యోతి హై స్కూల్ విద్యను అందిస్తుందని ఆ ఫలితంగానే ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తెలుపుతుందని స్పష్టం చేశారు.

విజయంతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ చిన్నారులకు ప్రత్యేకంగా ప్లే స్కూల్ సైతం అందుబాటులోకి తీసుకొచ్చామని నవతెలంగాణతో శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

రూప ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'బీస్ ప్లే స్కూల్'

- **ఆటపాటలతో విద్యపై ఇష్టాన్ని పెంచుతున్న 'బీస్'**

నవతెలంగాణ భద్రాచలం రూరల్

చిన్నారులకు విద్యపై ఇష్టాన్ని పెంచేందుకు బాల్యంలో బడి పై భయం పోగొట్టేందుకు రూప ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా బీస్ ప్లే స్కూల్ స్థాపించి ఆటపాటలతో విద్యనందించేందుకు నూతన విధానానికి రూప ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ప్రిన్సిపాల్ శ్రీ మహాలక్ష్మి శ్రీకారం చుట్టారు. భద్రాచలం పట్టణంలోని 30 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు అధునాతన పద్ధతులలో అత్యుత్తమ విద్యను అందిస్తున్న రూపా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు నూతన విద్యా ప్రపంచాన్ని సృష్టించే లక్ష్యంతో బీస్ ప్లే స్కూల్‌ని స్థాపించి నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు ప్రత్యేక ప్లే స్కూల్ ఉన్న ఏర్పాటు చేసి చిన్నారులకు సులభమైన పద్ధతిలో ఆటపాటలతో పాఠాలను చెబుతూ చిన్నారులకు స్కూలుపై మక్కువనీ పెంచుతున్నారు. పూర్తిస్థాయిలో ఏసీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన బీస్ ప్లే స్కూల్లో చిన్నారులకు సంప్రదాయబద్ధంగా వచ్చే పండగల ప్రత్యేకతలను తెలిసే విధంగా చిన్నారుల భాగస్వామ్యంతోనే పండుగలు క్యాంపస్‌లో నిర్వహించడంతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను వారికి అర్థమయ్యే రీతిలో వారితోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం బీస్ ప్లే స్కూల్ ప్రత్యేకతగా నిలుస్తుంది. చిన్నారుల మానసిక ధైర్యం పెంపొందించేందుకు చిన్నారులతోనే ప్రాజెక్ట్ వర్క్‌లు చేపిస్తూ వారిని ఉత్సాహపరుస్తున్నారు. జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ రోడ్డులో ఏర్పాటు చేసిన రూపా ఎడ్యుకేషన్ సొసైటీ వారి బీస్ ప్లే స్కూల్ దూరప్రాంత విద్యార్థుల కోసం వాహన సదుపాయాన్ని సైతం ఏర్పాటు చేశారు. చిన్నారులకు విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో అనుభవం పిల్లల మనసత్వంపై పూర్తి అవగాహన ఉన్న అర్హత గల ఉపాధ్యాయులను ఎంపిక చేయడమే కాక యాజమాన్యం ప్రతిక్షణం ప్రత్యేక పర్యవేక్షిస్తూ బీస్ప్ ప్లే స్కూల్ నిర్వహిస్తున్నారు.



30 వసంతాలు పూర్తి చేసుకున్న 'రూప'

శ్రీ మహాలక్ష్మి సెక్రెటరీ అండ్ ప్రిన్సిపాల్

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్న రూపా ఎడ్యుకేషన్ సొసైటీ వారి ప్రగతి విద్యాలయం 30 వసంతాలను పూర్తి చేసుకున్నది అని ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీ మహాలక్ష్మి అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా శ్రీ మహాలక్ష్మి నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ... రూపా ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించిన నాటి నుండి విద్యారంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసిందని గుర్తు చేశారు. రూప ఎడ్యుకేషన్ సొసైటీ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా ప్రపంచంలో పోటీపడుతూ అదునాతన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులను విజేతలుగా నిలుపుతుందని అన్నారు. విద్యతోపాటు క్రీడలకు తగిన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటునామని ఆమె స్పష్టం చేశారు. 23-24 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాలలో 100% ఉత్తీర్ణతను సాధించడమే కాక రూపా స్కూల్ విద్యార్థినీ అక్షయ 9.8 జీపీఏ సాధించడంతోపాటు మరో విద్యార్థి హర్షిత్ 9.7 జీపీఏ సాధించి భద్రాచలం డివిజన్‌లో రూప ఎడ్యుకేషన్ సొసైటీని అగ్రస్థానంలో నిలిపారని నవ తెలంగాణకు తెలియజేశారు. మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ విద్య అందించాలని లక్ష్యంతో శ్రీ మహాలక్ష్మి సెక్రటరీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ ఫీజులతో అసాధరన ఫలితాలను సాధిస్తూ 30 వసంతాలు పూర్తి చేసుకున్న రూప ఎడ్యుకేషన్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని విద్యా మేధావులు ఆకాంక్షిస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యనందిస్తున్న

'సెంట్ పాల్స్ లూథరన్ స్కూల్'



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అంతర్జాతీయ టెక్నాలజీతో విద్యను సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ అందిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అబ్రహం నవతెలంగాణతో అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా డాక్టర్ కే.అబ్రహం నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ... నర్సరీ నుండే అధునాతన టెక్నాలజీతో విద్యను ప్రారంభించి పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలిచేందుకు ప్రత్యేక శిక్షణను ఇస్తుందని అన్నారు. యాజమాన్యం ప్రత్యేక పర్యవేక్షణలో సొంత భవనంలో విశాలమైన తరగతి గదులలో ఆరాధకర వాతావరణంలో విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పది పరీక్ష ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణతతో పాటు సిహెచ్ కౌశిక్ 10/10 జీపీఏ సాధించి మరోసారి సెంట్రల్ స్కూల్‌ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిపారని గుర్తు చేశారు.

అంతేకాకుండా మరో విద్యార్థి కిషన్ ఆదర్శ్ 9.8 జీపీఏతో పాటు రామానుజ హర్షిత 9.8 సాధించి సత్తా చాటారని అన్నారు. వీరితో పాటు సఫియా సుల్తానా 9.7, వందన 9.5 సాధించారని అన్నారు. విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలిసే విధంగా కల్చర్ కార్యక్రమాలను స్కూల్ ఆవరణ నిర్వహించడం సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్‌కి ప్రత్యేకత అని స్పష్టం చేశారు. విద్యతో పాటు క్రీడలకు తగిన ప్రాధమితిస్తూ ప్రభుత్వం తరపున నిర్వహించే క్రీడా పోటీలలో సెయింట్ పాల్స్ లూథర్ స్కూల్ విద్యార్థులు విజేతగా నిలుస్తున్నారని అన్నారు.

శరవేగంగా మారుతున్న టెక్నాలజీని అందుకుంటూ నూతన విద్యా పద్ధతులను అవలంబిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులను మేధావులుగా తయారు చేసే కర్మగారంగా సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ నిలుస్తుందని డాక్టర్ కే.అబ్రహం హామీ ఇచ్చారు.

నాణ్యమైన విద్యను అందిస్తున్న గ్రేస్ మిషన్ విద్యాసంస్థలు

- **అతి తక్కువ ఫీజులతో విద్యా బోధన, హాస్టల్ వసతి**

నవతెలంగాణ-మణుగూరు



ఏజెన్సీలో ఆదివాసులకు పేద ప్రజలకు అతి తక్కువ ఫీజులతో హాస్టల్ సౌకర్యంతో గ్రేస్ మిషన్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. కార్పొరేట్ స్థాయి పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులు మోసం చేస్తున్న ఈ కాలంలో అతి తక్కువ ఫీజుతో పేద ప్రజలకు ఉత్తమ విద్యను అందిస్తున్న గ్రేస్ మిషన్ విద్యా సంస్థ ప్రస్థానం అనేక రికార్డులు నెలకొల్పింది. బిషప్ రెవరెండ్ డాక్టర్ ఎం.జాకబ్ నేతృత్వంలో 2004 జూన్ 6న ప్రారంభమైన పాఠశాలలు ఎన్నో కొత్త రికార్డ్‌లు నెలకొల్పబడినాయి. విశాలమైన పాఠశాల ప్రాంగణంలో నెలకొల్బడిన ఈ పాఠశాలలో విశాలమైన తరగతులు సీనియర్ ఉపాధ్యాయులు కలిగిన ఏకైక విద్యాసంస్థ గ్రేస్ మిషన్ పాఠశాల డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా కంటిన్యూస్ కాంప్రెన్సివ్ ఎవల్యూషన్ (సీసీఈ) విద్య విధానంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా మొదటిగా మణుగూరు ఏరియాలో ఇంగ్లీష్ మీడియంలో డీజిల్ క్లాసులు నిర్వహించిన ఏకైక విద్య సంస్థ గ్రేస్ మిషన్ నర్సరీ నుండి ఐటీఐ వరకు అనాథ విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్న గ్రేస్ మిషన్ విద్యాసంస్థలు ఐటీఐ కళాశాలలో తక్కువ ఫీజులతో విద్యానందిస్తున్నారు. ఐటీఐ పూర్తయిన విద్యార్థులకు అప్రెంటిస్, జాబ్ ప్లేస్మెంట్ ఏర్పాటు చేస్తున్న గ్రేస్ ఐటీఐ విద్యాసంస్థ ప్రజల మనసులు గెలుచుకున్నాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, దూర ప్రాంతాల విద్యార్థులకు కూడా అన్ని కాలాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలని ప్రేమతో ఆదరిస్తూ నడిపిస్తున్న విద్యాసంస్థలు గ్రేస్‌లో అడ్మిషన్లు ప్రారంభమై పిల్లల్ని చేర్పించాలని యాజమాన్యం కోరుతున్నది.

విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ రెజొనెన్స్

- విద్యా సంస్థల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కె.నాగేంద్ర కుమార్

నవతెలంగాణ- ఖమ్మం

దశాబ్దం పైగా అధ్యాపకులుగా ఉంటూ యాజమాన్యమై విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన ఇస్తున్నది ఏకైక విద్యా సంస్థ రెజోనెన్స్ అని విద్యా సంస్థల డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కె.నాగేంద్ర కుమార్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది విద్యార్థులకు ఐఐటిఐఎస్ ఇంజనీరింగ్ డాక్టర్స్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చాం. దశాబ్దం పైగా అధ్యాపకులుగా ఎంతో అనుభవం గడించి యాజమాన్యంగా వుంటూ స్థాపించబడిన సంస్థ రెజోనెన్స్ 2007లో రెజొనెన్స్ కాలేజీ, 2011లో వీడియోస్ కాలనీలోని పాఠశాల స్థాపించి సరైన పునాది ఉండే విధంగా శిక్షణ ఇస్తూ విద్యార్థులను పోటీ పరీక్షల శిక్షణలో పాల్గొనేలా చేసి తమ అనుభవంతో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నాయి.. రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులను తమ పాఠశాల పిల్లలు సాధించి, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్నాం. ఇంటర్మీడిట్లో ఖమ్మం నుంచి మొదటి ప్రయత్నంలోనే సాధారణ విద్యార్థి స్థాయి సైతం నుంచే ఐఐటి, నీట్‌లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ దేశంలోని అన్ని ప్రముఖ కళాశాలలో ఖమ్మం ప్రాంత విద్యార్థులకు సీట్లు సాధింపజేస్తూ ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది తమ రెజోనెన్స్.. సాధారణ ఫీజులతో నాణ్యమైన విద్య నందిస్తూ ఖమ్మంలో అత్యంత ప్రముఖ విద్యాసంస్థగా వెలుగొందుతుంది. కళాశాలతో పాటు పాఠశాలలను స్థాపించి విద్యార్థులను మొదటి నుంచి ఐఐటి లాంటి కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ కాలేజీ స్థాయికి వచ్చేసరికి వారిని ఎంతో నైపుణ్యంగా తీర్చిదిద్దుతున్నాం. తమ విద్యాసంస్థల్లో 5000 విద్యార్థులు ఉండడం విశేషం.





నాణ్యమైన విద్యకు కేరాఫ్ 'గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్'

- అత్యుత్తమ ఫలితాలతో మేటి
- పదో తరగతిలో 100 శాతం
- పాస్ పర్సంటేజీతో సాటి..
- మండలంలో ఫస్ట్ ర్యాంక్
- క్రమశిక్షణకు మారుపేరు

నవతెలంగాణ -కూసుమంచి





నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్.. అనుభవవం.. అంకితభావం గల ఉపాధ్యాయులు.. నిరంతరం శ్రమించే యాజమాన్యం.. క్రమశిక్షణకు మారుపేరు.. ఆహ్లాద వాతావరణం.. సౌకర్యాలలో మేటి.. సాధారణ విద్యార్థులను అసాధారణ స్థాయి చేర్చడం దిట్ట.. ఉత్తమ ఫలితాలు.. పదో తరగతి ఫలితాల్లో 100 శాతం పాస్ పర్సంటేజీ.. ఫలితాలలో మాకు మేమే సాటి – మాకు ఎవరు లేరు పోటీ.. అంటూ గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ కు దీటుగా విద్యను అందిస్తూ అగ్రగామిగా నిలుస్తోంది గ్లోబల్ రెయిన్ బో స్కూల్. మండలంలోని విద్యార్థులకు వరంగా మారిన గ్లోబల్ రెయిన్ బో స్కూల్ 2009 లో ప్రారంభమై దినదినాభివృద్ధి చెందుతూ ఇంతింతై.. వటుడింతై అన్నట్లు పతాక స్థాయికి చేరింది. అత్యుత్తమ ఫలితాలతో సత్తాచాటుతోంది. వందలాది విద్యార్థులతో సరస్వతి నిలయంగా నిలుస్తున్న గ్లోబల్ రెయిన్ బో స్కూల్ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కథనం...

పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్య అందించాలని వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాలనే ఏకైక లక్ష్యంతో 2009లో స్థాపించినదే.. గ్లోబల్ రెయిన్ బో స్కూల్. 2016 లో ఎండీ ఎర్షాద్ అహ్మద్ యాజమాన్య బాధ్యతలు స్వీకరించిన తర్వాత అదే దృఢ సంకల్పంతో నాణ్యమైన విద్యను అందిస్తోంది. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఒక బలమైన సంకల్పంతో ప్రారంభించిన స్కూల్ వందలాది మంది విద్యార్థులు అనేక రంగాల్లో రాణిస్తూ పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇమడింప చేస్తున్నారు. ప్రతి సంవత్సరం పదోతరగతిలో ప్రతిభ చూపుతున్నారు. ఈ ఏడాది మండల ఫస్ట్ గా 9.7 జీపీఏతో అర్వపల్లి ఉదయ కీర్తన, బీ శివలాల్ నిలిచారు. మొత్తం 24 మంది విద్యార్థులలో 8 మందికి పైగా 9 జీపీఏ సాధించారు. అనేక మంది విద్యార్థులు నవోదయలో సీట్లు సాధించారు. టీచింగ్ 40, నాన్ టీచింగ్ 12 మంది కలరు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. 'నర్సరీ నుంచి యూకేజీ వరకు ఆడియో విజువల్ తరగతులు నిర్వహిస్తున్నారు.

వందశాతం పాస్... పాఠశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పదో తరగతి ఫలితాల్లో వందశాతం పాస్ పర్సంటేజీ ఉంది. కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా వందల మందిని చూపించినట్లు కాకుండా... వీరి విజయ రహస్యం ఏంటంటే పదో తరగతిలో తక్కువ మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇచ్చి ప్రతీ ఒక్కరిపై శ్రద్ధ తీసుకొని మెరికల్లా తీర్చిదిద్దడమే. ఈ ఏడాది మండల ఫస్ట్ గా 9.7 జీపీఏతో అర్వపల్లి ఉదయ కీర్తన, బీ శివలాల్ నిలిచారు. మొత్తం 24 మంది విద్యార్థులలో 8 మంది 9 జీపీఏ సాధించారు.

నిత్యం యాజమాన్య పర్యవేక్షణ... 'నిరంతరం వెలిగే సూర్యుని చూసి చీకటి భయపడుతుంది.. అలాగే నిరంతరం శ్రమించేవానని ఓటమి భయపడుతుంది...' అన్న స్వామి వివేకనందుడి మాటలను ఆచరణలో పెట్టిన అన్నదమ్ములైన మహ్మద్ ఎర్షాద్ అహ్మద్,మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లు ఇరువురు నిరంతరం శ్రమిస్తూ విజయవంతంగా నడిపిస్తున్నారు. ఎంటెక్ పూర్తి చేసిన పాఠశాల అకాడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లక్ష రూపాయలు జీతం వచ్చే సాఫ్ట్ వేరు ఉద్యోగాన్ని వదులుకొని తన అభిరుచి కొద్దీ పాఠశాల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

విద్యాభాండాగారం సెంచరీ పాఠశాల

సెంచరీ స్కూల్ డైరెక్టర్ ప్రభాకర్

నవతెలంగాణ-ఖమ్మం



జిల్లాలోని ఎంతోమంది ఐఏఎస్, ఐపిఎస్, ప్రముఖ వైద్యులు, వివిధ ప్రముఖ కంపెనీలో పని చేస్తున్న సిఈవోలను అందించిన సంస్థ సెంచరీ స్కూల్ అని సెంచరీ స్కూల్ దొండపాటి ప్రభాకర్ అన్నారు. విద్యార్థుల విజయం వెనుక వారి నిరంతర శ్రమ విజ్ఞత కలిగిన యాజమాన్యం, ఉపాధ్యాయుల బోధన ఖచ్చితమైన మూల్యాంకన విధానం అత్యంత ఆవవశ్యకతమైనదని అన్నారు. గత 30 సంవత్సరాలుగా విద్యాసంస్థ అనేక రాష్ట స్థాయిలో ర్యాంకులను సాధించడమే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్సీలో విజయాలు సాధిస్తున్నారన్నారు. జిల్లా అవతరించిన తర్వాత మొదటిగా పదో తరగతిలో స్టేట్ ర్యాంకు సాధించిందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అవార్డుగా 50 వేల నగదు పురస్కారాన్ని పాఠశాల అందుకుందన్నారు.

విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించడమే... మా ప్రత్యేకత

- పాఠశాల కరస్పాండెంట్ వక్కలంక ఆనంద్

నవతెలంగాణ- ఖమ్మం



విద్యార్థులలో విజ్ఞానాన్ని సృజనాత్మకతను క్రమశిక్షణను, నైతిక విలువలను, పెంపొందించటమే తమ పాఠశాల ప్రత్యేకత అని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ వక్కలంక ఆనంద్ తెలిపారు. తమ పాఠశాల ప్రారంభమై 49 సంవత్సరాల అవుతుంది. పాఠశాలో చదివిన అనేక మంది విద్యార్థులు ఈ సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్నారని, తమ పాఠశాలలో చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పాఠశాల నూతన విద్యా ప్రమాణాలను అనుసరిస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్య భోదన, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు, విశాలమైన తరగతి గదులు నిరంతర సిసి కెమెరాలతో పర్యవేక్షణతో తమ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాదిస్తుందని తెలిపారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యనందిస్తున్నాం

- ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఖమ్మం

బ్రాంచ్ డైరెక్టర్ కె. రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం



అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జర్మన్ టెక్నాలజీ ఖమ్మంలో విద్యార్థులకు ఏ పాఠశాల అందించలేని విధంగా విద్యను డిజిటల్ కీబోర్డ్ల ద్వారా అందిస్తున్నామని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఖమ్మం బ్రాంచ్ డైరక్టర్ కె.రవీందర్రెడ్డి తెలిపారు. తమ పాఠశాలలోని ఒక్కొక్క బోర్డ్ ఇంటరాక్టివ్ ప్యానల్ జర్మన్ టెక్నాలజీతో కూడిన 21 ప్యానల్ బోర్డ్లతో విద్యార్థులకు డిజిటల్ బోధనను అందిస్తున్నాం. డిజిటలైజేషన్ విద్యను 3డి టెక్నాలజీ డిజిటల్తో కూడిన విద్యను అందిస్తున్నాం..నాణ్యమైన విద్యతో పాటు పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఇతర రాష్ట్రాలు కాశ్మీర్, తమిళనాడు, ఒడిస్సా, యూపీ మొత్తం 13 రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయ బృందం ఫ్యాకల్టీ విద్యార్థులకు విద్యను అందిస్తున్నాం. పిల్లలు ఇంగ్లీష్లోనే మాట్లాడాలనే ఉద్దేశంతో పిల్లలకు ...స్టేజ్ ఫియర్ లేకుండా, పిల్లలు మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు హైదరా బాద్లో లభించే విద్య కోసం మన ఖమ్మంలో యుకే దేశంతో మేము సంప్రదించి వారికి వార్షిక తలసరి మా పెట్టుబడి 20 లక్షలు రాయల్టీని వెచ్చించి సిబియేస్, కెంబ్రిడ్జ్ విద్యను 2022 నుంచి విద్యార్థులకు అందిస్తున్నాం. ఖమ్మంలోని 2024-25 లో సువిశాల 5 ఎకరాల స్థలంలో పెద్ద క్యాంపస్ను నిర్మిస్తున్నామని, క్యాంపస్లో చదువుతోపాటు ఆటపాటలు, ఉన్నత విద్యను అందించనున్నామన్నారు. పిల్లలకు బేసిక్స్ వుండవు, ఆస్ట్ర జేన్ ప్లస్ కర్కిలంతో ముందకు తీసుకెళుతున్నాం.. వన్ ప్లస్ వన్ టీచర్ విధానంతో విద్య వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నాం.. విద్యతో పాటు విద్యార్థులకు స్పానిష్ భాష కూడా మేము నేర్పుతున్నాం...క్వాలిటీ విద్యను అందించడమే మా లక్ష్యం... ఖమ్మంలోనే కాకుండా రాజమండ్రి, అమలాపురం, కాకినాడ, ప్రాంతాలలో బ్రాంచ్లు ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులకు తక్కువ ఫీజుతో స్పోకెన్ ఇంగ్లీషు

- సన ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఎండీ గౌస్ పాషా

నవతెలంగాణ- ఖమ్మం



జిల్లాలోని విద్యార్థులకు తక్కువ ఫీజుతో స్పోకెన్ ఇంగ్లీష్ను నేర్పుతు న్నామని సన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ డైరెక్టర్ ఎం.డీ గౌస్ పాషా అన్నారు. తనకు టీచింగ్ అడ్మినిస్ట్రేషన్లో 20 సంవత్సరాలు అనుభవం ఉందని, హైదరాబాద్ విజ్ఞాన్ కళాశాలలో 8 సంవత్సరాలు, ఖమ్మం శ్రీ చైతన్య నాలుగు సంవత్సరాలు, ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో టిచింగ్ నాలుగు సంవత్సరాలు, అడ్మినిస్ట్రేషన్లో రెండు సంవత్సరాలు అనుభవం ఉందని, తనకు ఉత్తమ ఉపాధ్యాయులుగా రెండు జాతీయ అవార్డులు 9 రాష్ట్రస్థాయిలో అవార్డులు వచ్చాయి. అంతేకాకుండా ప్రైవేట్ టీచర్స్ యూనియన్ (ఫెడరేషన్) జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తూనే కరోనా సమయంలో ఏడు లక్షల సొంత ఖర్చుతో ప్రైవేట్ టీచర్లకు నిత్యావసర వస్తువులు ఆర్థిక సహాయాన్ని ఇంటింటికి వెళ్లి వ్యక్తిగతంగా అందజేశాను. అంతేకాకుండా ఆపదలో ఉన్న వారికి పరువురికి వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించాను. సన స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్లో విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీష్ భాషను నేర్పిస్తూ ఐఈఎల్టీఎస్లో కోచింగ్ ద్వారా ఎంతో విద్యార్థులను కెనడా, ఆస్ట్రేలియా, లండన్, అమెరికా వంటి దేశాలకు పంపించడం జరిగింది.

విలువ గల విద్యకు విశ్వసనీయ వేదికగా నిర్మల్ హృదయ్

- నిర్మల్ హృదయ్ హైస్కూల్

కరస్పాండెంట్ వంగా సాంబశివరెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మంలోని విలువగల విద్యకు విశ్వసనీయ వేదికగా నిర్మల్ హృదయ్ హైస్కూల్ ఉందని పాఠశాల కరస్పాండెంట్ వంగా సాంబశివరెడ్డి తెలిపారు. గత 45 సంవత్సరాల విజయచరిత్ర గలది తమ పాఠశాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలుగు తీసేందుకు వారిలో పోటీ తత్వాన్ని పెంచేందుకు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల చక్కని అవగాహన కలిగించేందుకు ఆటలు, పాటలు, డ్రాయింగ్, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, మ్యాథ్స్ ప్రదర్శనలు తమ పాఠశాల ప్రత్యేకతలని తెలిపారు. కాకుండా స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకత గదులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కంప్యూటర్ ల్యాబ్, విజ్ఞానశాస్త్ర నైపుణ్యాలను పెంపొందిం చేందుకు సైన్స్ ల్యాబ్, విద్యార్థుల్లో పఠన శక్తిని పెంపొందించేందుకు చక్కని గ్రంథాలయం, వీటితోపాటు ప్రైమరీ తరగతుల నుండి డిజిటల్ క్లాసులు నిర్వహణ, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో విద్యాబోధన, విద్యార్థుల భవిష్యత్తుకు చక్కని బాటగా ఐఐటి, మెడికల్ ఫౌండేషన్, ఒలంపియాడ్ కోర్సులు వారాంతపు పరీక్షలు నిర్వహణ తమ పాఠశాల ప్రత్యేకతలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల విద్యాప్రదాయని కార్తీక్ విద్యాలయం..

- నాలుగు మండలాలలో విస్తరించిన వైనం
- మూడు దశాబ్దాలుగా ప్రజల మన్నలను పొందుతున్న పాఠశాల

నవతెలంగాణ-కొణిజర్ల

గ్రామీణ ప్రాంతాల్లో విద్యాప్రదాయనిగా మండల పరిధిలోని కార్తిక్ విద్యాలయం విరజిల్లుతోంది. గత మూడు దశాబ్దాలుగా కొణిజర్ల, వైరా, తల్లాడ, చింతకాని మండల ప్రజల మన్నలను పొందుతూ ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందింది. మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో సీతారామ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆద్వర్యంలో కార్తీక్ విద్యాలయం 1992 సంవత్సరంలో లాలాపురం గ్రామానికి చెందిన నల్లబోలు మాధవరెడ్డి పేద మధ్యతరగతి ప్రజలకు విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్య అందించాలనే సదుద్దేశంతో స్థాపించారు.


అందరికీ విద్యను అందించడమే తన లక్ష్యం..

పేద ధనిక అనే తేడా లేకుండా అందరికి మంచి విద్యని అందించడమే తన లక్ష్యమని సీతారామ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్తీక్ విద్యాలయం కరస్పాండెంట్ నల్లబోలు మాధవరెడ్డి అన్నారు. ఈసందర్భంగా నవతెలంగాణతో మాధవరెడ్డి మాట్లాడుతూ బికామ్ బీఈడీ చదువుకున్న తాను స్థానికుల సూచన మేరకు 1990 ఇంట్లోనే 120 మంది విద్యార్థులతో 1 నుంచి 5 వ తరగతి వరకు చదువు చెప్పడం మొదలుపెట్టాను. అ తర్వాత 1992 సంవత్సరంలో చిన్న పూరిగుడిసెలో ఏర్పాటు చేసి 1 నుంచి 7వ తరగతి వరకు కార్తీక్ విద్యాలయం పేరుతో పాఠశాల ప్రారంభించడం జరిగింది. రానురాను విద్యార్థుల సంఖ్య వందల సంఖ్యలో పెరగడంతో 1996 సంవత్సరంలో 7 వ తరగతి నుంచి10 వ తరగతి వరకు తెలుగు మీడియం పాఠశాలగా ఏర్పాటు చేశాను. 2001 సంవత్సరంలో ప్రభుత్వం నుంచి పాఠశాలకు గుర్తింపు వచ్చింది. అ తర్వాత 2010 సంవత్సరంలో తెలుగు మీడియం నుంచి పూర్తిగా ఇంగ్లీషు మీడియం పాఠశాలగా మార్చడం జరిగింది. పాఠశాల హస్టల్లో ఉండే విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనం పెడుతున్నాను. మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో మాత్రమే విద్యార్థులకు బోధన అందిస్తున్నాము. తమ పాఠశాలలో ఇప్పటివరకు చదువుకున్న విద్యార్థులు సాఫ్ట్వేర్లు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు



సాధించారు. ఇదే పాఠశాలలో చదువుకున్న పల్లిపాడు గ్రామానికి చెందిన నారగాని రాంప్రసాద్ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో యండి జనరల్ ఫిజీషియన్ గా పనిచేస్తున్నారు. అదేవిధంగా రాంపూడి శ్రీనివాస్ హైదరాబాద్లో టౌన్ ప్లానింగ్ అధికారిగా మంచి హోదాలో ఉన్నారు. 6వ తరగతి నుంచి ఐఐటీ ఫౌండేషన్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. పాఠశాలకు మంచి పేరు ఉండటం వల్ల విద్యార్థుల సంఖ్య 700 పైగానే ఉందని తెలిపారు. పాఠశాల దినదిన అభివృద్ధి చెందడంలో తన సహచరి భాగ్యలక్ష్మి ప్రధానపాత్ర ఉంది.









అనువిదినం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

30 ఏండ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న 'శ్రీ కోమల హై స్కూల్'

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఉన్నత విద్యను అందించేందుకు ఫీజుల భారం లేకుండా సాధారణ ఫీజులతో అసాధారణ ఫలితాలను సాధిస్తున్న శ్రీ కోమల హై స్కూల్ 30 వసంతాలు పూర్తిచేసుకుని భద్రాచల ప్రాంత విద్యార్థులకు వరప్రదాయినిగా నిలిచింది. విద్యను వ్యాపార దృష్టితో కాకుండా అందరికీ విద్య అందాలన్న లక్ష్యంతో కోమలా హై స్కూల్‌లోనే ఏర్పాటు చేశామని డైరెక్టర్ పలివెల రవికుమార్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా నవతెలంగాణతో రవికుమార్ ప్రత్యేకంగా మాట్లాడుతూ... సామాన్య కుటుంబాలకు విద్య మోయలేని భారంగా మారకూడదని లక్ష్యంతో ఇటు ఫీజుల భారంతో పాటు పుస్తక స్టేషనరీ భారాలు కూడా లేకుండా సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కోమల హైస్కూల్‌లో విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు. ఒకటో తరగతి నుండే విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేలాగా ప్రత్యేక శిక్షణ నిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా నర్సరీ ఎల్కేజీ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ బడి భారం కాకుండా బడి పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యనందిస్తున్నామని రవికుమార్ అన్నారు. విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యత పెంపొందే విధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విధంగా కోమల హైస్కూల్ కృషి చేస్తుందని అన్నారు. యాజమాన్యం నిరంత పర్యవేక్షణలో క్రమశిక్షణ ఏకాగ్రత కలబోసి నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ కోమల హై స్కూల్ స్పోకెన్ ఇంగ్లీష్, హిందీ, తెలుగు గ్రామర్‌లలో ప్రత్యేక నైపుణ్యం గల ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని రానున్న కాలంలో మరెన్నో విజయాలు సాధించేందుకు అధునాతన పద్ధతులను వినియోగిస్తూ విద్యా పోటీ ప్రపంచంలో కోమల హైస్కూల్ విద్యార్థులను అగ్రస్థానంలో నిలిపేందుకు శ్రీ కోమల హైస్కూల్ యాజమాన్యం కట్టుబడి ఉందని పలివెల రవికుమార్ నవతెలంగాణకు స్పష్టం చేశారు.

మరోసారి ప్రభంజనం సృష్టించిన 'దివ్య హైస్కూల్'

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

సాధారణ ఫీజులతో అసాధారణ ఫలితాలను సాధిస్తున్న దివ్య హైస్కూల్ 23-24 ఎస్ఎస్‌సీ ఫలితాలలో మరోసారి ప్రభంజనం సృష్టించింది. సామాన్య కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో యాజమాన్యమే ఉపాధ్యాయులుగా ఎస్వీ కిషోర్ కె.వి.రమణాలు ఉత్తమ విలువలతో స్థాపించిన దివ్య హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు పుస్తకాల విజ్ఞానంతో పాటు సాంకేతిక రంగంలోనూ రాణిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో దివ్య హైస్కూల్ విద్యార్థిని వై.దీక్షిత జీపీఏ 9.5, ఎం.లీలా ప్రశాంత్ 9.5 సాధించటంతో పాటు కే.వర్షిత, వేణి, శరణ్య, సిహెచ్ వెంకట సాయి రామ్ 9.3 జీపీఏ సాధించి సత్తా చాటారు. పది ఫలితాలలో ఉత్తమ



ఫలితాలను సాధించడంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యారంగలో పెరుగుతున్న పోటీలో నిలిచేలాగా స్పోకెన్ ఇంగ్లీష్‌తో పాటు జనరల్ నాలెడ్జ్ ఐఐటీలలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. ప్రతిరోజు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నెలకొన్న పరీక్ష భయాన్ని పోగొట్టే విధంగా వీక్లీ టెస్ట్‌తో పాటు నెలవారి టెస్ట్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నారు. విద్యతోపాటు క్రీడా సేవా రంగంలో కూడా విద్యార్థులు రాణించే విధంగా ప్రతిరోజు కబడ్డీ కోకో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ తోపాటు చెస్ క్రీడలను నిర్వహిస్తూ విద్యార్థులకు శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకునే విధంగా కృషి చేస్తున్నారు. ఫీజుల భారం లేకుండా సామాన్య కుటుంబాలకు అందుబాటులో కార్పొరేట్ విద్యను అందిస్తున్న దివ్య హైస్కూల్ స్థాపించిన నాటి నుండి ఫలితాలలో దినదిన అభివృద్ధి చెందుతూ సొంత భవనంలో నైపుణ్యం గల ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తూ ఏజెన్సీకి తలమానికంగా దివ్య హైస్కూల్ నిలిచింది. ఉన్నత ఆశయాలతో ఏజెన్సీ ప్రాంతంలో విలువలతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఎస్వీ కిషోర్ కెవి రమణలు స్థాపించిన దివ్య హైస్కూల్ విద్యారంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీలో నిలవడమే కాక ఫలితాలలో చరిత్రను సృష్టిస్తూ ప్రత్యేకతను చాటుకుంటుంది.

విలువలతో కూడిన ఆధునిక విద్య



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో అనేక ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, నిజమైన విద్యాలయంగా ఖమ్మం నగరంలో దశాబ్దాల క్రితమే శ్రీ రామకృష్ణ విద్యాలయం పేరు ప్రఖ్యాతలను సముపార్జించుకుంది. 1966 నుండి ఖమ్మం నగరంలోని గుట్టల బజార్ ప్రాంతంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రారంభం అయింది. తొలుత తెలుగు మీడియం తో పాకలలో ప్రారంభమైన ఈ విద్యాలయం.... ఆచరణలో ఎంతోమంది తల్లిదండ్రులకు, విద్యార్థులకు విద్యాలయంగా బాసిల్లింది. జిల్లాలో తన ప్రత్యేకతను చాటుకుంటూ... అందరి ఆదారఅభిమానాలను సంపాదించుకుంది.



పది పరీక్షా ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఖమ్మం

చింతకాని మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారని పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ తన్నీరు రామారావు అన్నారు. పాఠశాల విద్యార్థుల్లో బుడిగం అభిషేక్ 9.7 జీపీఏ సాధించడం జరిగింది. తోటకూరి స్వాతి 9.5 జీపీఏ, షేక్ శైను 9.5, ఆర్యాట్ వినీషా 9.5, గోంగూర పూజిత 9.5 జిపిఏ సాధించడం జరిగింది. గుర్రం విష్ణువర్ధన్ 9.3, భీమ పంగి ఇమ్మానియేల్ 9.3, మహమ్మద్ లూబ్న్న 9.3, టేకుమట్ల సాయి ప్రసన్న 9.2, గువ్వలగుంటి ఉషశ్రీ 9.2, మునుగోటి మధుకర్ 9.0, మద్దినేని ఉషశ్రీ 9.0 జిపిఏ సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో 12మంది 9 ప్లస్ గ్రేడ్ పాయింట్లు సాధించగా... 10 మంది విద్యార్థులు 8 ప్లస్ జీపీఏ సాధించారు. తెలుగు సబ్జెక్టులో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు విద్యార్థులు హిందీ సబ్జెక్టులో 10 మంది విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టులో, మాథ్స్ సబ్జెక్టులో ఐదుగురు సోషల్ సబ్జెక్టులో 13 విద్యార్థులు 10 జిపిఏ సాధించారు.

స్ట్రెస్‌లెస్ విద్యను అందించడమే మా లక్ష్యం

- మిలీనియం హై స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మహమ్మద్ జాహిద్ అలీ

నవతెలంగాణ-ఖమ్మం

విద్యలో దేశ రాజధాని ఢిల్లీ తరహాలో అన్ని సబ్జెక్ట్‌లలో ప్రావీణ్యతతో కూడిన అంశాలను విద్యార్థులకు వారి మెదడు పై తీవ్ర ప్రభావం చూపకుండా వినూత్న రీతిలో ఫౌండేషన్ విద్యను అందిస్తున్న ఏకైక విద్యా తమదేనని మిలీనియం హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ జాహిద్ అలీ అన్నారు. నేటి తరంలో పిల్లలకు భట్టి పట్టి చదివించే విద్యా విధానానికి స్వస్తి పలికి తాము వినూత్న రీతిలో పిల్లలకు విద్యను అందిస్తున్నామని, దేశంలో అందుతున్న విద్యను టాప్ టెన్ విద్యా సంస్థల్లో మా విద్యా సంస్థ ఒకటి అని తెలుపుటకు సంతోసిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా గల సిలబస్‌లో పిల్లలకు ఏకాగ్రతతో కూడిన విద్యను, చిన్నారుల వయస్సు, తరగతి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఈ డిజిటల్ యుగంలో పిల్లలకు ఉత్తీర్ణత శాతం పెంపు విధంగా కృషి చేయడమే మా పాఠశాల లక్ష్యమని అన్నారు. లిమిటెడ్ సీట్లతో మా సంస్థ నిర్వహణతో టాప్ టెన్‌లో మా విద్య సంస్థ నిలిచింది. మా ఫ్యాకల్టీ కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ విద్య భోధనను అందించడం, స్పోర్ట్స్‌తో పాటు పిల్లలకీ



కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఐఐటి, ఫౌండేషన్ కూడా నేర్పుతున్నాం.. ఇలా మా పాఠశాల టాప్10 లో నిలిచింది.

అన్ని రంగాల్లో ముందుకు నడిపే ఏకైక సంస్థ స్మార్ట్ కిడ్జ్

పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణచైతన్య

నవతెలంగాణ- ఖమ్మం



చిరుప్రాయం నుంచే చిన్నారు లలోని సృజనాత్మకతని వెలికితీసి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపే ఏకైక విద్యాసంస్థ స్మార్ట్ కిడ్జ్ పాఠశాల అని చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. పలు జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు విజేతలుగా నిలుస్తున్నారని అన్నారు. పాఠశాలను స్థాపించిన అనతి కాలంలోనే చిన్నారులు, తల్లిదండ్రుల ఆదరణ చూరగొన్నామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడితో కూడిన విద్య కాకుండా విలువలతో కూడిన విద్యనందించడమే తమ ప్రత్యేకత అన్నారు. చిన్నారులను తరగతి గదులలో బందీలుగా కాకుండా పలు రకాల కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ద్వారా వాళ్లలో సృజనాత్మకతను వెలికితీయడం జరుగుతుందన్నారు. కేవలం చదువే కాకుండా సంస్కృతీ సాంప్రదాయాల పట్ల అవగాహన కోసం అన్ని పండుగలను పాఠశాల ఆవరణలో జరపడంతో పాటు అన్ని కలర్స్ డేలు నిర్వహిస్తున్నామన్నారు. స్పోర్ట్స్ డేతో పాటు తమ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు, వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యాకుసుమాలుగా మలుస్తున్నామన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారి ప్రదర్శించిన ఐటీహబ్ నమూనాలను రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్వయంగా ప్రశంసిస్తూ ట్వీట్ చేశారని, చిన్నారుల సృజనాత్మకతను అభినందించారన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా గీతాంజలి...

నవతెలంగాణ- ఖమ్మం

కృషి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 2003వ సంవత్సరంలో ఖమ్మం శ్రీనివాస నగర్‌లో గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలను టి.వి అప్పారావు, టి.పద్మ లు స్థాపించారు. స్థాపించిన సంవత్సరంలోనే పదోవ తరగతిలో 565 మార్కులతో అగ్రశేణి పలితాలు సాధించింది. గత 21 సంవత్సరాలలో అద్భుతమైన పలితాలు సాదిస్తూ ఖమ్మం జిల్లాలో ఒక ప్రత్యేకమైన పాఠశాలగా గుర్తింపు పొందింది. ఈ ఏడాది పదోవ తరగతి పలితాలలో వంద శాతం పలితాలు సాదించింది. ఐదుగురు విద్యార్థులు 10 జిపిఏ గ్రేడ్ పాయింట్లు సాదించారు. 21 సంవత్సరాలుగా అటు పదోవ తరగతి పలితాలలోనే ఇటి సైన్స్ ఫెయిర్ లోనే, టాలెంట్ టెస్టుల్లోనూ గీతాంజలి పాఠశాల ఆదిపత్యాన్ని కొనసాగిస్తుంది. అతి సాధరణ భవనంలో ప్రారంబించిన పాఠశాల నేడు అత్యాధునికమైన భవనాలలో విద్యార్థులకు అన్ని వసతులతో ఏ కార్పొరేట్ పాఠశాలకు తీసుపోని అంగులతో రూపొందించబడింది. ఒకేచోట నర్సరీ నుండి పదోవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాను అందిస్తుంది. నర్సరీ, ఎల్‌కేజి, యూకేజి విద్యార్థులు ప్లేవే తరహాలో బోధన మూడు, నాలుగు, ఐదు తరగతులకు మ్యాస్ సైన్స్ సబ్జెక్టులలో ఒలంపియాడ్ తరగతులు డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నాము. హైస్కూల్ విద్యార్థులకు ఐఐటి







ఫౌండేషన్ తరగతులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్ అదే విధంగా కంప్యూటర్ విద్యాకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. పాఠశాలలో పదోవ తరగతి వరకు చదివి వెళ్లన విద్యార్థులు ఎందరో ప్రఖ్యాత ఐఐటి, మెడికల్ కళాశాలల్లో దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యశించి జీవితాలలో స్థిరపడ్డారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ, ఉత్తమ విలువలతో నాణ్యమైన విద్యాను అందిస్తున్న సంస్థ గీతాంజలి. పాఠశాలల కరస్పాండెంట్ టి.వి అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి. అరుణ్ తమ పూర్తి సమయాన్ని పాఠశాల కోసం కేటాయిస్తూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కారణమవుతున్నారు.

కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యకు బేబీమూన్

నవతెలంగాణ- ఖమ్మం



గత 45 సంవత్సరాలు నుండి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించి, ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దటమే మా లక్ష్యంగా పెట్టుకున్నామని కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్ అన్నారు. మహానగరాల్లో అందించే నాణ్యమైన విద్యను అందిస్తూ, ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పుతూ క్రమశిక్షణతో మెలిగేలా విద్యార్థులను నేర్పిస్తున్నామన్నారు. 1979లో 60 మంది విద్యార్దులతో స్థాపించిన పాఠశాల నర్సరీ నుండి పదోవ తరగతి వరకు ప్రస్తుతం 1400 మంది విద్యార్దులతో పాఠశాల నడిపిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది పదోవ తరగతి ఫలితాలలో 99 శాతం పలితాలతో అగ్రస్థానంలో నిలుస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో రాణించే విధంగా తయారు చేయడం మా కర్తవ్యం అన్నారు. పాఠశాల నిర్వహణకు కావాల్సిన బిల్డింగ్ వసతులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. 10వ తరగతిలో నూతన విద్యా విధానం ప్రకారం జిపిఏ పాయింట్లు 99 శాతం సాధిస్తున్నామన్నారు.

ఒత్తిడిలేని చదువు విద్యాక్షేత్ర ప్రత్యేకత...

చైర్మన్ సౌభాగ్యం, డైరెక్టర్ నాగభూషణం

నవతెలంగాణ - ఖమ్మం

విద్యార్థులకు పాఠశాలలో ఒత్తిడిలేని విద్యాబోధనలు నేర్పించడమే విద్యాక్షేత్ర పాఠశాల ముఖ్య ఉద్దేశం అని పాఠశాల చైర్మన్ సౌభగ్యాం, డైరెక్టర్ నాఘభుషణం తెలిపారు.తమ పాఠశాలలలోని విద్యార్థులకు ఒత్తిడనేదే లేకుండా పాఠాలు నేర్పుతామని విద్యార్థులు ఏది నెర్చుకున్న పాఠశాలలోనే తప్ప ఇంటిదగ్గర హోమ్‌వర్క్ అనేది లేకుండా సృజనాత్మకతతో కూడిన హోమ్‌వర్క్ ఇస్తామని అది కూడా విద్యార్థులు ఇంటి దగ్గర ఏమేమి నేర్చుకుంటున్నారనే విషాయాలను పాఠశాలలో చెప్పడం తప్ప హోమ్‌వర్క్ అనేది లేదని అన్నారు. తమ పాఠశాలలో నర్సరీ నుండి 7వ తరగతి వరకు ఐసిఎస్‌సిలో విద్యాభోధన చేస్తామని తెలిపారు. పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థికి క్లాసు రూమ్‌లో ప్రత్యేకంగా టేబుల్ ఏర్పాటు చేసి ఆ టేబుల్‌లో పుస్తకాలను భద్రపరుస్తారని వారికి కావలసిన పిరియడ్ కి





సంబధించి ఒక్కొక్క పుస్తకం తీసుకొని నేర్చుకుంటాని అంతేకాకుండా విద్యార్థుల కొసం ప్రత్యేకంగా తరగతి గదిలోనే గ్రంధాలయం ఏర్పాటు చేశామని విద్యార్థులు చదువుకోవలనిపించినప్పుడు ఆ పుస్తకాలను తీసుకొని చదువుకోవచ్చని అంతే కాకుండా కథల పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకునే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

ఉత్తమ ఫలితాలకు ఆక్స్‌ఫర్డ్

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం లోని పదోవ తరగత పరీక్షా పలితాలలో ఉత్తమ పలితాలు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ సాధించారు. ఈ ఏడాది ప్రకటించిన పదోవ తరగతి ఫలితాలలో విద్యార్థిని నందిత సాయి 10 జిపిఏ ఎం.డి ఫైసల్ అమీన్, ఆర్.పి రతన్‌సింగ్, ఏ.శ్రావణి లు 9.8 జిపిఏ లు సాదించారు. 27 మంది 9 జిపిఏ లకు పైగా సాదించి ఉత్తమ ఫలితాలు సాదించారని ఆక్స్‌ఫర్డ్ ప్రిన్సిపాల్ జాఫర్ మతిన్ తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నాణ్యమైన విద్యాను అందించడంతో పాటు విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక భాద్యత, క్రమశిక్షణను నేర్పిస్తున్నామన్నారు.

అనునిత్యం.. జనపక్షం Advt Spl. Feature
నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

విజ్ఞాన భాండాగారంగా హార్వెస్ట్....

హార్వెస్ట్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం

జిల్లాలోని విజ్ఞాన భాండాగారంగా హార్వెస్ట్ విద్యా సంస్థలు నిలిచాయని హార్వెస్ట్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డి అన్నారు. 2002లో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యను అందిస్తూ..2007లో సిబియేస్ఈ సెలబస్ను ప్రవేశపెట్టాం.. ఉన్నత విద్యను అందిస్తన్న సంస్థ హార్వేస్ట్.. 2015లో కళాశాల బోధనను అందిస్తున్నాం...9 రకాల కళలను ప్రవేశపెట్టి అంది స్తున్నాం.. చదువుతో పాటు.. క్రీడలు, కరాటే, యోగా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, ప్రతి విద్యార్థి ఈ 9 రకాలలో 3 అంశాలను తప్పనిసరిగా తీసుకోవాలి. తమ లైబ్రరీలో 8000 పుస్తకాలతో పాటు మాథ్స్ ల్యాబ్ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థి నేర్చుకుని ఆటలు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెస్తుంది. ఈ అంశాలపై తరగతి గదులు ప్రత్యేక పిరియడ్ సైతం ఏర్పాటు చేశాం. వారాల చొప్పున ఈ అంశాలలో శిక్షణను ఇస్తున్నాం..సీసీఏలో 14మంది పి ఈటిలతో విద్యార్థులకు చదువుతో పాటు లలిత కళలు, డాన్సలుతో పాటు వివిధ కళ్ళల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం.. విద్యార్థులకు మెరుగైన విద్యను తక్కువ సమయంలో ఎక్కువ విద్యను అందినస్తున్నాం... తమ పాఠశాలలోని సిబిఎస్ఈలో 500 మార్కులకు గాను 494, అప్పటినుంచి ఉత్తీర్ణత శాతానికి ప్రతి ఏటా పెంచుతూ వస్తున్నాం.. నాటి నుంచీ 2023 వరకు 81 శాతంతో దేశంలో అన్ని స్కూళ్లకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తూ వస్తున్నాం..



ఖమ్మం జిల్లాలో మేమే ప్రథమం

డాక్టర్స్ అకాడమి విద్యాసంస్థ డైరెక్టర్స్ రాయల సతీష్, భరణి కుమార్

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం జిల్లాలో డాక్టర్స్ అకాడమి పేరుతో విద్యార్థులకు ఉత్తమ, మెరుగైన విద్యను అందిస్తున్న ఏకైక సంస్థ మాదే అని డాక్టర్స్ అకాడమి విద్యాసంస్థ డైరెక్టర్స్ రాయల సతీష్, భరణి కుమార్ తెలిపారు. నీట్‌లో 600 మార్కులతో ప్రథమ స్థానంలో మేమే.. ఎంసెట్‌లో బైపిసిలో 12వ ర్యాంకు ఘనత కూడా మాదే..అంతే కాకుండా మా వద్ద నిష్ణాతులు కలిగిన అధ్యాపక బృందమే యాజమాన్య భాగస్వాములే...అంటే వన్ ఆఫ్ ది డైరెక్టర్స్యే..2019లో ఎంబీబీఎస్ ప్రభుత్వ సీట్లు 9, 2020లో ఎంబీబీఎస్ ప్రభుత్వ సీట్లు 18.. 2021లో 49 సీట్లు, 2022లో 75 సీట్లు, 2023లో 95 ప్రభుత్వ ఎంబీబీఎస్ 2024 150 సీట్లు సాధించిన ఏకైక డాక్టర్స్ అకాడమి సంస్థ మాదే...జూనియర్ లెక్చరర్ లేకుండా ఉన్న సంస్థ మాదీ..స్టడీ అవర్స్‌లో సీనియర్లతో విద్యాబోధన చేయిస్తాం. ఫిజిక్స్‌లో 2020లో 180కి 175 మార్కులు, 2023లో 180కి 180 మార్కులు సాధించిన సంస్థ మాదే.. ఇంజనీరింగ్ చేసినా కూడా మెడికల్ వైపు తీసుకెళ్ళిన సంస్థ కూడా మాదే..సామాన్యులకు సైతం మెడికల్ సీటు సాధించే సంస్థ కూడా మాదే.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మా సంస్థలోకి జాయిన్ అవుతున్నారు.

రాగూర్‌లో నాణ్యమైన విద్య

- గ్రామీణ ప్రాంత విద్యార్థులతో రాష్ట్ర స్థాయి మార్కులు
- రాగూర్ విద్యా సంస్థల కరస్పాంటెండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్‌పర్సన్ సంక్రాంతి సునీత

నవతెలంగాణ-వైరాటౌన్



ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో ఉన్న రాగూర్ విద్యా సంస్థ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తుంది. 1997లో స్థాపించబడిన రాగూర్ విద్యాసంస్థ దినదిన అభివృద్ధి చెందుతూ నేడు కేజీ నుండి డిగ్రీ వరకు విద్యాబోధన చేస్తున్నది. రాగూర్ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అవగాహన కల్పిస్తున్నారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యాబోధన చేస్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాన్ని సాధించడానికి అవసరమైన అకాడమిక్ ప్రణాళికతో, అత్యాధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందిస్తూ దేశభక్తి, మానవతా విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ రాగూర్. కేజీ నుండి డిగ్రీ వరకు రాష్ట్రస్థాయి మార్కులు, ర్యాంకులు సాధిస్తున్నారు. వ్యాసరచన, డిబేట్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సామాజిక, మూఢనమ్మకాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం కోసం ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. 1997 నుండి నేటి వరకు రాగూర్ విద్యా సంస్థలో విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఎంతో ఉన్నత పదవులలో పని చేస్తున్నారు. లాభాపేక్ష లేకుండా పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు హాస్టల్ వసతిని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజులుతో బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెరిట్ స్కాలర్షిప్స్‌కు విద్యార్థులు ఎంపిక అవుతున్నారు. జాతీయ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో అనుభవం గలిగిన అధ్యాపక బృందంతో రాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాగూర్ విద్యాలయం, క్రాంతి జూనియర్ కళాశాల, ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తున్నామని రాగూర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ సంక్రాంతి సునీత తెలిపారు.

శాస్త్రీయ విద్యను బోధిస్తున్న మధు విద్యాసంస్థలు



- ఆత్మవిశ్వాసంతో బ్రతికే విద్యను బోధన

నవతెలంగాణ-వైరాటౌన్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా అద్భుత ఫలితాలు సాధిస్తూ ఎందరో విద్యార్థులు దేశ, విదేశాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవటానికి బాటలు వేసిన చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీని 1977లో స్థాపించారు. చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మధు విద్యాలయంలో (సిబిఎస్ఈ అండ్ స్టేట్ సిలబస్), మధు జూనియర్ కళాశాలలో అందరికీ అందుబాటులో ఉన్న ఫీజులు, ప్రణాళిక బద్ధమైన అకడమిక్ ప్లాన్ ద్వారా విద్యాబోధన చేస్తూ కార్పోరేట్ స్థాయి ఫలితాలు, రాష్ట్ర స్థాయి మార్కులు, ర్యాంకులు సాధిస్తూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మధు విద్యాసంస్థలు సంతృప్తికరమైన కృషి చేస్తున్నావని చైతన్య విద్యా సంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో ఆధునిక పద్ధతుల ద్వారా విద్యాబోధన చేస్తూ ఐఐటీ జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, వసతులతో కూడిన సొంత భవనం, విశాలమైన డిజిటల్ తరగతి గదులు, విశాలమైన ఆటస్థలం, కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్, ప్రశాంత వాతావరణంలో చక్కటి హాస్టల్ వసతి, రుచికరమైన భోజనం, మినరల్ వాటర్ సౌకర్యం, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం, ఐఐటి ఫౌండేషన్, లాంగ్వేజ్ ల్యాబ్స్, మంచి లైబ్రరీ ద్వారా ఒత్తిడి లేని విద్యను మధు విద్యాసంస్థల అందిస్తున్నవి. కేవలం చదువే కాక ఆటలు, పాటలు, క్విజ్, సెమినార్స్, డిబేట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపైన అవగాహన, సామాజిక స్పృహను కల్పిం చే ప్రయత్నం చేస్తున్నారు. మానవీయ విలువలు, నైతికతను పెపొందిస్తూ ఆత్మవిశ్వాసంతో బ్రతికే విద్యను నేర్పటం మధు విద్యాసంస్థల ప్రత్యేకత అని మధు విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు తెలిపారు.

ఉత్తమ విద్యాప్రమాణాలతో మార్గదర్శిని విద్యాసంస్థలు

నవతెలంగాణ-ఇల్లందు

1996లో మార్గదర్శిని విద్యాసంస్థలు ప్రారంభించామని పట్టణం, మండల స్థాయిలో ఉత్తమ విద్యాప్రమాణాలతో మార్గదర్శిని హైస్కూల్ అగ్రస్థానంలో నిలిచిందని డైరెక్టర్స్ అర్వపల్లి రాధాకృష్ణ, బి. రాంబాబు తెలిపారు. గతంలో కామన్ పరీక్షల సమయాల్లో 7వ తరగతిలో జిల్లా ఫస్ట్, 10వ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంకులు అందించిచామన్నారు. 2024 విద్యా సంవత్సరంలో పదిలో అత్యున్నత ఫలితాలు సాధించామన్నారు. విద్యార్థులతో సన్నిహితంగా ఉంటూ వారి మనసుల్లో దాగిఉన్న భయాన్ని దూరంచేసి కష్టపడుతూ ఇష్టపడి చదివేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. చదువే కాకుండా సాంస్కృతిక, క్రీడాంశాలలో ప్రోత్సాహిస్తున్నట్లు పేర్కొన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులకు బస్‌సౌకర్యం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అన్ని వర్గాలవారికి ఫీజులు అందుబాటులో ఉంచుతూ, ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు తెలిపారు.

Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | జూన్ 27, గురువారం, 2024

విద్యారంగంలో తనకు తాను చెక్కుకున్న అక్షర శిల్పి 'మాగంటి'

> అరకొర వసతులు ఉన్న రోజుల్లోనే డిగ్రీ పట్టా పొంది అక్షరాలనే ఆస్తులుగా మలిచి అందరికీ పంచి విద్యా ప్రపంచంలో అస్తమించని సూర్యుడిగా వెలుగొందుతున్న విద్య ప్రదాత లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యంపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

నేటి కార్పొరేట్ విద్య వ్యవస్థలో పోటీ పడుతూ ఆదివాసీ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనుగుణంగా 45 ఏళ్ల క్రితమే భవిష్యత్తు మార్పులపై ఆలోచించి రూపొందించి ముందు చూపుతో ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో 1979 సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలను ఏర్పాటు చేయటం మాగంటి సూర్యం కే విద్యావ్యవస్థలో ఉన్న ముందుచూపుకి ప్రత్యక నిదర్శనం అని చెప్పాలి. ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామమైన కూనవరం మండలంలో జన్మించి అరకొర సౌకర్యాలు ఉన్న రోజుల్లోనే డిగ్రీ పట్టాను పొంది తన దగ్గర ఉన్న అక్షరాలని ఆస్తులుగా ఈ ప్రాంత విద్యార్థులకు పంచి ఎంతోమంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దటమే కాక సమాజంలో సామాజిక బాధ్యత గల పౌరులుగా నిలిపిన మాగంటి సూర్యం స్థాపించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు నేటి పోటీ ప్రపంచంలో అసాధారణ ఫలితాలను సాధిస్తూ విజయ డంకా మోగిస్తున్నాయి. విద్యార్థి దశలోనే తోటి విద్యార్థులకు గురువుగా వ్యవహరిస్తూ తనతో పాటు తన స్నేహితులను కూడా విద్యారంగంలో రానిచ్చేలాగా కృషిచేసిన మాగంటి విద్యపై తనకున్న అమితమైన మక్కువతో ఈ ప్రాంత విద్యార్థులు మెరుగైన విద్య కోసం సుదీర్ఘ ప్రాంతాలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఏజెన్సీ ప్రాంతంలోనే కార్పొరేట్ విద్యను అందించే లక్ష్యంతో కావలసిన మౌలిక సదుపాయాలను ఆ రోజుల్లోనే మాగంటి సూర్యం నెలకొల్పారంటే విద్యపై మాగంటి సూర్యంకి ఉన్న మక్కువ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను అనేక పర్యాలు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారితో పాటు సబ్ కలెక్టర్ ఉన్నత విద్య విద్యాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించి ఎన్నో అవార్డులు, రివార్డులు అందించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక సామాజిక రంగాలలో కూడా ప్రోత్సహిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో మాగంటి తనకు తానే సాటిగా నిలిచారు.

కళ ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగంలో మాగంటి కృషి

విద్యా ప్రపంచంలో అఖండ జ్యోతిగా వెలిగిన మాగంటి ఆధ్యాత్మిక కళా సాంస్కృతిక రంగంలో కూడా తనదైన ముద్ర వేశారు. కలలు కళాకారులను ప్రోత్సహించేందుకు అవకాశం ఉన్న మేరకు ఈ ప్రాంత కళాకారులను అభినందిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్ద దిక్కుగా వ్యవహరించి కళాకారులను ప్రోత్సహించిన మాగంటి సూర్యం సాహితీ, స్రవంతి, భద్రాద్రి కళాభారతి వంటి స్వచ్ఛంద సంస్థలలో క్రియాశీల పాత్ర పోషించారు. కవులు, కళాకారుల జయంతులు, వర్ధంతి సందర్భంగా లిటిల్ విద్యాసంస్థల ప్రాంగణంలోనే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలిసే విధంగా కవి సమ్మేళనాలు సాంస్కృతిక ఉత్సవాల నిర్వహించి ప్రత్యేకతను చాటుకున్నారు. గరికపాటి వంటి అవధానులను భద్రాచలానికి రప్పించడం ఎంతోమంది ప్రసిద్ధ కళాకారులను భద్రాచలానికి రప్పించి కళారూపాలను ప్రదర్శింపజేసిన మాగంటి సూర్యం ఆధ్యాత్మిక రంగంలో కూడా మరువలేని సేవలను అందించారు. ప్రధానంగా పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి సుదీర్ఘకాలం అధ్యక్షులుగా పనిచేసిన మాగంటి సూర్యం సాయిబాబా ఆలయాన్ని సమగ్ర అభివృద్ధి చేయడంలో విజయం సాధించారు. భక్తుల భాగస్వామ్యంతో బాబా ఆలయానికి అన్నదాన సత్రం నిర్మించడంతోపాటు బాబా వారికి స్వర్ణ కిరీటం స్వర్ణమాల భక్తుల సహకారంతో ఏర్పాటు చేయడమే కాక సాక్షాత్తు అప్పటి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా బాబా వారికి కిరీటాని అలంకరింపజేసి భద్రాచలం బాబా ఆలయ ప్రతిష్టను రాష్ట్రవ్యాప్తంగా వినబడేలా కృషి చేశారు. బాబా ఆలయంలో భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన



ఆలయంలో అనేక రకాల వసతులను కల్పించిన మాగంటి సూర్యం అధ్యక్షులుగా ఉన్న కాలంలోనే శ్రీకారం చుట్టబడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు.

బాబాఆలయం ఎదురుగానే శ్రీ వల్లి దేవత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని సైతం మాగంటి కుటుంబ సభ్యులే నిర్మించడమే కాక ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో విచ్చేయు భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ఆధ్యాత్మిక రంగంలో మాగంటి కుటుంబం ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అంతేకాక పురాతన గ్రామ దేవతల మూలాలను సైతం ఈతరం వారికి తెలిసే విధంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఎదురుగానే శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి ఆ ప్రాంత భక్తులకు అందుబాటులో గ్రామదేవతను నిలిపారు.

ఆధ్యాత్మిక రంగంలో మాగంటి సూర్యం చేస్తున్న కృషిని గుర్తించిన అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన పాలక మండలి సభ్యులుగా నియమించింది. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దైవాజ్ఞగా భావించిన మాగంటి తన పదవీకాలం మొత్తం కూడా సీతారామచంద్రస్వామి వారి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తూ రాష్ట్ర నలుమూలల నుండి రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల మౌలిక సదుపాయాలే ప్రధాన ధ్యేయంగా పనిచేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరంలో నిలిపి విద్యా ప్రపంచంలో అస్తమించని సూర్యుడిగా వెలుగొందుతున్న అక్షర శిల్పి మాగంటి సూర్యంకి నవతెలంగాణ భాష్పాంజలి ఘటిస్తుంది.



ఖమ్మం జిల్లాలో విద్యారంగం మెరుగ్గా ఉందని విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పేర్కొన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తున్నట్లు చెప్పారు. బడిబాటను సమర్థవంతంగా నిర్వహించామన్నారు. ఈ ఏడాది నుంచి ప్రాథమిక పాఠశాలల్లోనూ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టామని తెలిపారు. 2023-24 పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా మెరుగైన రిజల్ట్స్ సాధించిందన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్రాథమిక పాఠశాలల్లోనూ
ఇంగ్లీష్ మీడియం

- ఈ ఏడాది నుంచే అమలు
- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్స్
- అమ్మ ఆదర్శ పాఠశాలలపై దృష్టి
- గతేడాది కంటే పదో తరగతిలో మెరుగు
- ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాం. ఉత్తీర్ణత శాతం పెరిగినా జిల్లాల వారీ స్థానం పరంగా కొంత వెనుకబడ్డాం. గతేడాది 18వ స్థానంలో ఉండగా ఇప్పుడు 21వ స్థానానికి పడిపోయాం. 2022- 23లో 88.72% ఫలితాలు సాధించగా 2023-24లో 92.24% ఉత్తీర్ణత సాధించాం. ఈ ఏడాది బాలుర కన్నా బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 94.06%..బాలురు 90.53% ఉత్తీర్ణత సాధించారు. స్టేట్ యావరేజ్ పరంగా చూస్తే 2022లో 90%, 2023లో 86.60%, 2024లో 91.31 శాతంగా జిల్లా స్థానం ఉంది. మూడు సందర్భాల్లోనూ బాలుర కన్నా బాలికలే ఎక్కువశాతం ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది బాలురు 8,521 మందికి 7,714 మంది ఉత్తీర్ణులు కాగా బాలికలు 8,020 మందికి 7,544 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది కూడా 87శాతం బాలురు, 90.5శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలపై దృష్టి...

ఖమ్మం జిల్లాలోని అన్ని విభాగాలకు చెందిన ప్రభుత్వం పాఠశాలలు 1265 ఉన్నాయి. వీటిలో 1 నుంచి +2 వరకు చదివే విద్యార్థులు 80వేల మందికి పైగా చదువుకుంటున్నారు. వీరికి ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నాం. అలాగే విద్యార్థులందరికీ సరిపడా ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా సరఫరా చేస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ఒక్కో ఎంఐఎస్‌కు కావాల్సిన నిధులు సమకూర్చాం. అమ్మ ఆదర్శ పాఠశాలలపైనా దృష్టి సారించాం. వాటిలో మరింత మెరుగైన వసతులు కల్పిస్తున్నాం.

ఉపాధ్యాయుల బదిలీలకు సన్నాహం...

జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు కొన్ని ఖాళీ ఉన్నాయి. వీటి భర్తీకి ప్రభుత్వానికి నివేదిక పంపించాం. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల బదిలీలకు చర్యలు చేపట్టాం. గతం కన్నా పాఠశాలల్లో వసతులు, విద్యాప్రమాణాలు మెరుగయ్యాయి. ప్రైవేట్‌కు దీటుగా బోధన సాగిస్తున్నాం.

లింకు రోడ్లకు మహర్దశ

మధిర నియోజకవర్గంలోని రహదారులకు రూ.58.20 కోట్లు నిధుల మంజూరు

- బోనకల్‌కు రూ.12.85 కోట్లు మంజూరు

నవతెలంగాణ-బోనకల్

పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ నుంచి మధిర నియోజకవర్గంలోనే ఐదు మండలాలకు గాను 22 లింకు రహదారులకు రూ. 58.20 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ మేరకు నిధులను మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు. మండల పరిధిలోనే బీటీ రోడ్ రాపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గల 2.1 కిలోమీటర్ల దూరంగా రోడ్డుకు రూ. 2.45 కోట్లు నిధులు మంజూరయ్యాయి. బీటి రోడ్ తూటికుంట్ల నుంచి గోవిందాపురం ఎల్ వరకు గల 4.3 కిలోమీటర్ల దూరం గల రోడ్డుకు రూ.3.95 కోట్లు, బీటీ రోడ్డు చిరునోముల నుంచి ఏపీలోనే ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం దబ్బాకుపల్లి వరకు గల రెండు కిలోమీటర్ల రోడ్డుకు రూ. 1.75 కోట్లు, బీటి రోడ్ల కలకోట నారాయణపురం రోడ్డు, ఆళ్లపాడు, నారాయణపురం రోడ్డు కు రు. 1.50 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మధిర మండలంలోని రాయపట్నం నుంచి మడుపల్లి రోడ్డుకు రూ 3.20 కోట్లు, మునగాల నుంచి నక్కలగరుగు రోడ్డుకు రూ. 2.70 కోట్లు, చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బ్యాలెన్స్ పనికి రూ. 1. 25 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మడుపల్లి నుంచి ఎస్ఐ



చిరునోముల - దబ్బాకుపల్లి రోడ్డు (బోనకల్)

శివాపురము రోడ్డుకు రూ. 60 లక్షలు నిధులు మంజూరయ్యాయి.ఎర్రుపాలెం మండలంలోని ములుగుమాడు నుంచి నాగవరపుపాడు రోడ్డుకు రూ. 2.70 కోట్లు, చొప్పకట్లపాలెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం రోడ్డుకు రూ. 3.40 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. చింతకాని మండలంలోని పందిళ్ళపల్లి టు మత్కేపల్లి రోడ్డుకు రూ. 8.5 కోట్లు ఆర్ అండ్ బి రోడ్డు టు జగన్నాథపురం కు రూ.1.00 కోట్లు, బీటీ రోడ్డు ఫ్రం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు రేపల్లెవాడ రోడ్డుకు రూ 1.00 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ముదిగొండ మండలంలోని ఎడవల్లి నుంచి మాదాపురం రోడ్డుకు రూ. 5.80 కోట్లు, కట్టకుడు నుంచి ఎడవల్లి వరకు గల రోడ్డుకు రూ. 3.00 కోట్లు, వెంకటాపురం నుంచి లక్ష్మీపురం రోడ్డుకు రూ. 3.40 కోట్లు, ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రాఘవపురం వరకు గల రోడ్డుకు రూ.1.00 కోట్లు, గోకినేపల్లి నుంచి ఆరెగూడ రోడ్డుకు రూ 40 లక్షలు, సీతారాంపురం నుంచి ఆరెగూడ వరకు గల రోడ్డుకు రూ 1.5 0 కోట్లు, వల్లభి నుంచి మంగాపురం తండా వరకు గల రోడ్డుకు రూ.2.90 కోట్లు, వల్లభి మల్లారం రోడ్డు నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు గల రోడ్డుకు 3.00 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. బోనకల్ మండల పరిధిలోనే 12.7 కిలోమీటర్లకు గాను మొత్తం ఐదు రోడ్లకు రూ 12.85 కోట్లు, మధిరకు 11.65 కిలోమీటర్లకు గాను రూ. 7.75 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఎర్రుపాలెం కు 6.5 సన్న కిలోమీటర్లకు గాను 6.10 కోట్లు, చింతకాని మండలానికి 9.09 కిలోమీటర్లకు గాను 10. 50 కోట్లు, ముదిగొండ కు 20.06 కిలోమీటర్లకు 21.00 కోట్లు నిధులు మంజూరయ్యాయి. దీంతో ఐదు మండలాల్లోనే అనేక లింకు రహదారులకు మహర్దశ పట్టనున్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధిర నియోజకవర్గంలోనే 80 లింకు రహదారులకు రూ. 334.87 కోట్లు నిధులు మంజూరైన సంగతే విదితమే. లింకు రహదారులకు నిధుల మంజూరు చేయటం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

గంగుల పుల్లయ్య కుటుంబానికి పరామర్శ

కల్లూరు : పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మెన్ కనకం జనార్దన్ రావు బుధవారం గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఓం ప్రకాష్, డిసిసిబి కల్లూరు బ్రాంచ్ మేనేజర్ నాగల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, పాల్గొన్నారు.



యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలవాలి

- నవసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి : సీపీ సునీల్ దత్

నవతెలంగాణ-ఖమ్మం

యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలిచి భవిష్యత్ నవసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధి అని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాలా కీలకమైనదన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు.

మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాల పై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 87126 71111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

గడచిన ఆరేళ్లలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా, కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ వోలు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ.. అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సీఐలు భాను ప్రకాశ్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ముందంజ

- ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు
- సరిపడా అధ్యాపకులు..గెస్ట్ ఫ్యాకల్టీలు
- ఈ ఏడాది 64% ఫలితాలు సాధించాం..
- జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి రవిబాబు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



ఇంటర్మీడియెట్ విద్యలో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి రవిబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మెరుగయ్యామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటారన్నారు. 'నవతెలంగాణ'కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

131 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు..

జిల్లాలో 131 ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. వీటిలో ఈ ఏడాది ఇప్పటి వరకు 3,826 అడ్మిషన్లు అయ్యాయి. గవర్నమెంట్ కళాశాలల్లో 1445 మంది చేరారు. గతేడాది 2,616 మంది ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందారు. ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో కలిపి జిల్లాలో 17,680 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. 80కి పైగా ప్రైవేట్ కళాశాలలు, 51 గవర్నమెంట్ కాలేజీలున్నాయన్నారు. వీటిలో 19 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మోడల్ విద్యాలయాలున్నాయన్నారు. వీటిలో జూన్ 1వ తేదీ నుంచి అకడమిక్ విద్యాబోధన మొదలైందన్నారు. గతేడాది ప్రభుత్వం జిల్లాలోని 132 మంది కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించింది. 200 మందికి పైగా రెగ్యులర్ లెక్చరర్లతో కలిపి మొత్తం 354 మంది బోధిస్తున్నాం. మొత్తం 13 కళాశాలల్లో వృత్తి విద్యాకోర్సులు బోధిస్తున్నట్లు చెప్పారు. వీటిలోనూ కొన్ని ఖాళీలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ వృత్తి విద్యాకోర్సుల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాం.

సరిపడా అధ్యాపకులు...

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకుల కొరత లేదు. 354 మంది లెక్చరర్లతో విద్యాబోధన చేస్తున్నాం. జిల్లాలో అధ్యాపకులకు లోటు లేదు. మొత్తం గెస్ట్ ఫ్యాకల్టీ 590 మందిలో 45 మందిని నియమించాం. వీరిలో కొందర్ని కొనసాగిస్తుండగా మరికొందర్ని రెన్యూవల్ చేస్తూ మళ్లీ తీసుకుంటున్నాం.

16 కాలేజీలకు మూత్రశాలలు...

జిల్లాలోని 16 ప్రభుత్వ కళాశాలలకు టాయిలెట్స్ మంజూరయ్యాయి. మరో 16 కాలేజీలకు మైనర్ రిపేరింగ్ కోసం కావాల్సిన నిధులు కోసం నివేదిక అందించాం. అన్ని కళాశాల్లోనూ మెరుగైన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నాం.

64% ఉత్తీర్ణత...

మొన్న ప్రకటించిన ఫస్టియర్, సెకండియర్ బెటర్మెంట్ ఫలితాల్లో జిల్లాలో 64% మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఫ్రీటెస్టు బుక్స్, ఫ్రీ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. లేని వసతుల గురించి పై అధికారులకు తెలియజేశాం. ప్రతిరోజూ సాయంత్రం సైన్స్ లెక్చరర్లు ఎంసెట్ క్లాసులు ప్రత్యేకంగా తీసుకుంటున్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

- సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ఎన్‌టీఏను రద్దు చేయాలి
- నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం.. అడ్డుకున్న పోలీసులు
- విద్యార్థి యువజన సంఘాల నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట

నవతెలంగాణ-ఖమ్మం





దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన, నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు తుడుం ప్రవీణ్, ఇటికాల రామకష్ణ, మస్తాన్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదురుగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థి యువజన నాయకులకు పోలీసులు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించారు. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా కూడా వారి మాటని పెడచెవిన పెట్టి,కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని వారు విమర్శించారు. పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని వారు అన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, రాజు, మనోజ్, వినోద్ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్, మనోజ్, అయ్యప్ప, సరేష్, గోపి పీడీఎస్‌యూ జిల్లా నాయకులు క్రాంతి, మణికంఠ, గోపి, రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు, డీవైఎఫ్ఐ నాగరాజు కూరపాటి శ్రీను, పీవైఎల్ జిల్లా కార్యదర్శి రమేష్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వెలుగుమట్లలోని వీధి బాలల పాఠశాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లెబోయిన వలరాజు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వాడకం అక్రమ రవాణాల పట్ల న్యాయస్థానాలు, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తాయి, కాబట్టి విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని నష్టపోవద్దన్నారు. సబ్ ఆర్ ది ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కె శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించి ఏదైనా నేరంలో ఇరుక్కున్నట్లయితే విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాడవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యార్థి ఫౌండేషన్ వాలంటీర్లు రాజేష్, భాస్కర్, పాఠశాల ప్రత్యేక అధికారిని విరిత తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థకు చెందిన పారా లీగల్ వాలంటీర్లు గువ్వల గూడెం, జలగం నగర్, తల్లాడ, సింగరాయపాలెం, పోలేపల్లి, పండితాపురం, బోనకల్లు తదితర ప్రాంతాలలోని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కొలిపాక నాగమణి, బానోతు సుశీల, జి పద్మ, టి మానస, ఎం నాగమణి, ఏ సత్యవతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు రక్షణ కల్పించాలి

- అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంచాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మణుగూరు

పోడు సాగుదారులందరికీ రక్షణ కల్పించాలని, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు అన్నారు. సాగుదారులు, ఇంటి స్థలం లేని పేదలతో సమావేశం నిర్వహించారు. ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతరులకు పోడు భూములకు రక్షణ కల్పించాలని అరులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వాలు మారుతున్న పేదలకు మాత్రం ఏమీ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం అయినా పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు గౌరీ, ఐద్వా మండల సహాయ కార్యదర్శి తోట పద్మ, సారమ్మ, భాగ్య, సరిత, సరోజిని, రమణ, సీతమ్మ శాంతి, మంగతాయారు, కవిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ అధికారిక పర్యటన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-వైరాటౌన్



లయన్స్ క్లబ్ వైరా వారు 2023-24 సంవత్సరానికి గాను 475 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా గవర్నర్ సిహెచ్‌వి శివప్రసాద్ అన్నారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన అధికారిక పర్యటన, చార్టర్ నైట్ కార్యక్రమంలో భాగంగా విచ్చేసి అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ వైరాకు ఒక సుస్థిర స్థానం ఉందని, అందుకు పలువురు నేతలు లయన్స్ క్లబ్ వైరా ఏర్పడిన నాటి నుండి ఎంతో కృషి చేశారని, భవిష్యత్తులో కూడా ఇదే మాదిరిగా కృషి చేసి మరింత రాణించే విధంగా పనిచేయాలని అన్నారు. క్లబ్బు సభ్యులను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, సభ్యుల సహకారంతో చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడినారు. ఈ క్లబ్ కు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉండటం చాలా అదృష్టమని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థికి పెనుగొండ ఉపేంద్రరావు సహకారంతో లాప్టాప్‌ను రాయితీపై అందజేయగా డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందజేసినారు. దాతలు వై. రాజారావు సూతకాని జైపాల్ ఉండు శ్యాంబాబు, వనమా మల్లికార్జునరావు సహకారంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి ఖమ్మంకు చెందిన విద్యార్థినికి చదువు నిమిత్తం 5వేలు, మూగ చెవిటి సమస్యతో బాధపడుతున్న డిగ్రీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మరొక విద్యార్థినికి రూ.5వేలు, ముగ్గురు నిరుపేద మహిళలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం అతిథుల సమక్షంలో క్లబ్బు సభ్యులందరికీ పెనుగొండ ఉపేంద్రరావు, సరిత దంపతులు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, యు. శ్యాం బాబు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, చార్టర్ సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ, డాక్టర్ పెంట్యాల భాస్కరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి, జీఎస్టి కోఆర్డినేటర్ దశరథ జల్ల, తాడికొండ రాము, అబ్బూరి రమేష్ ,చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజి నాగేశ్వరరావు, నూకల ప్రసాదు, వాసు, వై బుచ్చిరామారావు, కొల్ల రాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

- ఐద్వా త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన

నవతెలంగాణ-ఖమ్మం



నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ఐద్వా ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన అన్నారు. బుధవారం ఖమ్మం త్రీ టౌన్ ప్రజా సంఘాల భవనంలో మహిళా సంఘం త్రీ టౌన్ సమావేశం ఎర్ర సుకన్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పత్తిపాక నాగ సులోచన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాకముందు 2014 లో నిత్యావసర వస్తువు ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అంతేకాకుండా మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు బండారు సునీత, భూక్య సుభద్ర, గన్న ఉమ, కే.సుజాత, జి భూలక్ష్మి, సక్కుబాయి, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
18
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com



అసౌకర్యం కలగకుండా బ్లాస్టింగ్ జరగాలి

- వర్షాకాలం దృష్ట్యా రక్షణ చర్యలు చేపట్టండి
- సింగరేణి డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడ్డి
- డైరెక్టర్ జేవీఆర్, కిష్టారం ఓసీల తనిఖీ

నవతెలంగాణ-సత్తుపల్లి

బొగ్గు వెలికితీత కోసం చేపట్టే బ్లాస్టింగ్ సమీప ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వరరెడ్డి జేవీఆర్, కిష్టారం ఓసీ ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీలను ఆయన సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజుతో కలిసి తనిఖీ చేశారు. వర్షాకాలం దృష్ట్యా గనుల్లో తీసుకోవాల్సిన రక్షణ పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు. బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు రక్షణ చర్యల్లో భాగంగా ముఖ్యంగా దుమ్ము, దూళి సమీప ప్రాంతాలైన కిష్టారం, రేజర్ల, ఇతర గ్రామాలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని పీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ మునగంటి వేద్రాద్రి నరసింహారావు, ఇంజినీర్లు రమణారావు, లక్ష్మణమూర్తి, మేనేజర్లు రామకృష్ణ, ఎం.నరసింహారావు, సర్వే అధికారి డి.శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

పిల్లల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అంగన్వాడీలకు శిక్షణ

నవతెలంగాణ-కారేపల్లి

పిల్లల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రీ స్కూల్లో విద్యాబోధనకు అంగన్వాడీలకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ దయామణి తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానంలో సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అంగన్వాడీలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ దయామణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, పుష్ప, రోహిణి, సుభద్ర, రాధ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-కారేపల్లి

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ తెలిపారు. సమావేశంలో జీపి వర్కర్స్ యూనియన్ నాయకులు బోళ్ల కొమరయ్య, వజ్జా భాస్కర్, వెంకటేష్, సుక్య, హేమచంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాటిచర్ల కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర

నవతెలంగాణ-వేంసూరు

వెంకటాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిచెర్ల సత్యనారాయణ మాతృమూర్తి వీర వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వెంకటాపురంలో జరిగిన దశదిశకర్మలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వీర వెంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణతో పాటు అన్నదమ్ములను ఓదార్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, మారోజు సురేష్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్, రావూరి శ్రీను, తాటిచెర్ల వాసు, లక్ష్మీనారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-వైరాటౌన్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలడుగు నందు గత సంవత్సరం, ప్రస్తుత సంవత్సరం జరిగిన బదిలీలు, ప్రమోషన్లలో పాఠశాల నుంచి బదిలీ అయిన పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు, వైరా మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.కె.రహీం స్కూల్ అసిస్టెంట్ (గణితం), ఎం.వి. సీతారామారావు స్కూల్ అసిస్టెంట్(బిఎస్) సిహెచ్.సైదేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ (హిందీ), ఎం.కిరణ్కుమార్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)లకు బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలడుగు ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో కొత్తగా చేరిన ఉపాధ్యాయులు బి.లాకు స్కూల్ అసిస్టెంట్ (గణితం), ఎస్.కె ఇర్షద్ స్కూల్ అసిస్టెంట్ (హిందీ), జె.రవికుమార్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), డి.సునంద స్కూల్ అసిస్టెంట్(బయాలజీకల్ సైన్స్) వై.ఇమ్మానుయేల్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) వి.సురేష్ బాబు స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఏ.శిరీష స్కూల్ అసిస్టెంట్ (సోషల్), మధ్యాహ్న భోజన వర్కర్లు ఎపిపిసి కమిటీ చైర్మన్ తేళ్లూరి తిరుపతమ్మ, మాజీ సర్పంచ్ రమాదేవి, అంగన్వాడీ టీచర్ రేణుక, ఏపీసీ చైర్మన్ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు

నవతెలంగాణ-సత్తుపల్లిరూరల్

సత్తుపల్లి రూరల్, పట్టణ సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు బేతపల్లి గ్రామంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య ఎగుర వేశారు. ప్రిన్సిపాల్గా పార్టీ మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ వ్యవహరించారు. పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రారంభించారు. క్లాసుల సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ 'వర్తమాన రాజకీయాలు -పరిస్థితులు' అనే అంశంపై పార్టీ సభ్యులకు వివరించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి దోపిడి ఆర్థిక విధానాలు -ప్రజలపై భారాలు అనే అంశంపై బోధిస్తూ, పేదల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారానికై ప్రజా పోరాటాలకు పదును పెట్టాలని వారు సూచన చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, కులికపోగు సర్వేశ్వరరావు, వేపులపాటి కుమార్ స్వామి, జాజిరి జ్యోతి, ఐనంపూడి సనందన రావు, త్రిమూర్తి, మోరంపూడి వెంకట్రావు, కుమారి, భాగ్యలక్ష్మి, అసావత్ కృష్ణ, కాకాని శ్రీనివాసరావు, కువ్వారపు లక్ష్మణరావు, లక్ష్మీనారాయణ, బండి వేలాద్రి, కవిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం 128 కోట్లు మంజూరు

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.128 కోట్లు నిధులు మంజూరు చేయగా నిర్మాణం షెడ్యూల్లో భాగంగా బుధవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు డ్రాఫ్ట్ జోనల్ మ్యాప్స్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మధు, వైస్ చైర్మన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు మల్లాది వాసు కట్టా గాంధీ, మునుగోటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

గ్రామాలలో మేకల, గొర్రెల గణన

నవతెలంగాణ- ముదిగొండ

మండలంలోని వివిధ గ్రామాలలో మేకల, గొర్రెల గణన నిర్వహించినట్లు వనంవారికిష్టాపురం పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు తెలిపారు. బుధవారం పశు వైద్య కేంద్రంలో మేకల, గొర్రెల గణనను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది దొడ్డ శిల్ప, ఆర్.బాలాజీ సింగ్, అనిత, గోపాలమిత్రులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆదాయం రూ.48 లక్షలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం



తెలంగాణ తిరుపతి ప్రసిద్ధి గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడుల హుండీల ఆదాయం 48 లక్షలా 12 వేలా 573 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు బుధవారం పేర్కొన్నారు. 91 రోజులకు గాను ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణలో లెక్కింపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సూపర్డెంట్ విజయకుమారి, ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఉప ప్రధాన అర్చకులు విజయ దేవరశర్మ, ఆలయ సిబ్బంది, అర్చక బృందం, మధిర శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

- రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలి
- మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్

నవతెలంగాణ-ఖమ్మం



గ్రామ పంచాయతీ సిబ్బందికి గత 5, 6 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నూతన కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులని, సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ పర్మినెంట్కు నోచుకోలేదని, గ్రామ పంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి వారికి కనీస వేతనాలు చెల్లించడం లేదని, ఈ వేతనాలు కూడా నెలల తరబడి ఇవ్వకపోవడంతో అర్థాకలితో, అప్పులు చేసుకుని బతకాల్సిన పరిస్థితుల్లో పంచాయితీ కార్మికులున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, 34 రోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో గ్రామ పంచాయితీ సిబ్బందికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు రూ.10 వేలు ఇస్తామని సర్క్యులర్ జారీ చేసి ఈ స్కీముల విధి విధానాలు ప్రకటించలేదని, అందువల్ల అవి అమలు కావడం లేదని, ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా పంచాయితీ కార్మికులందరి పర్మినెంట్, కనీస వేతనాలు అమలు చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు, నాయకులు హుస్సేన్, నాగేశ్వరరావు, పుల్లయ్య, రహీమ్ తుల్లా, లాలయ్య, నరేష్, బషీర్, సీఐటీయూ జిల్లా నాయకులు వీరన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అప్గ్రేడ్ హర్షనీయం

- పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులూ అప్గ్రేడ్ చేయాలి..
- ప్రతీ ప్రాథమిక పాఠశాలకో ఇంగ్లీష్ మీడియం టీచరుండాలి..
- స్కూల్స్లో సౌకర్యాలు మెరుగుపరచాలి...
- ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి..
- టీఎస్యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఉన్నత పాఠశాలల్లో అన్ని సబ్జెక్టుల టీచర్లు స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)లుగా ఉండగా భాషోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను సెకండరీ గ్రేడ్ టీచర్లుగా ఉంచడం సరికాదని టీఎస్యూటీఎఫ్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం స్పందించటం ఆనందదాయకమని టీఎస్యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 'నవతెలంగాణ'కు వారు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు వారి మాటల్లోనే...

వివక్ష రూపుమాసింది...

ఉద్యోగోన్నతుల్లో భాగంగా ఉన్నత పాఠశాలల్లో పనిచేసే భాషోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను సెకండరీ గ్రేడ్ టీచర్లుగా గుర్తించటం హర్షనీయం. దీనిపై టీఎస్ యూటీఎఫ్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి వ్యవహరించాలని మా సంఘం కోరుతోంది. ఈ ప్రభుత్వమైనా అప్గ్రేడ్కు ఆమోదించడం హర్షనీయం. దీనివల్ల ఉపాధ్యాయుల మధ్య వివక్ష తొలగినట్లయింది. ఇంకా మిగిలిన పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులను కూడా అప్గ్రేడ్ చేయాలి. ఇకపై స్కూల్ అసిస్టెంట్, భాషలు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అర్హత గల ఎస్జీటీలతో భర్తీ చేసేలా సర్వీస్ రూల్స్ సవరించాలి.

ప్రాథమిక పాఠశాలకో పీఎస్ హెచ్ఎం పోస్టు...

ప్రతీ పాఠశాలకో పీఎస్ హెడ్మాస్టర్ పోస్టు కేటాయించాలి. అర్హత గలవారిని ఉద్యోగోన్నతి ద్వారా ఈ పోస్టుల్లో నియమించాలి. ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పాఠశాలకో ఇంగ్లీష్ మీడియం టీచర్ను ఏర్పాటు చేయాలి. ప్రాథమిక పాఠశాలల్లోనూ నర్సరీ తరగతులు బోధించాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేలా కృషి చేయాలి. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ...విద్యార్థులు, తల్లిదండ్రుల ఆదరాభిమానాలు చూరగొనేలా విధులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను నిలుపుకోవాలి.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు కొనసాగించడంపై ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ మొత్తం ప్రక్రియ కొనసాగడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, విద్యాశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు నర్సిరెడ్డి మాట్లాడారు. అవసరమైనప్పుడు సంఘం నాయకులు, యూఎస్పీఎస్సీ-జాక్టో నాయకులను తీసుకొని ఢిల్లీ తీసుకుని వెళ్లారు. ఎస్సీటీఈ అధికారులతో చర్చించారు. దీనివల్ల ఈ ప్రక్రియ ఆగకుండా ముందుకు సాగింది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం.



అమరుల త్యాగం వృథా కాదు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

అమరుల త్యాగం వృథా కాదని, వారి జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు గుర్రం సూరయ్య, సీపీఎం కొండాపురం గ్రామ శాఖ వ్యవస్థాపకులు గుర్రం వెంకటనారాయణ మూడవ వర్ధంతి సభ కొండాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు బొడ్డు కోటయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సభలో మాజీ జడ్పీటీసీ, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెరుమాళ్ళపల్లి మోహన్రావు పాల్గొని మాట్లాడుతూ గుర్రం సూరయ్య, గుర్రం వెంకటనారాయణలు కొండాపురం గ్రామంలో సీపీఎం అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. సూరయ్య వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళ కమాండర్గా పని చేసినటువంటి మహోన్నత వ్యక్తి అని, అతని కుమారుడు గుర్రం వెంకటనారాయణ సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా 15 సంవత్సరాల పాటు పనిచేస్తూ పోస్టల్ శాఖలో కార్మిక సంఘంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. కరోనా మహమ్మారి వెంకటనారాయణను బలిగొనడం కొండాపురం గ్రామంలో సీపీఎం ఉద్యమానికి, వారి కుటుంబానికి తీరని నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహిళలకు నెలకు 2500 రూపాయలు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన సంవత్సరానికి 12 వేల రూపాయల పథకాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో సీపీఎం సీనియర్ నాయకులు తమ్మినేని వీరభద్రయ్య, గ్రామ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు, వెంకటనారాయణ సతీమణి జయమ్మ, కుమారులు ఉపేందర్ రావు, గిరిప్రసాద్, కిషన్రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పంట కాల్వ పూడ్చిన వారిపై చర్యలు శూన్యం!

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండలంలోని బచ్చోడు గ్రామంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాలువను తానంచెర్ల కాలువను అనుసంధానం చేస్తూ కాలువను తవ్వారు. ఈ కాలువ బచ్చోడు గ్రామం నుండి హస్నాబాద్ మీదుగా బచ్చోడు తండా సమీపంలో కలుస్తుంది. కాగా ఈ కాలువను సుమారుగా వంద మీటర్లు దూరం వరకు కొందరు వ్యక్తులు పూడ్చి వేశారు. ఈ విషయాన్ని కొందరు స్థానిక రైతులు సంబంధిత అధికారులకు తెలిపారు. అయినా కూడా వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంట కాలువను తవ్విన భూముల రైతులకు అప్పటి ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించినప్పటికి కాలువను పూడ్చడం ఏంటా అని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ కాలువ ద్వారా కొందరు రైతుల పంట భూములకు దారి ఏర్పడిందని, కాలువను పూడ్చడం వల్ల దారి లేకుండా పోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటే మిగతా రైతులు కూడా కాలువను పూడ్చి ప్రమాదం ఉంది కనుక ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువ పూడ్చిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, లేనియెడల కలెక్టర్ను ఆశ్రయిస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.



రేపు పాలేరులో మెగా జాబ్మేళా

అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

నవతెలంగాణ-ఖమ్మం

ఈ నెల 28 పాలేరులో చేపట్టే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళాకు సంబంధించి రూపొందించిన పోస్టర్ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర యువజన సర్వీసులు, టిజి ఎస్ టిఇపి, హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూసుమంచి మండలం పాలేరులోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరీ బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ విభాగాల్లో ఏమీ చదువుకొనని వారు మొదలుకొని పీజీ అర్హతలు కలిగిన యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనచ్చుని ఆయన అన్నారు. ప్రాముఖ్యత జలిగిన 65 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 5000కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నా యని అదనపు కలెక్టర్ తెలిపారు. పూర్తి వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లు 88867 11991, 9642333668 లను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్రెడ్డి, జిల్లా విద్యాధికారి ఇ.సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ ఎస్.వినోద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలలో చతికల పడ్డ బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ఎర్రుపాలెం



ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ చతికల పడిందని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో రెండో రోజు రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పొన్నం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు బలపడుతున్నాయని అన్నారు. అధికార పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుత మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నాయకులను, కార్యకర్తలను సిద్ధపరిచేందుకు ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అనుసరించే రాజకీయ విధానాలను కార్యకర్తలకు వివరించడమే శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశమని అన్నారు. తొలుత మతం-మతోన్మాదం అనే అంశంపై ప్రముఖ విద్యావేత్త బోడభట్ల రవీందర్ క్లాసును బోధిస్తూ మత విశ్వాసాలకు సిపిఎం వ్యతిరేకం కాదని, అది వ్యక్తిగత వి షయమని ప్రతి ఒక్కరి మతస్తుల విశ్వాసాలను పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని అన్నారు. నిర్మాణం-కర్తవ్యాలు అనే అంశాన్ని మండల కార్యదర్శి దివ్వల వీరయ్య బోధిస్తూ కార్యకర్తలు పార్టీ నిర్మాణాన్ని అధ్యయనం చేయాలని నిర్మాణం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. అధ్యయనం లేకపోతే పెడ ధోరణలు పెరిగిపోతాయి అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్గా సిఐటియు మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, రామిశెట్టి సురేష్, షేక్ లాల, బేతి శ్రీనివాసరావు, దూదిగం బసవయ్య, చిత్తూరు కిషోర్, గవరరాజు రాములు, మోక్షనందం తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా టెన్నిస్ అసోసియేషన్

నవతెలంగాణ-పాల్వంచ



జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వీ పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ సభ్యులు బుధవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాల్వా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు కావలసిన టెన్నిస్ గ్రౌండ్ డెవలప్మెంట్ సంబంధించి తెలియజేయగా నా సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ కె.జక్రయ తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహనా సదస్సు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

నవతెలంగాణ-కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కోర్టుల భవన సముదాయంలో, జూలై 1 నుండి అమలు కానున్న క్రిమినల్ మేజర్ చట్టాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు అవగాహన కలిగించారు. కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ సురక్ష సంహిత, భారతీయ సాక్ష అధినీయం 2023 లపై పాత చట్టాలలో కొత్త చట్టాలలోనున్న తేడాలను సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశదీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు అవగాహన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో అనేకం నిర్వహిస్తామని బార్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు పాండురంగ విట్టల్ వందన సమర్పణ చేశారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడంలో..

పోలీసు శాఖ కృషి ప్రశంసనీయం

- కలెక్టర్ జితేష్ వీ పాటిల్
- గంజాయి రవాణాను అరికట్టడంలో మన జిల్లాదే కీలక పాత్ర
- ఎస్పీ రోహిత్ రాజు

నవతెలంగాణ-కొత్తగూడెం



మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా చేయడంలో జిల్లా పోలీసు శాఖ కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు కార్యక్రమంలో అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టామన్నారు. గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీసు శాఖ కృషి ప్రశంసనీయం : కలెక్టర్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లి,దండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపరిడెంట్ జానయ్య, జిల్లా సంక్షేమ అధికారి వి.విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-కొత్తగూడెం



కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావుల వేలంకు నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. బుధవారం సింగరేణి బొగ్గు బావుల వేలంను నిలిపివేయాలని, సింగరేణికే నేరుగా బొగ్గు బావులను కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం దగ్గర నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కేంద్ర ప్రభుత్వం నాలుగు బ్లాకులను ప్రయివేటు సంస్థలకు అప్పగించిందని, మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలం పాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమన్నారు. ఓ వైపున సింగరేణి ప్రయివేటుపరం చేయబోమని ప్రగల్బాలు పలుకుతూనే ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు సింగరేణి బొగ్గు బ్లాకులను అప్పగించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి బ్లాకులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముందని బాలరాజు ప్రశ్నించారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీనపడి మూతపడే పరిస్థితి ఏర్పడిందని, దీనికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన విమర్శించారు. ఒకవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మరోవైపు ప్రభుత్వాలకు ఆదాయం వనరుగా ఉన్న సింగరేణి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం అంటే భవిష్యత్తు నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా ప్రభుత్వ రంగ ఖజానాను కొల్లగొట్టి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం కోల్ మైన్స్ చట్టాన్ని మినరల్స్ అండ్ మైనింగ్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ చట్టాలకు సవరణలు చేసిందనీ, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా ఉండడం కోసమే ప్రభుత్వం ఈ మార్పును చేసింది. వేలం పాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు సింగరేణి కట్టబెట్టలని ప్రయత్నిస్తున్నది దీని వలన తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. నేరుగా సింగరేణి సంస్థ కూడా వేలం పాటలో పాల్గొనాలని సలహాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరించే విధానాలను వెనుక్కు తీసుకోవాలని నేరుగా బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నాయకులు ఎన్ఎస్. రాజు, ప్రశాంత్, సతీష్, సలీం, బాలకృష్ణ, రుహీన, చంటి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల మిగులు పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ.రాజు

నవతెలంగాణ-కొత్తగూడెం



పదోన్నతుల మిగులు పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ. రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ కొత్తగూడెంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టులలో ప్రమోషన్ పొంది ఉన్నారు. కానీ వారు కేవలం ఒక సబ్జెక్టులో చేరుట వలన మిగిలిన సబ్జెక్టులను ఎంపిక చేసుకున్న పాఠశాలలకు ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని తెలిపారు. ఉదాహరణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు మాథ్స్‌లో 9 మంది, ఫిజికల్ సైన్స్‌లో 8 మంది, బయోలాజికల్ సైన్స్‌లో 12 మంది, ఇంగ్లీషులో ఐదుగురు, సోషల్ స్టడీస్ లో 23 మంది, పిఎస్‌హెచ్ఎంలో 20 జిల్లా వ్యాప్తంగా దాదాపు 77 మంది జాయిన్ కాలేదని అన్నారు. దీనివల్ల సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. అందువలన పదోన్నతులలో ఉపాధ్యాయులు జాయిన్ కాకుండా మిగిలిన పోస్టులకు తక్షణమే కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ జాబితాలలో తదుపరి ఉన్న ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు రెండు మూడు సబ్జెక్టులలో పదోన్నతులకు ఎంపికై ఉన్నారు కావున మిగిలిపోయిన ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. కిషోర్ సింగ్, ఎన్. కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వి. వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు, (ఎస్. వి.) జిల్లా కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు లబ్దిదారుల అకౌంట్‌లో వేయాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు లబ్దిదారులకు వెంటనే వారి అకౌంట్‌లో వేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిదవ వార్డు మనుభోతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు నెలలుగా వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ పింఛన్లు లబ్దిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆసరా పింఛన్లు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పింఛన్లను రూ.4 వేలకు పెంచి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ .లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ, సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులు చేపట్టడం అభినందనీయం

- సీపీఐ(ఎం) మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న

నవతెలంగాణ-పినపాక



రహదారి విస్తరణ పనులు చేపట్టడం అభినందనీయమని సీపీఐ(ఎం) మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అన్నారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వరకు నిర్మాణాలు రావడంతో గతంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే వారిని అనేకమార్లు పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆక్రమిత రహదారి విస్తరణ పనులు నిర్వహించడం అభినందనీయమని ఎంపీవోను కొనియాడారు. గత మూడు రోజులుగా డీఎల్పీఓ సుధీర్ కుమార్ దగ్గర ఉండి పనులను పరివేక్షిస్తున్నారు. ఎంపీఓ పినపాక మండలానికి వచ్చి సంవత్సర కాలంలోనే అనేక సమస్యలను పరిష్కరించారని ప్రజలు డీఎల్పీఓకు తెలియజేశారు. గ్రామపంచాయతీలో సమస్యలు తెలపగానే ఆ ప్రాంతంలోని సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి చాలావరకు పరిష్కార మార్గం చూపారన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారి ఆక్రమిత విస్తరణ పనులను స్వాగతిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీలో నీరు ఆగిపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఆవేదన గమనించిన ఎంపీఓ స్వయంగా రంగంలోకి దిగి మూడు రోజులుగా రోడ్లపైనే పంచాయతీ కార్మికుడిలా పనిచేయడం గొప్ప విషయం అన్నారు.



చింత స్వరాజ్‌రావు మరణం బాధాకరం

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

నవతెలంగాణ-జూలూరుపాడు

సీపీఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత స్వరాజ్యరావు మృతి బాధాకరమని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. బుధవారం వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు నిర్వహించారని, వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు. సిపిఐ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్‌కే.సాబీర్ పాషా మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు ఎర్రజెండాతోనే పయనం కొనసాగించారని అనేక ఇబ్బందులు వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలలోనే ప్రజల పక్షానే ఉన్నారని పార్టీ సిద్ధాంతాల పట్ల నిజాయితీ గల రాజకీయాలు నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ వైరాడివిజన్ కార్యదర్శి ఎర్ర బాబు, సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర కుమార్, నరాటి ప్రసాద్, రావులపల్లి రవికుమార్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, చారుగుండ్ల నాగయ్య, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, షేక్ నాగుల్ మీరా, తదితరులు ఉన్నారు.



పంట రుణాలు సత్వరమే అందించాలి

- విత్తనాలు ఎరువులు, కొరత లేకుండా చూడాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-చర్ల

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృశ్య రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఈవో జిలానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒకపక్క వర్షాభావ పరిస్థితులు నిండుగా కనపడుతున్న క్రమంలో విత్తనాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో సంబంధిత అధికారులు మీనా మీసాలు లెక్కించకుండా సాగు బడికి కావాల్సిన అన్ని సదుపాయాలను రైతులకు కలిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. రైతుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు విక్రయించకుండా ఎరువుల దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులు కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ, రైతులు శ్యామల వెంకటేశ్వర్లు, కారం ముత్తయ్య, గంగరాజు, ఈసంపల్లి రమేష్, ఈసంపల్లి గోపమ్మ ఈసంపల్లి భద్ర కేలి, జల్లారపు నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రగతికి ప్రతి ఉద్యోగి తోడ్పడాలి

- విద్యుత్, ఇంధనాన్ని పొదుపు చేయాలి : జీఎం

నవతెలంగాణ-ఇల్లందు

ప్రతి ఉద్యోగి విద్యుత్, ఇందనాన్ని పొదుపు (ఎనర్జీ కన్జర్వేషన్) చేయుటకు కొన్ని ముఖ్యమైన సూచనలు పాటించాలని, తద్వారా వారు విద్యుత్, ఇంధనాన్ని పొదుపు చేయవచ్చని, సింగరేణి ప్రగతికి ప్రతి ఉద్యోగి తోడ్పడాలని జీఎం జాన్ ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు గాలి వెలుతురు మన ఇంటిలోకి వచ్చే విధముగా ఉదయం వేళల్లో ఇంటి కిటికీలు తెరుచివుంచుట, ఎల్ఈడి ట్యూబులు, ఎల్ఈడి బల్బులను వాడుట, ఎర్ర బల్బులు, ఇమ్మెర్సన్ వాటర్ హీటర్లు, మోటర్లు మొదలగు వాటి వాడకం పూర్తిగా నిషేధించుట, అవసరం లేని చోట్ల లైట్లు, ఫ్యానులు, టెలివిజన్ మొదలగు వాటిని పూర్తిగా ఆపివేయుట, అలంకరణ దీపాలు సాధ్యమైనంతవరకు తగ్గించుట, ఇళ్లలో 4 స్టార్ లేదా 5 స్టార్ రేటింగ్ ఉండే గృహోపకరణములను ఉపయోగించాలని పేర్కొన్నారు. విద్యుత్ తో పనిచేసే ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, మిక్సీ మొదలగు వానికి మూడు పిన్నులుండే ప్లగ్, సాకెట్లను వాడుతూ ఎర్త్వైర్ సరిగా అమర్చుకోవాలని, విద్యుత్ సరఫరాలో లోపం వచ్చినప్పుడు ఎలక్ట్రీషియన్ మాత్రమే రిపేరు చేయవలెనని, ఇంటిలో కంపెనీ అమర్చిన వైరింగ్ మార్పులు, చేర్పులు చేయరాదని, విద్యుత్తో ఆటలాడుట మన ప్రాణానికే ప్రమాదం మని సింగరేణి ప్రగతికి ప్రతి ఉద్యోగి తోడ్పడలని సూచించారు.

ఖరీఫ్ పంటలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ములకలపల్లి

వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి పంటల సాగుపై బుధవారం రైతులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి మాట్లాడుతూ పత్తి వరి విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో గుర్తింపు పొందిన విత్తన సంస్థల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం రాజుపేట శివారులోని రైతు చిలకపాటి జై చందర్‌రావు పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న తేనెటీగల పెంపకాన్ని మహిళా రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ నిర్మల, ములకలపల్లి ఏఈఓ, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గోపి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణానికి చెందిన మాలమహానాడు జిల్లానాయకులు కాపుల గోపి ఇటీవల మృతి చెందారు. బుధవారం గోపి దశదిన కార్యక్రమానికి చేతన మీసేవ ఆధ్వరంలో 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. స్థానిక ఎంపీ కాలనీలోని కాపుల గోపి స్వగృహానికి వెళ్లి 50 కేజీల బియ్యాన్ని మథర్ తెరిస్సా వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి చేతులమీదుగా వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, కొప్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ హాస్పిటల్

- ఐద్వా సర్వేలో వెల్లడి

నవతెలంగాణ-పాల్వంచ



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల వలయంలో చిక్కుకుందని ఐద్వా పాల్వంచ పట్టణ కార్యదర్శి వీ. సత్యవాణి అన్నారు. ఐద్వా పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పటల్ సర్వే రెండురోజులు పాటు నిర్వహించారు. ఈ సర్వేలో అక్కడ ఉన్న పేషెంట్స్ నుండి వచ్చిన సమస్యలు రోజూ బెడ్ సీడ్స్ లేవని కొన్నింటికి వున్నా కొన్ని రోజులైనా మార్చడం లేదని, బాత్రూం సరిగా క్లిన్ చేయడం లేదని చెప్పడం జరిగింది. స్టాఫ్ నర్సుల స్పందన సరిగా లేదు ఒక వ్యక్తి కళ్ళు తిరిగి పడిపోతే మేము కాదు చూసేది కిందకు వెళ్లి ఓపీ రాయించి చూపించండి అన్నారు. కానీ వీల్ చైర్ తెప్పించి పంపడం చేయకుండా మా కేమి సంబంధం లేనట్టు వ్యవహరించిన తీరుపై ఐద్వా సీరియస్ అయ్యింది. ఈ విషయాన్ని హాస్పిటల్ సూపరండెంట్ ముక్కంటేశ్వర్‌రావ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. వారు స్పందించి మళ్ళీ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చిన రోగుల పట్ల స్టాఫ్ సరైన పద్ధతిలో సహృదయంతో ఉండాలని, ఇవే కాక ఇంకా పలు సమస్యలు నెలకొని ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కాంతి, పట్టణ కమిటీ సభ్యులు మాదవి, గౌసియా, ఇందిరా పాల్గొన్నారు.

కమీషన్ల కోసం కాదు.. ప్రజలు కోసం పనిచేయాలి

- ఏజెన్సీలో గిరిజనుల పక్షమే వహించాలి
- ఆరు నెలల్లోనే అధికార పార్టీపై ఇంత అసంతృప్తి ఏమిటి?
- విలేకర్లు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-అశ్వారావుపేట



ప్రభుత్వం ఏ పార్టీ ఏర్పాటు చేసినా ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పురోభివృద్ధి కోసమే పనిచేయాలని కానీ అభివృద్ధి పథకాలు పేరుతో కమీషన్‌లు కోసం పని చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను విస్మరిస్తుందని ఆరోపించారు. కేవలం ఆరు నెలల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్థానిక ఓ లాడ్జి ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలకే అధిక ప్రాధాన్యత నిచ్చిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని, కేసీఆర్ ప్రభుత్వంతో బేరీజు వేసుకుంటున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని, ఆనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకుంది అని,ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసమే పని ప్రజా నాయకుడిగా గుర్తింపు ఉంటుందని సూచించారు. అలా కాకుండా కమీషన్ల కోసం పని చేస్తే కాల గర్భంలో కలిసి పోతారని విమర్శించారు. ప్రజా పాలకుడు, మాజీ సీఎం కేసీఆర్ పార్టీని ఓడించిన ఓటర్లు ఇప్పుడు బాధపడుతున్నారని తెలిపారు. గిరిజన నియోజకవర్గమైన అశ్వారావుపేట అభివృద్ధికి అడిగిన వెంటనే కేసీఆర్ సొంత నియోజకవర్గంగా భావించి నిధులు విడుదల చేశారని, ఆయన తోడ్పాటుతోనే కేవలం రెండేళ్ళలో రూ.800 కోట్లకుపైగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం నియోజకవర్గానికి మంజూరు చేసిన అభివృద్ధి పనులను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేను ఆయన డిమాండ్ చేశారు. మా ప్రభుత్వంలో మంజూరు కాలేదని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ మోసపూరితమైన వాగ్దానాలు తోనే మార్పు చూడాలనే ఉద్దేశ్యంతోనే ప్రజలు ఆ పార్టీని గెలిపించారని, కానీ బీఆర్ఎస్ ప్రజల్లో ఎటువంటి వ్యతిరేకత లేదని అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని పార్టీ క్యాడర్, ప్రజలను కోరారు. తెలంగాణకు కేసీఆర్‌తోనే భవిష్యత్ అని, ఆయన ఖచ్చితంగా మళ్ళీ సీఎం అవుతారని ఆకాంక్షించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ జేకేవీ రమణారావు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు తాడేపల్లి రవి, కాసాని చంద్ర మోహన్, హుస్సేన్, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

వారాంతపు సంతను ఏర్పాటు చేయండి

- కూరగాయల అంగడిలో సరికొత్త సందడి

నవతెలంగాణ-చంద్రుగొండ



ఎప్పుడు బోసిపోయి కనిపించే మండల కేంద్రంలోని రావిచెట్టు సెంటర్ ప్రస్తుతం జనాల రద్దీతో నిత్యం కలకలాడుతుంది. ఇటీవల కొత్తగా ఏర్పడిన మాంసం దుకాణాలకు తోడు కొంతమంది రైతులు తాము పండించే ఆకు కూరలు, కూరగాయలతో పాటుగా మరి కొన్ని కూరగాయలను మార్కెట్ నుండి తెచ్చుకొని అమ్ముకుంటు జీవనోపాధి పొందుతున్నారు. దింతో రావిచెట్టు సెంటర్ వారానికి ఒకసారి ఏర్పాటయ్యే సంత వాతావరణాన్ని నిత్యం తలపిస్తుంది. ఇక ఆదివారం వచ్చిందంటే ఉదయాన్నే మాంసం ప్రియులు తమకిష్టమైన కోడి, మేక, మాంసాలను కొనుకునేందుకు ఎగపడుతుంటారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రకరకాల చేపలను రుచి చూసేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఒకప్పుడు ఇక్కడి ఖాళీ స్థలంలో అప్పటి పంచాయతీ పాలకులు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునేందుకు వీలుగా రైతు బజార్ కోసం గదుల నిర్మాణం జరిగిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అది కాస్త కార్యరూపం దాల్చక పోవడంతో ప్రస్తుతం ఆ లోటు అనూహ్యంగా ఏర్పాటైన అంగడి ద్వారా తీరుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనేకమంది పేద రైతులకు, వీధి వ్యాపారులకు జీవన ఉపాధి పొందుతున్నారు. వారితోపాటు అడవి ప్రాంతాలకే అంకితమైన గుత్తి కోయ మహిళలు సైతం అడవి చింత చెట్ల నుండి సేకరించిన చింతచిగురును అమ్ముకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. పాలకులు ఈ ప్రాంతంపై దృష్టి సారించి వ్యాపారులను ప్రోత్సహిస్తే చక్కటి వ్యాపార కేంద్రంగా మారే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. అనుకోకుండా ఏర్పడిన చిరు వ్యాపారుల సందడి అందరిని ఆకట్టుకుంటుంది.

నవతెలంగాణ
20
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

సింగరేణిని కార్పొరేట్లకు అప్పజెపొద్దు

● ఐద్వా టౌన్ కార్యదర్శి సందకూరి లక్ష్మి

నవతెలంగాణ-కొత్తగూడెం



సింగరేణిని సంస్థను కార్పొరేట్లకు అప్పజెప్ప వద్దని ఐద్వా టౌన్ కార్యదర్శి సందకూరి లక్ష్మీ అన్నారు. గురువారం ఐద్వా కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణిని కార్పొరేట్లకు అప్పజెప్పవద్దని, బొగ్గు బ్లాకులను వేలం వెయ్యద్దని మహిళలు భారీ ఎత్తున ఫ్లకార్డలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టౌన్ కార్యదర్శి సందకూరి లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు బావులను కార్పొరేట్లకు అప్పజెప్పాలని, వేలం వేయాలని వేగవంతంగా పనులు ముమ్మరం చేస్తుందని విమర్శించారు. దీనిని ఐద్వా కొత్తగూడెం పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదే జరిగితే పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని నిత్యవసర సరుకులు ధరలు, కరెంటు ధరలు, పెరుగుతాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండవని వాపోయారు. అందువలన వేలం వేయవద్దని, సింగరేణి ప్రైవేట్ పరం చేయొద్దని, లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు శ్యామల, రమ, నాగదుర్గ, రమ, కోటమ్మ, భారతమ్మ, సునీత, నాగమణి, రత్తమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అమెరికన్ కెమికల్ సొసైటీ మెంబర్‌గా పెంకే విజయ్‌బాబు

నవతెలంగాణ-దమ్మపేట



2024-25కి సంబంధించి అమెరికన్ కెమికల్ సొసైటీ మెంబర్‌గా దమ్మపేట మండలానికి చెందిన డాక్టర్ పెంకే విజయ్‌బాబు నియమితులయ్యారు. మండల పరిధిలోని నాగుపల్లి గ్రామానికి చెందిన విజయ్‌బాబు ఉన్నత చదువులు చదివి విదేశాల్లో స్థిరపబడ్డారు. రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి (2016)లో అవార్డు అందుకున్న ఆయన ఇజ్రాయిల్ దేశంలో పోస్ట్ డాక్టొరల్ ఫెలో(పిడిఎఫ్)గా 2016-2018లో పనిచేసి తిరిగి ఇండియా వచ్చి వివిధ మల్టి నేషనల్ ఫార్మా కంపెనీస్‌లో పనిచేశారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా 2023లో లండన్ నుండి ప్రెస్టిజిఎస్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్‌గా సెలెక్ట్ అయ్యారు. యుఎస్ఎ ద్వారా వచ్చిన ఈ మెంబర్ షిప్ విజయ్ యొక్క రీసర్చ్ కరీర్స్‌కి ఎంతగానో ఉపయోగ పడుతుందని మండల వాసులు పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎడవల్లి కృష్ణ

● పలు సమస్యలపై వినతి

నవతెలంగాణ-పాల్వంచ

జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌ను రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి, గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444,817,999,727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యేయో అదేవిధంగా చేయాలని కోరారు. మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని,పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని మేమరడం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ మున్నూరుకాపు అధ్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి,పాల్వంచ పట్టణ,మండల ఓబీసీ అధ్యక్షులు బి.ఎస్ చారి,కట్ట సోమయ్య,సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జెలీల్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కలివేరులో రోడ్డుప్రమాదం

● నడిచి వెళ్తున్న వృద్ధురాలిని ఢీకొన్న టాటా మ్యాజిక్

నవతెలంగాణ-చర్ల



మండల పరిధిలోని కలివేరు గ్రామ సమీప తోగుల వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాలినడకన వెళ్తున్న మేడువాయి కాలనీకి చెందిన



వృద్ధురాలు గద్దల లక్ష్మికి తీవ్ర గాయాల కావడంతో ఎ ా ట ా ఎ ా ట ి న సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి 108 ద్వారా తరలించారు. కాగా తలకి తీవ్ర గాయాలు అవడంతో ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే బస్టాండ్ సెంటర్‌లో నాలుగు కూడాలలో వాహనాలు నిలిపి ఉండడం వలన ద్విచక్ర వాహనదారునిని తప్పించబోయి కారును ట్రాక్టర్ ఢీ కొట్టింది. అంతేకాకుండా ఎమ్ఐ రిపోర్టర్ మున్నాకు తీవ్ర గాయాలయ్యాయి. నాలుగు కూడాలలో వాహనాలు ఉండడం బస్టాండ్ సెంటర్ ప్రమాదాలకు నిలయంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి బస్టాండ్ సెంటర్లో జరిగే ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలు నిలిపి ఇష్టానికి ప్రవర్తిస్తున్న వాహనదారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కల్కి సినిమా టికెట్స్ దోపిడీ అరికట్టాలి

● ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహణ
● అధికారులు చర్యలు తీసుకోవాలి
● టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.అజీమ్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలంలో ఈ నెల 27న రిలీజ్ అవ్వబోతున్న కల్కి సినిమాకు ఎప్పుడు లేని విధంగా హైదరాబాదులో ఐమాక్స్ థియేటర్లో రేటు కన్నా ఎక్కువగా రూ.375లు ఒక షోకు తీసుకుంటున్నారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే. అజీమ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమానులు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచారు. సామాన్య మానవుడు అభిమాన హీరో సినిమా చూడాలంటే రూ.375లు అంటే అసలు చాలామందికి సాధ్య పడదు తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జీవోలో 75 రూపాయలు పెంచమని ఉంది కానీ నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ యజమానులు 375 రూపాయలు పెంచడం జరిగింది. అదే కాకుండా ఆన్‌లైన్‌లో పెడుతున్నారు. దీంతో అదనంగా రూ.30లు చెల్లించాల్సి వస్తోంది. థియేటర్లు చూస్తే అంతంత మాత్రమే. పేరుకు మాత్రమే ఏసిగా, ఏసీ హాళ్లు.కనీసం గాలి కూడా రాని పరిస్థితి. ఘోరమైన సీట్లు ఏర్పాటు. సీట్ మీద కూర్చుంటే చేతులకు, కాళ్ళకి దెబ్బలు తలిగే పరిస్థితి. టాయిలెట్లు అధ్వాన్నంగా ఉన్నాయి. భద్రాచలంలో ఆన్‌లైన్‌లో టికెట్స్ విక్రయం వ్యవస్థను తీసేయాలి. టికెట్లు బుకింగ్‌లోనే అమ్మాలి. ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు టికెట్లు అమ్మాలి. అధికారులు భద్రాచలం సినిమాహాల్స్‌ను తనిఖీ చేయాలి. తగు విచారణ చేపట్టాలి. అభిమానులకు జరుగుతున్న అన్యాయంను అరికట్టాలి అని ఆయన కోరారు.

మాదకద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామములో గల సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, కలిగేనష్టాలు అనే అంశంపై విద్యార్థుల అవగాహన కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుండి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు

● జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం

పాల్వంచ పట్టణంలో గురువారం నుండి మూడు రోజుల పాటు సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. కిన్నెరసాని రోడ్డులో గల వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో క్లాసులు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. మొదటి రోజు ఉదయం "గతి తార్కిక భౌతిక వాదం" క్లాస్ ఆంధ్రప్రదేశ్ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వరరావు బోధిస్తారని, మధ్యాహ్నం "భారత సమాజ పరిణామ క్రమం" క్లాసును సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనందచారి బోధిస్తారని ఆయన తెలియజేశారు. మూడు రోజులపాటు పాల్వంచ పట్టణంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

భద్రాచలం రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

● కరకట్ట ఎత్తు పెంచి పటిష్ట పరచాలి
● ముంపు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి
● సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భద్రాచలంరూరల్



గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) బృందం కరకట్ట పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభం అయ్యింది అంటే గోదావరి వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వానికి అధికారులకు పరిపాటే అయినప్పటికీ రేపు కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు పర్యటన సందర్భంగా గోదావరి వరదల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రకటన చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్ట పొడిగింపు నిధులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడాన్ని అభినందిస్తూనే నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాత కరకట్టను ఎత్తు పెంచి దాన్ని పొడిగించాలని పూర్తిస్థాయిలో రివిట్మెంట్ చేసి కరకట్టను పటిష్ట పరచాలన్నారు. ప్రతి సంవత్సరం కరకట్ట స్లూ ఈజ్ లు లీక్ కావడంతో పట్టణంలోకి గోదావరి నీరు రావటం తో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని మరోపక్క పట్టణంలోని డ్రైనేజీ నీటితో కొన్ని ప్రాంతాలు ముంపు గురవుతున్నాయని ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు స్లూ ఈజ్ లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి స్లూ ఈజ్ ల వద్ద భారీ మోటార్లను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని కోరారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా అంచనా వేయాలని కరకట్ట పొడిగించేందుకు ఆంధ్ర భూభాగం సంబంధించిన సమస్య పరిష్కారానికి ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అన్ని అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే గోదావరి వరద సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రజల ముందు ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి. నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై. వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

● ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

నవతెలంగాణ-దమ్మపేట



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం దమ్మపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల వాడకం, రావాణాల నిషేదంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఫ్లకార్డులతో ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను, వారి కుటుంబాలను చిన్నా భిన్నం చేసుకుంటున్నారన్నారు. అందువలన మారకద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలు, మద్యపానానికి దూరంగా ఉండాలని తద్వారా మన కుటుంబంతో పాటు సమాజం బాగుంటుందని తెలిపారు. అనంతరం సిఐ జితేందర్ మాట్లాడుతూ గంజాయి సేవించిన లేదా రవాణా చేసినా కఠినమైన శిక్షలు ఉంటాయని కావున వాటి జోలికి పోకుండా క్రమశిక్షణగా జీవించాలని అన్నారు. ఈ కార్యమంలో ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి, ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట : సత్సమాజాన్ని రూపొందించడం మే ప్రభుత్వం లక్ష్యం అని అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పడిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆద్వర్యంలో సీఐ జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో నిర్వహించి ర్యాలీకి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్,నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, ప్రమోద్ తో పాటు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నేరం

● ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి

నవతెలంగాణ-ఇల్లందు



సమాజంలో గుట్టు చప్పుడు కాకుండా మత్తు పదార్థాల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది.. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నేరమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సమితి చైర్మెన్ దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. వాటి వలన కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ పునస్కరించుకొని బుధవారం స్థానిక ఇల్లందు ఎస్టీ గిరిజనుల ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి మరియు అక్రమ రవాణా విద్యార్థినులకు తెలిసిన వ్యక్తుల ద్వారాగాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందన్నారు. అందుకే విద్యార్థినులు మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని అందులో ఏమి వస్తువులు ఉన్నాయేనని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ఎస్ఐ సందీప్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ, బోధన, బోధనేతర, కోర్టు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులను విజయం వైపు నడిపించిన వ్యక్తి పీడీ రాంబాబు

● సన్మాన సభలో ఎంఈఓ శ్రీనివాస్

నవతెలంగాణ-ఇల్లందు



మండలంలోని చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేసి క్రీడల్లో విద్యార్థులను విజయం వైపు నడిపించిన ఏ.రాంబాబు సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని ఎంఈఓ పిల్లి శ్రీనివాస్ అన్నారు. పీఈటీగా పనిచేస్తూ పీడీగా ప్రమోషన్‌పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఎంఈఓ, పాఠశాల అధ్యాపక వర్గం కె. అంజయ్య, కేఆర్కే కుమారి, కల్పన, స్వరూప రాణి, దుప్ సింగ్, సరోజ, సైదులు, రఘు, శరత్ బాబులు పూలమాలలు వేసి, శాలువా కప్పి బొకే ఇచ్చి స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరించారు. వివిధ రకాల క్రీడల్లో తర్ఫీదు ఇచ్చి మండల జిల్లా స్థాయిలో పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. పాఠశాల నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేశారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తెలుగు పండిట్ ఎల్పి నుండి స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయురాలు పద్మను ఎంఈఓ, అధ్యాపక వర్గం ఘనంగా సన్మానించింది. విద్యార్థులకు తెలుగు బోధనలో చేసిన కృషిని కొనియాడారు.

ఎమ్మెల్యే పాయంకు సీపీఐ(ఎం) మండల కమిటీ పరామర్శ

నవతెలంగాణ-బూర్గంపాడు



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సీపీఐ(ఎం) మండల కమిటీ బుధవారం పరామర్శించింది. పినపాక శాసనస భ్యులు పాయం వెంకటేశ్వర్లు తల్లి పాయం రాములమ్మ ఈనెల 17న అనారోగ్యంతో మరణించారు వారికి శ్రద్ధాంజలి తెలిపారు. సీపీఐ(ఎం) బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు వెళ్లి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. బూర్గంపాడు పంచా యతీలో మూడు రోజుల నుండి మంచినీరు సమస్య తీవ్రంగా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లాం వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యు రాలు పాపినేని సరోజన, ఎస్‌కే. అబిదా తదితరులు పాల్గొన్నారు.

చదువులమ్మ ఒడి కొత్తగూడెం జిల్లా

● అందుబాటులో కేజీ నుండి పీజీ విద్య ఇంజనీరింగ్ మెడికల్ కళాశాల
● అన్ని కోర్సులకు అవకాశం
● కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ నగరంలోని విద్యాసంస్థలతో పోటీ

నవతెలంగాణ-పాల్వంచ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చదువులమ్మ ఒడిగ విరజిల్లుతుంది. కేజీ నుంచి పీజీ విద్య వరకు ఇంజనీరింగ్ మెడికల్ కళాశాల అన్ని తరగతుల ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. గతంలో మంచి విద్య కోసం పిల్లలను విజయవాడ హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి ముఖ్య పట్టణాలకు పంపేవారు గుణాత్మకమైన విద్యా బోధనలో స్థానిక కళాశాలలో గట్టిపట్టు సాధించాయి. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి ర్యాంకులు కూడా కొత్తగూడెం జిల్లా ప్రాంతానికి వస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతంగా ఎదిగిన పట్టణం కొత్తగూడెం, పాల్వంచతో ఇతర ప్రాంతాల నుండి విద్యార్థులు పట్టణానికి వస్తున్నారు. మంచి ఉన్నత విద్యను అభ్యసించి పట్టభద్రులుగా కన్నవారి కలల నిజం చేస్తున్నారు. నేడు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు తమ పిల్లలను పంపించే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. తమ పిల్లలు తమ కళ్ళముందే ఉండి చదువుకుంటున్నారని తృప్తి తల్లిదండ్రులలో వెల్లులిస్తుంది. పదవ తరగతి మొదలు ఇంటర్ డిగ్రీ పీజీల్లో కూడా రాష్ట్ర స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు సొంతం చేసుకుంటున్నారు. ఇక్కడ విద్యాసంస్థల పేర్లు రాష్ట్ర స్థాయిలో మారుమోగుతున్నాయి. దీంతో ఇతర ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు మంచివిద్య కోసం ఈ జిల్లాకు వస్తున్నారు. అన్ని పోస్టులకు అవకాశం ఒకప్పుడు 10వ తరగతి, ఇంటర్ వరకు మాత్రమే కొత్తగూడెంలో తమ పిల్లలను చదివించేవారు. పై చదువులు అందుబాటులో లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం అన్ని కోర్సులు ఇక్కడే లభ్యమవుతున్నాయి. డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంబీఏ, ఇంజనీరింగ్, పీఈడీ నర్సింగ్ ఫార్మసీ మెడికల్ కళాశాలు ఈ జిల్లాలో ఏర్పాటు కావడంతో స్థానికంగా విద్యా అభ్యసిస్తున్నారు.ఉపాధి కోసం పోటీ పరీక్షల్లో రాణించేందుకు కోచింగ్ సెంటర్స్ వారు మంచి ప్రయత్నాలు చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను శిక్షణకు తయారు చేస్తూ మంచి విజయాలు నమోదు చేసుకుంటున్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

నవతెలంగాణ-పినపాక

తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు ఈనెల 26 నుంచి సెలక్షన్ నిర్వహిస్తున్నామని ఎంఈఓ వీరస్వామి తెలియజేశారు. బుధవారం మండలంలో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను సెలక్షన్ చేస్తారని తెలిపారు. ఈనెల 26 తేదీ పినపాక, 27 న అశ్వాపురం మణుగూరు మండలాల్లో సెలక్షన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్న అరుణాచలంలో శ్రీ వాల్మీకి వేద(స్మార్త) సంస్కృత ఉచిత పాఠశాల ప్రారంభం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని నరసాపురం గ్రామంలో గల ద్వాదశ జ్యోతిర్లింగం(చిన్న అరుణాచలేశ్వర స్వామి) వారి ఆలయంలో జులై 17 నుంచి శ్రీ వాల్మీకి వేద(స్మార్త) ఉచిత సంస్కృత పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి బుధవారం తెలిపారు . ఈ పాఠశాలలో అడ్మిషన్ పొందిన వారికి ఉచితంగా వేద (స్మార్త) విద్య, ఉచిత వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఆధునిక విద్య వేద విద్యను నేర్చుకునే అవకాశం పురోహిత బ్రహ్మ పండిత మార్గ సహమాచర్య బ్రహ్మశ్రీ వడకంఢ వెంకటాచార్య గురుకల్ గురువుగారి శిష్యుడు శ్రీ నూతనచార్యులు గురువు ఆధ్వర్యంలో వేద విద్యను అందించనున్నట్టు తెలిపారు. అడ్మిషన్ పొందాలనుకునే వారు 9908229103 అనే ఫోన్ నెంబర్ ద్వారా జూలై 11వ తేదీ లోపు పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

చింత స్వరాజ్‌రావుకి సంతాపం

నవతెలంగాణ-జూలూరుపాడు

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత స్వరాజ్ రావు మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు బుధవారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. వారి మరణం బాధాకరమని వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని లకావత్ గిరిబాబు గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధితులకు సెల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలో గత కొన్ని నెలల క్రితం సెల్ ఫోన్ పోయిందని కొందరు బాధితులు టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వాటిని పోలీసులు గుర్తించి తిరిగి బాధితులకు బుధవారం అందజేసినట్లు ఎస్ఐ సైదారహూప్ తెలిపారు. టేకులపల్లి మండలంలోని లచ్చ తండాకు చెందిన బానోత్ బమ్మ 2023మే నెలలో, టేకులపల్లికి చెందిన జాటోత్ హరి 2023 ఫిబ్రవరిలో, తూరుపుగూడెంకు చెందిన మడి జ్యోతి 2 నెలల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను ఎస్ఐ ఆధ్వర్యంలో సిఇఐఆర్ యాప్ ట్రేస్ చేసి ఫోన్ యజమానులకు అందజేసినట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

● కుటుంబ సభ్యులు ఆరోగ్య కేంద్రంలో ఆందోళన

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



ప్రయివేట్ ఎలక్ట్రీషన్ నిర్లక్ష్యానికి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోయ కట్టుగూడెం గ్రామంలో పంచాయితీ మోటార్ రిపేర్ రావడంతో పంచాయితీ కార్యదర్శి ఓ ప్రైవేట్ ఎలక్ట్రీషన్‌కి రిపేర్ చేయమని చెప్పగా మద్దుకూరు గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషన్ పోట్రు రమేష్ కట్టుగూడెం గ్రామానికి చెందిన ఏరదేశి భద్రయ్య(22) సహాయం నిమిత్తం తీసుకుపోయి మండల విద్యుత్‌శాఖ అధికారులు ఎల్‌సీ అనుమతి లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర రమేష్ దగ్గర నిలబడి బద్రయ్యను కారెంట్ తెగనుపైకి విసరమనడంతోపైన ఉన్న కరెంట్ తీగలకు చేతిలో వున్న తీగలు తగలడంతో భద్రయ్య అక్కడక్కడే మృతి చెందాడు అని తెలియజేశారు. మృతికి ప్రయివేట్ ఎలక్ట్రీషన్ రమేష్ కారణమని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మృతదేహాన్ని పెట్టి బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతుడు కుటుంబ సభ్యులకు సర్ది చెప్పి న్యాయం జరిగేలా చేస్తామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

కేంద్రం బొగ్గు మంత్రి వేలం పాటల ప్రక్రియ ప్రారంభించటం సరికాదు

ర్యాలీ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నబి

నవతెలంగాణ-ఇల్లందు

కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా అయిన కిషన్ రెడ్డి స్థానిక తెలంగాణ వారైనప్పటికిని తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను వేలంపాటకు హైదరాబాద్ ను వేదిక చేసుకుని వేలం వేసే ప్రక్రియను ప్రారంభించడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నబి అన్నారు. పట్టణంలోని జగదాంబ సెంటర్లో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దూకుడు పెంచి నేషనల్ మానిటైజేషన్ పేరు తో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్రం ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కాంతమ్మ అబ్బాస్ జనార్దన రాజు, రాజమౌళి నాగరాజు మహిమూద్ సర్వన్ కుమార్ ,హుస్సేన్ రాజు, సత్యనారాయణ కోరి వెంకన్న పాష రాందాస్,భద్రు,కోటేశ్వరరావు,వెంకన్న, నల్లి నర్సయ్య పాల్గొన్నారు.

బోల్లం సాయికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన రక్త దాత బోల్లం సాయికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చిన్న ఉద్యోగం చేస్తున్న సాయి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెన్నుపూసకు పెద్ద గాయం కావడంతోపాటు ఎడమ కాలు విరిగింది. వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. సహాయం కోసం మార్పు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా బుధవారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత హైదరాబాదులోని హాస్పిటల్ కు వెళ్లి సాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రక్తదానం శిబిరాల్లో బోల్లం సాయి సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడంతోపాటు తన స్నేహితుల ద్వారా కూడా రక్తదానం చేయించేవాడని తెలిపారు. సాయి తల్లి సుజాత చనిపోయిందని, తండ్రి బోల్లం రామకృష్ణ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వైద్యానికి 5 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెబుతున్నారని, ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న సాయికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబోలు సునీత, నల్లబోలు సాయి, నేరేళ్ళ రాకేష్, బోల్లం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల ఆటో బోల్తా....

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి



మైలారం గ్రామం పాత చింతకుంట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పని నిమిత్తం మంగళవారం సాయంత్రం మైలారం ఆటోలో వెళ్లి పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న దారిలో ఆటో బోల్తా పడింది. ఆటోలో సుమారు 16 మంది కూలీలు ఉన్నారు. క్షతగాత్రులను వెంటనే ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా క్షతగాత్రులను పరామర్శించారు.

ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన నాగా సీతారాములు

మండలంలోని మైలారం గ్రామ సమీపంలో వ్యవసాయ కూలీల ఆటో బోల్తాపడిన ఘటనలో గాయలపాలైన కూలీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాటి బాలకృష్ణ, చింతా సుజాతలను పరామర్శించి వారికి అందుతున్న వైద్యచికిత్స గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ జరిగిన ఘటన బాధాకరమని, బాధితులకు పరిహారం అందించేందుకు మంత్రులతో మాట్లాడతానన్నారు. ఆయనతో పాటుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లడి నరసింహారావు, కొత్తగూడెం ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ కవడగాని జయప్రకాష్, పాల్వంచ పట్టణ మైనారిటీ అధ్యక్షులు సత్తార్, బొల్లం ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బొబ్బల వెంకట్, నరేష్, పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కామేపల్లి

సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక బుధవారం జిల్లా కన్వీనర్ బానోత్ శ్రీకాంత్ అధ్యక్షతన కొత్త లింగాల కోట మైసమ్మ గుడి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ బి. కిషన్ నాయక్ హాజరై మాట్లాడుతూ జీఓ నెంబర్ 33, జీవో నెంబర్ 3 పరిరక్షణ కోసం జరిగే పోరాటంలో భాగంగా 9-9-2024 చలో హైదరాబాద్ రాష్ట్ర సదస్సుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జులై మొదటి వారంలో ఖమ్మం జిల్లా లో జరిగే సదస్సుకు జిల్లాలోని అన్ని మండలాలకు సంబంధించిన విద్యార్థి, కార్మిక కర్షక, మహిళా, సంఘాలు నూతన కమిటీలను ప్రకటించుకోవాలన్నారు. అందులో భాగంగా కామేపల్లి మండల నూతన కమిటీనీ ఎన్నుకున్నామన్నారు. మండల అధ్యక్షులుగా లఖావత్ సురేష్, యువజన అధ్యక్షులుగా బానోత్ బాలకృష్ణ నాయక్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా బావ్ సింగ్ నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి సంఘం కన్వీనర్ చందు నాయక్, శ్రీను నాయక్, అనిల్, వీరన్న, గణేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే నేర్చుకున్న వారు ఆత్మవిశ్వాసంతో జీవించవచ్చు

- బుడిగెం శ్రీనివాస్, డాక్టర్ సీతయ్య

నవతెలంగాణ-ఖమ్మం

నేటి సమాజంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం మనోధైర్యాన్ని పెంపొందించుకోవడానికి శారీర ధృఢత్వం ఆపదలో తమని తాము రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే నేర్చుకోవడం అత్యవసరమని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, సీనియర్ డాక్టర్ సామినేని సీతయ్య, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో గత 50 రోజులుగా ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ పర్ గర్ల్స్ పేరుతో ఉచిత కరాటే శిక్షణ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులు చేసిన పలు సాహసోపేత విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ యం. బాబు, పాషా, షకీరా, వెంకట్, సుదర్శన్, నిరంజన్, శ్రీనివాస, దుర్గాప్రసాద్, అంబాల వెంకటేశ్వర్లు, విజయకుమార్, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

పాయ వెంకటేశ్వర్లు, సకిని రామచంద్రయ్య కుటుంబాలను పరామర్శించిన తుమ్మల

నవతెలంగాణ-మణుగూరు



ఇటీవల మృతి చెందిన పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు తల్లి పాయం రాములమ్మ, పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య చిత్రపటాలకు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళి అర్పించారు. ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై ర్యాలీ

నవతెలంగాణ-అశ్వాపురం



సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అశ్వాపురం ఐదో సెంటర్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ బూర్గంపాడు సిడిపిఓ ప్రమీల మాట్లాడుతూ సికిల్ సెల్ అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితం చూపిస్తుందని, దాని ద్వారా హిమో గ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా వ్యాధి నిరోధకత లేకుండా అనేక జబ్బుల బారిన పడతారని ఆమె అన్నారు. తద్వారా గుండె నొప్పి, పక్షవాతం, వెన్నుపూస, రక్తపోటు, అంధత్వం, పిత్తాశయంలోని రాళ్లతోపాటు గర్భధారణలో సమస్యలు వస్తాయన్నారు. కాబట్టి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ర్యాలీ నిర్వహించారు. ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రతిరోజు భుజించే ఆహారంలో పౌష్టిక ఆహారంతో పాటు బలమైన శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల అంగన్వాడి టీచర్లు విజయ, రత్నకుమారి, సరళ, మంగ, జయ మలిగాంబ సరోజినీ, జై మునిషా, సూర్యకాంతం, మంజుల పాల్గొన్నారు.

మహిళపై హత్యాయత్నం కేసులో 4 సంవత్సరాలు జైలు

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామానికి చెందిన మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడైన నందిరెడ్డి మోహనరెడ్డి (32)కి నాలుగు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా వెయ్యి విధిస్తూ ఖమ్మం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి కె.చంద్రశేఖర్ రావు బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 29-7-2017 ఫిర్యాది ఈశ్వరమాధరం గ్రామానికి చెందిన మాచిరెడ్డి వెంకటరెడ్డి కథనం ప్రకారం ఉదయం 10 గంటలకు ఫిర్యాది తల్లి మాచిరెడ్డి రామ కోటమ్మ పొలం దగ్గరకు వెళ్లసరికి నిందితులు నందిరెడ్డి మోహనరెడ్డి, భార్య, చెల్లెలు వారి పొలంలో ఉన్న కంప చెట్లను సరికి ఫిర్యాది పొలంలో వేసినారని, దీంతో రామకోటమ్మ ప్రశ్నించగా నిందితుని దగ్గర ఉన్న గొడ్డలితో ఫిర్యాది తల్లిని కొట్టడంతో ఆమె చేతి వెళ్ళకు తీవ్ర గాయలు కావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసపత్రికి తరిలించారు. కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు. దీంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లం ప్రతాప్ బాబు వాదించగా లైజన్ అధికారి ఎం.మోహన్ రావు, కోర్టు కానిస్టేబుల్ గోపి, హోం గార్డ్ ఓరుగంటి శ్రీనివాసరావులు సహకరించారు.

'ఆళ్ళపల్లి'లో ఉపాధి హామీ నిర్వీర్యం

- ఇష్టానుసారంగా జాబ్ కార్డులు జారీ, డిమాండ్లు సృష్టించడం
- నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ కార్డు జారీ
- పని చేయకుండానే మస్టర్లు, బిల్లులు చెల్లింపులు
- కార్డులో షిఫ్టింగ్ లేదా చనిపోయారని డిలీట్ చేసిన వైనం

నవతెలంగాణ - ఆళ్ళపల్లి

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో ఉపాధి హామీ చట్టం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ పథకం అక్రమార్కుల సంపాదనకు ఒక వరంలా మారింది. ఈ పథకం పనులపై అధికారుల పర్యవేక్షణ లోపంతో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్నారు. మండలంలోని ఓ గ్రామంలో ఓ కుంట వద్ద ఉపాధి కూలీలకు డిమాండ్ పెట్టగా పని చేయవలసిన ప్రదేశంలో కాకుండా వేరే ప్రదేశంలో పని చేయించుటకు ఆ కార్యదర్శికే సాధ్యమయింది. కాగా, మైనర్ బాల బాలికల పేర్లు సైతం ఎక్కించిన ఘనత సంబంధిత అధికారులకే దక్కింది. మండలంలో పలు గ్రామపంచాయతీల ఉపాధి హామీ పథకం నిధులు గోల్ మాల్ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నా అధికారుల తీరు బట్టబయలు అయిన విషయంపై పూర్తి వివరాలు..

గ్రామపంచాయతీ కార్యదర్శి, టీఏలు, ఈజీఎస్ సిబ్బంది ఇష్టానుసారంగా జాబ్ కార్డులు, డిమాండ్లు సృష్టిస్తూ, పనిచేయకుండానే మస్టర్లు వేయడం పరిపాటిగా మారింది. దానికి గాను ఒక కుటుంబానికి సంబంధించి ఒక జాబ్ కార్డు ఉండాలి కానీ, అధికారులు తమకు అనుకూలంగా ఉన్న కొందరిని ఎంచుకొని కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ జాబ్ కార్డులు మంజూరు చేస్తూ, ఒక కుటుంబానికి 100 రోజుల పని కల్పించాల్సింది పోయి, ఒకే కుటుంబంలో ఒక్కొక్కరికీ 100 రోజుల పని కల్పించే జాబ్ కార్డులు ఇవ్వడం గతంలో జరిగింది. ప్రస్తుతం జరుగుతోంది. వంద రోజులు పూర్తయిన తరువాత మరో జాబ్ కార్డ్ కల్పిస్తూ, ఒకరి జాబ్ కార్డ్‌పై మరొకరికి పని కల్పిస్తూ, మస్టర్లు వేస్తున్నట్లు కొంతమంది మేట్ల సహకారంతో చేస్తున్నారని ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.



మండలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు కల్పిస్తున్న ఉపాధిని గండి కొడుతూ గ్రామపంచాయతీ, ఈజీఎస్ నిధులు కొందరు అక్రమార్కులు దారి మళ్లిస్తున్నట్లు సర్వత్రా విమర్శలున్నాయి. ఇష్టానుసారంగా పని దినాలు కల్పిస్తూ గ్రామంలో లేని వారిని, ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేని వారిని సైతం పనిచేసినట్లు చూపిస్తూ, డబ్బులు లబ్దిదారుని పేరుపై కాకుండా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇస్తూ, దానికి వారికి 100 నుండి 500 వరకు చెల్లిస్తూ మిగిలిన మొత్తం కొంతమంది మేట్ల ద్వారా పంచాయితీ కార్యదర్శి, టీఏ, మేట్లకు లోపాయికారీ ఒప్పందంతో దండుకుంటున్నారని స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు మేట్ల కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఇద్దరు వ్యక్తులు ఉన్న కుటుంబానికి అధికారులు మార్పులు, చేర్పులు చేస్తూ ఐదేళ్లలో ఐదు దఫాల జాబ్ కార్డులు జారీ చేసిన ఘనత సైతం మండల ఉపాధిలో ఉంది. ఈ విధంగా మండలంలో ఇష్టానుసారంగా వందల సంఖ్యలో జాబ్ కార్డులను జారీ చేసి ప్రతి ఏడాది సంవత్సరం పొడుగునా ప్రభుత్వానికి లక్షల రూపాయలు గండి పెడుతున్నారు. నిబంధనల ప్రకారం ఓ కూలీకి వంద రోజులు పని పూర్తయితే మరో ఏడాది పని కల్పించకూడదు అటువంటిది నా! అనుకుంటే చాలు ఎప్పుడైనా మండలంలో జాబ్ కార్డు ఇస్తారు. సాధారణ కుటుంబాలైతే ఒక కుటుంబంలోని నలుగురికి కలిపి ఒక జాబ్ కార్డు ఇవ్వడంతో ఒక్కొక్కరికి సంవత్సరానికి 25 రోజులు చొప్పున పని దినాలు వస్తాయి. దీంతో మిగతా రోజులు కూలీలు పని లేక ఇబ్బంది పడుతున్నారు. కార్డులు తొలగించేందుకు స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ వారికి సహకరించకపోతే ఇష్టారాజ్యంగా కార్డులు తొలగించిన ఘటనలు మండలంలో చాలానే ఉన్నాయి. ఒక జాబ్ కార్డుపై వంద రోజులు పని పూర్తయితే! మరో కార్డు ఇచ్చేందుకు ఉన్న జాబ్ కార్డులో పేరు తప్పని, డుప్లికేట్ అని తొలగించిన వారి సంఖ్య చాంతాడంత ఉండగా, బతికి ఉన్నవాళ్లను సైతం మరణించినట్లు కూడా చూపిస్తు కార్డులను తొలగించినవి కోకొల్లలు.

ప్రస్తుతం మండలంలో బతికున్న వాళ్లను జాబ్ కార్డులలో చంపేసిన ఘనత ఉపాధి హామీ అధికారులకే సాధ్యమయిందంటే అతిశయోక్తి కాదు. సుమారు 250 జాబ్ కార్డుల పై విధంగా తొలగించినట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు ఎంపిక చేసిన జాబ్ కార్డుదారులైతే వంద రోజులు పని పూర్తికాగానే ఆ జాబ్ కార్డు దారుని ఇంటిపేరు ముందుకు వెనుకకు మార్చి ఒకసారి, ఇంటి పేరు లేకుండా మరోసారి మార్చి అతనికే జాబ్ కార్డులు జారీ చేసి, మస్టర్లు వేసి పనులు చేయకుండానే ప్రభుత్వ లక్షల రూపాయలకు గండి పెడుతున్నారు.

ఇదిలా ఉంటే పనిచేయని కూలీల డబ్బుల పంపకాల్లో సిబ్బందికి సహకరిస్తే పర్వాలేదు. లేదంటే కూలీల జాబ్ కార్డు ఊస్ట్ కావాల్సిందే. మండలంలోని ఓ గ్రామంలో ఒక కుటుంబానికి ఉపాధిహామీ పథకంలో డిమాండ్స్, మస్టర్, కూలీ డబ్బులు కూడా వచ్చాయి. ఇంకా కూలీలకు పని కల్పించే అవకాశం ఉన్నప్పటికీ కూలీలకు, అధికారుకు మధ్య సయోధ్య కుదరక కూలీల జాబ్ కార్డులు ఫేక్, డూప్లికేట్‌వి అంటు పెద్ద అధికారి గుర్తించకుండానే మరో కిందిస్థాయి అధికారి పేర్లను తొలగించడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా ఈ నెల 28న జరిగే ఓపెన్ ఫోరం అనంతరం మండలంలో 12 గ్రామ పంచాయతీల్లో 100 రోజుల ఉపాధి హామీ పథకం మండల, గ్రామ అధికారుల సర్వే ఏ మేరకు, ఎలా జరిగిందనే దానిపై నవతెలంగాణ కథనం కోసం పాలకులు, జిల్లా కలెక్టర్, సామాన్య ప్రజానీకం అంత వరకూ వేచి చూడాల్సిందే..!

నేడు జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన



- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- గోదావరి వరదలపై కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష
- మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు పరామర్శ
- భట్టితో కలిసి పర్యటన చేయనున్న మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి, తుమ్మల

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి కొత్త గూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. వర్ష కాలం నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గోదావరి వరదలపై కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తారు. ఆ తరువాత సహచర మంత్రులతో కలిసి మనుగూరు బయలుదేరి వెళ్లి మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను పరామర్శిస్తారు. అదే విధంగా ఇటీవల స్వర్గస్థులైన పద్మశ్రీ నవార్డు గ్రహిత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం సానుభూతి తెలియజేస్తారు.

పర్యటన వివరాలు ఇలా.

భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి కొత్తగూడెనకు ఉదయం 9.30గంటలకు హెలికాప్టర్లో బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతిమైదాన్ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. భట్టి, ఇతర మంత్రులకు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పి.ఒ, జిల్లా ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు స్వాగతం పలుకుతారు. విద్యానగర్ డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ రూ.4కోట్లతో సైడ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పోస్టుఆఫీసు సమీపంలో అమృత్ 2.0 నిధులు రూ.124 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీకి శాశ్వత మంచినీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కలెక్టరేట్ చేరుకొని వర్షకాల నేపథ్యంలో గోదావరి వరదలు వస్తే తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు కొత్తగూడెం నుంచి హెలిక్యాప్టర్ బయలుదేరి మణుగూరుకు చేరుకుంటారు. ఇటీవల స్వర్గస్తులైన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రాంచంద్రయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పిస్తారు. ఆతరువాత పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకుంటారు. మాతృవియోగం పొందిన ఎమ్మెల్యే వెంకటేశ్వర్లును పరామర్శించిన అనంతరం హెలిప్యాడ్ చేరుకొని మణుగూరు నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు. ఈ పర్యటన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

పాల్వంచలో ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయండి

- డీఎస్పీకి డీసీఎంఎస్ చైర్మెన్ కొత్వాల విన్నపం

నవతెలంగాణ-పాల్వంచ


పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో పోలీస్ శాఖ విధిస్తున్న ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయాలని జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మెన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పాల్వంచ పోలీస్ డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్‌కు కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచలో మార్కెట్ ఏరియా వ్యాపార సముదాయాలుండే ప్రాంతమనే, నిత్యం రద్దీగా ఉంటుందని, వాహనాలు నిలపడానికి కూడా స్థలం దొరకదని, వాహనాలు నిలిపితే పోలీస్ వారు వెంటనే ఫొటోలు తీసి, ఫైన్ వేస్తున్నారన్నారు. పాల్వంచలో హైవేలో కూడా అకారణంగా ఫొటోలు తీసి, ఫైన్ లు వేస్తున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల పోలీస్ శాఖని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, పాటోలు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణకు సహకారం మానుకోవాలి

- యాజమాన్య వైఖరిని గుర్తింపు సంఘంగా ఖండిస్తున్నాం...

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని అధికారులు పరోక్షంగా ప్రయివేటీకరణకు అందిస్తున్న సహకారం మానుకోవాలని గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ హెచ్చరించారు. బుధవారం పీవీ కాలనీలోని కెఎల్ మహేంద్ర భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లు లేరని, ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని సింగరేణి ఉన్నతాధికారులకు తప్పుడు సాంకేతాలిస్తూ పరోక్షంగా ప్రయివేటీకరణ దిశగా అడుగులు వేయిస్తున్నారని అన్నారు. ఈ విధానం సరైంది కాదన్నారు. సపోర్టింగ్ ఎక్విప్మెంట్, డోజర్స్, గ్రేడర్స్ సర్వే ఆఫ్ అయి ఉన్నప్పటికీ ఆన్రోల్ చూపిస్తున్నది ఎందుకని ప్రశ్నించారు. వాటి స్థానంలో కొత్త మిషన్లు తీసుకురావాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకుండా ఉత్పత్తి రావడం లేదని అనడం సరికాదు అన్నారు. ఆపరేటర్ల కొరత ఉందని అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. అది కేవలం కల్పితమేనన్నారు. 11 క్యూబిక్ మీటర్లు షవల్స్ సరిగా పనిచేయడం లేదు, భగీరథ షవల్ మాత్రమే నాణ్యమైన పని చేస్తోందన్నారు.

అధికారులు తమ వైఖరిని మార్చుకొని కార్మికులను, పై అధికారులకు తప్పుడు నివేదికలు అందించరాదని లేని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రాంనసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి.పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి గంగాధర్ రావు, ఎస్కే సుభాని, తదితరులు పాల్గొన్నారు.

20 ఏండ్ల తర్వాత తెరుచుకున్న పాఠశాలలు



- మెరుగుపడుతున్న విద్యావ్యవస్థ

నవతెలంగాణ -చెర్ల

నియ్యద్ నెల్లనార్, పాఠశాల వేండే వర్రాట్ పండూమ్ ద్వారా విద్యా కాంతి ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో వ్యాపిస్తుందని చెప్పవచ్చు. మావోయిస్టు ప్రభావిత ముడవెండిలో 20 ఏండ్ల తర్వాత పిల్లలకు విద్యాహక్కు లభిస్తుంది. 20 ఏండ్లుగా విద్యా వెలుగులకు దూరమైన ముడవెండి గ్రామంలో కొత్త విద్యాసంస్థలో పాఠశాల బెల్ మోగడం ప్రారంభమవుతుంది. రోడ్ల విస్తరణ, శాంతిభద్రతల అనంతరం జిల్లా యంత్రాంగం కృషితో ఇప్పుడు ముడవెండి బాలబాలికలు విద్యాహక్కును సద్వినియోగం చేసుకుంటూ నిరక్ష్యరాస్యత అంధకారం నుంచి విముక్తి పొందనున్నారు.

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, కలెక్టర్ అనురాగ్ పాండేల కృషితో 20 ఏళ్లుగా నిరక్ష్యరాస్యతతో నతమతమవుతున్న ముద్వెండి బంగారు భవిష్యత్తుకు కిరణాలు చూడడం ప్రారంభించడంతో ఇక్కడి చిన్నారులకు చదువుకు దగ్గరవుతున్నారు. కెకెజి జి.పాఠశాల వెండే వర్రాట్ పండూమ్ ఇంటింటి ప్రచారం ద్వారా ఈ మార్పు ప్రారంభం సాధ్యమైంది. బడి మానేసిన వారిని నివాసం లేని పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకురావడానికి జిల్లా పరిపాలన బృందం గ్రామాలకు చేరుకుంది. విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాల గురించి గ్రామస్తులకు సమాచారం అందించడం ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య ముఖ్య మాధ్యమమని భరోసా ఇచ్చారు. రహదారి భద్రత విస్తరణ మధ్య, గ్రామస్తులు ఇప్పుడు తమ పిల్లల భవిష్యత్తు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నమ్మకంగా ఉన్నారు. చదువుల దేవాలయంలో తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని గ్రామస్తులే స్వయంగా పాఠశాలకు గుడిసెలు సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ గ్రామంలోని విద్యావంతులైన నిరుద్యోగులకు అవసరమైన కనీస అవసరాలే కాకుండా, జిల్లా యంత్రాంగం శిక్షాదూత్ బాధ్యతలు ఇస్తూ నిర్ణీత గౌరవ వేతనం అందజేస్తోంది.

కొంతకాలం కిందట, ముదవెండిలో పోలీసు-మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌లో 6 నెలల బాలిక కాల్చి చంపబడింది. ఇప్పుడు అదే గ్రామం నియాద్ నెలానార్ నుండి తిరిగి ప్రాథమిక సౌకర్యాల విస్తరణతో పాటుగా ఉంది. గ్రామాన్ని వెలిగించడంలో భద్రత వెలుగు ప్రభావవంతంగా ఉంది.

స్కూల్ వెండే వర్రాట్ పండుం నుండి 24 పాఠశాలలు మూసివేయబడ్డాయి. కాగా 32 కొత్త పాఠశాలలు ప్రారంభించబడతున్నాయి. దుమరిపల్నార్, తోడ్కా, సావ్నార్, కోర్చోలి, కవార్ధగావ్ వంటి గ్రామాల్లో 20 ఏళ్ల తర్వాత పాఠశాలలు తెరుచుకుంటున్నాయటె అక్కడ పరిస్థితులు అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు సాగుతున్నాయి. అనడంలో ఆశ్చర్యం లేదు కదా.

మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి

- ఎస్సై మధుబాబు

నవతెలంగాణ - బోనకల్

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్సై కడగండ్ల మధుబాబు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని బుధవారం బోనకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు ఆటో డ్రైవర్లతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సై మధుబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్ల నడవడికపై నిత్యం నిఘా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇస్సంపల్లి సువర్ణ బాబు, కానిస్టేబుల్ వెంకట్రావు, ఎంఏ ఖదీర్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ, కళాశాల అధ్యాపకులు, పోలీస్ శాఖ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆటోడ్రైవర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకరం: మండల వైద్యాధికారిని స్రవంతి

మాదకద్రవ్యాల వినియోగం ఎంతో ప్రమాదకరమని వాటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారిని వేముల శ్రవంతి కోరారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ కోడి రెక్కల భవాని ఫార్మా సిస్టర్ రాధాలత, పలువురు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యంగా 2కే రన్

తల్లాడ : డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యంగా 2కే రన్ చేపట్టినట్లు ఎస్సై బి.కొండలరావు తెలిపారు. బుధవారం రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాల నుండి, తల్లాడ ప్రభుత్వ పాఠశాల వరకు 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డు సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 87126 7 11 11 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, యువజన కాంగ్రెస్ నాయకుడు వై.నరసింహారావు, కటికి కిరణ్, సామినేని అప్పారావు, షేక్ జమాల్, రవీంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్

నవతెలంగాణ - బోనకల్

ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న విద్యార్థులకు ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయలేదన్నారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్నటువంటి అడ్డగోలు ఫీజులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది అన్నారు. అధిక ఫీజులు నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించాలని విద్యాసంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా విద్యా సంస్థలను బంధు చేయించినట్లు తాళ్లూరి సురేష్ తెలిపారు. రావినూతల, బోనకల్, ముష్టికుంట్ల గ్రామాలలో విద్యాసంస్థలను బంద్ చేయించినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ మండల నాయకులు బంధం నాగేశ్వరరావు, దొంతు రాధాకృష్ణ, దొంతబోయిన సురేష్, సుధాకర్ ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వందనం లిఫ్టు పేజ్ టు ద్వారా భూములకు నీరు అందించాలి

నవతెలంగాణ-కొణిజర్ల

వందనం కోడుమూరు లిఫ్ట్ పేస్ 2 ద్వారా కొణిజర్ల మండలంలో చిన్నగోపతి, అమ్మపాలెం, అనంతరం గ్రామాల్లో సాగు భూములకు నీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నగోపతి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండలస్థాయి శిక్షణా తరగతులకు హాజరై ఆర్థిక విధానాలు అనే అంశంపై బొంతు రాంబాబు బోధించారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనుకూలంగా ఉండాలి తప్ప పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండకూడదని ప్రభుత్వాలను ఎన్నుకున్నది ప్రజలు కావున ప్రభుత్వాలు ప్రజల కోసమే ప్రజలకు అనుగుణంగా వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. రెండో క్లాసు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం పార్టీ నిర్మాణం అంశంపై సభ్యులకు వివరించి పార్టీ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాల కోసం పని చేయాలనే అన్నారు ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మెరుగు సత్యనారాయణ,మండల సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, మోత్కూరు వెంకటేశ్వరావు బోయినపల్లి శ్రీనివాసరావు, లింగాల చినదానయ్య బుర్రి గోపయ్య, రమణ, సరోజిని, కుమారి ,బండారు వీరభద్రం చింతపల్లి ప్రసాదు, అన్నారపు వెంకటేశ్వర్లు, అఫ్జల్ సాంబయ్య మోహన్ రావు చింత నిప్పు చలపతిరావుతదితరులు పాల్గొన్నారు.

టి20 వరల్డ్ కప్ నమూనా తయారీ

నవతెలంగాణ- కల్లూరు



ప్రస్తుతం జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్‌లో ఇండియా కప్ గెలవాలని ఆశిస్తూ కల్లూరు మండలం చెన్నూరు కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ దంతాల సుధాకర్ వరల్డ్ కప్ నమూనాను తయారు చేశారు. థర్మొకొలె, సిల్వర్ కలర్తో, దీన్ని తయారు చేయడానికి 5 గంటలు సమయం పట్టినట్టు సుధాకర్ తెలిపారు.

పలువురికి సండ్ర పరామర్శ

నవతెలంగాణ- పెనుబల్లి

లంకపల్లి గ్రామానికి చెందిన మాచినేని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా బుధ వారం మాజీ ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన కుంభగిరి ప్రభుదాస్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. సండ్ర వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు,నరుకుళ్ళ సత్యనారాయణ, సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, చెక్కిలాల లక్ష్మణరావు, సెక్రటరీ భూఖ్య ప్రసాద్, చిలుకూరి వెంకట్రావు, ముత్తం పురుషోత్తం, గాయం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు వితరణ

నవతెలంగాణ-మధిర

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగంలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి ప్రసంగిస్తూ కళాశాలకు కంప్యూటర్లను అందజేసిన దాత పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న గౌరవ సభ్యులు మాధవరపు నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు మూడు కంప్యూటర్లు, 20 కుర్చీలను అందజేసిన సత్యనారాయణమూర్తిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అశోక్ బాబు, కోశాధికారి జమీర్, వైస్ ప్రెసిడెంట్ బాలస్వామి, సభ్యులు చావా రామచంద్రరావు, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకులు లక్ష్మీపతిరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.రవికుమార్, అధ్యాపకులు జీ.అరుణ, పి.సుజాత, శ్రీనివాసరావు, అధ్యాపకేతరులు అఫ్జల్, హరినాద్ బాబు, సునీల్, పుణ్యవతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 63 మంది పేద విద్యార్థు లకు బుధవారం సుదర్శన్ ఫౌండేషన్ పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప, వాలంటీర్లు లక్ష్మి, రాజేశ్వరి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్‌లో తనిఖీ

ఖమ్మం : నగరంలోని ముస్తఫానగర్‌లోని బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్‌ను బుధవారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్స్‌ను ఆసాంతం పరిశీలించిన అదనపు కలెక్టర్ హాస్టల్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు, పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హాస్టల్స్‌లో స్టాఫ్ టైం టేబుల్ వివరాలను, బాయ్స్ హాస్టల్‌లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు.

మాదక ద్రవ్యాలతో యువత జీవితాలను కోల్పోవద్దు

ఏసీపీ తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



మాదక ద్రవ్యాలతో నేటి యువత విలువైన జీవితాలను కోల్పోవద్దని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ తిరుపతిరెడ్డి మాట్లాడారు. మాదక ద్రవ్యాలు మూలంగా అనేక సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లు వీడనాడి మంచి మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముదిగొండ పిహెచ్సిలో వైద్యాధికారి అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ లత, సరోజిని, ల్యాబ్ టెక్నీషియన్స్ కాసాని వీరయ్య, రెడ్డిబోయిన రామారావు, స్టాఫ్ నర్స్ కుమారి, డిఈఓ ఉపేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం : మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పీవీ రామకృష్ణ, ఎస్సై బైరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల వాడకం, డ్రగ్స్ రవాణా నిషేధంపై గ్రామంలో విద్యార్థులు, యువత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మి సుజాత, పోలీస్ సిబ్బంది హరికృష్ణ, సిరాజ్ పాల్గొన్నారు.

కారేపల్లి : మాదకద్రవ్యాలకు అలవాటు కావడం ద్వారా యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ కోరారు. బుధవారం మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం ను ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కే.నాగలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హెూటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలి

అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

నవతెలంగాణ- ఖమ్మం

హెూటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి వైరా రోడ్‌లోని స్పందన ఫుడ్ ప్యాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ ప్రియలక్ష్మి బేకరీ అండ్ జనరల్ స్టోర్స్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిచెన్, కిచెన్ పరిసరాలు, సరుకులు, ఫ్రిడ్జ్‌లలో నిల్వ పదార్థాలు పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాక్‌లపై కాలపరిమితిని పరిశీలించారు. రెస్టారెంట్‌లో వాడే ప్రతి ప్యాక్‌కి తయారీ, కాలపరిమితి నమోదు ఉండాలని, కాలపరిమితి దాటిన పదార్థాలు వాడరాదని అన్నారు. తహశీల్దార్లు హెూటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా షాపుల తనిఖీలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంఅర్బన్ తహసీల్దార్ సిహెచ్.స్వామి, ఆర్ఐ లు రమేష్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-చండ్రుగొండ

మాదకద్రవ్యాలకు, మత్తు పదార్దాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎంపీడీఓ అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన సెంటర్ వరకు మాదకద్రవ్యాల నిరోధించాలని కోరుతూ ప్రధాన సెంటర్ వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అశోక్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కననర్ తనూజ, హెచ్ఎం వాజీద్, ఫిజికల్ డైరెక్టర్ సృజన, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పినపాక : మాదకద్రవ్యాలు నిరోధించడానికి పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని ఈ బయ్యారం సీఐ కరుణాకర్ తెలియజేశారు. బుధవారం సాయంత్రం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాచలంరూరల్ : అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని భద్రాచలం మైనార్టీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్, కళాశాల కో – కోఆర్డినేటర్ రామకృష్ణ, మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టేకులపల్లి : టేకులపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులా నగర్ పరిధిలో గల అన్నీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఉప కేంద్రాలలో, పాఠశాలల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, గుజ్జా విజయ, నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, రుక్సానా, చందన, అమూల్య, హారిక, శైలజ, ఇంద్రజ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని సందర్శించిన ఎంపీపీ, అధికారులు

బూసరాయి గ్రామంలో వైద్య బృందం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

యువతకు వాలీబాల్ కిట్ అందజేసిన పోలీస్ శాఖ

ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజలకు భోజనం, పండ్లు

నవతెలంగాణ - ఆళ్ళపల్లి



ఆళ్ళపల్లి మండల పరిధిలోని అత్యంత మారుమూల ప్రాంతమైన బూసరాయి గ్రామాన్ని అత్యంత వ్యయప్రయాసలతో ద్విచక్ర వాహనాలపై, ట్రాక్టర్ పై, కొన్ని చోట్ల నడుస్తూ స్థానిక ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, ఎంపీడీవో బత్తిన శ్రీనివాసరావు, వైద్యాధికారులు అర్వపల్లి రేవంత్, సంఘమిత్ర, సీఐ టి.సురేష్, ఎస్సై ఈ.రతీష్ లు బుధవారం సందర్శించారు. అందులో భాగంగా వైద్యాధికారుల ఆధ్వర్యంలో మారుమూల ఏజెన్సీ గ్రామం కావడంతో ముందుగా చిన్న పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు తినిపించారు. అనంతరం ప్రజలకు మెగా వైద్యశిబిరం చేపట్టారు. అనంతరం జ్వర పరీక్షలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన మందులు అందజేసి, వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల తగిన ఆరోగ్య జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు. గాయమై బాధపడుతున్న ఓ వ్యక్తికి గాయమైన చోట శుభ్రం చేసి, తగిన మందులు అందజేశారు. కాగా, పోలీస్ శాఖ తరుపున స్థానిక సీఐ టి.సురేష్, ఎస్సై ఈ.రతీష్ యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. గ్రామంలో అపరిచితులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సీఐ ప్రజలను కోరారు. అలాగే ఆర్థిక సమస్యల నేపథ్యంలో పాఠశాలకు వెళ్లకుండా గ్రామంలో ఉంటున్న 6వ తరగతి బాలికకు విద్యాపరమైన అవసరాలను తీరుస్తానని, ఆ బెంగతో చదువు అర్థాంతరంగా ఆపోద్దని పాప తల్లిదండ్రులకు సూచించారు. ఇదిలా ఉంటే స్థానిక ఎంపీపీ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చదువుకు దూరంగా ఉన్న చిన్న పిల్లలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని, పాఠశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. దాంతో పాటు గ్రామానికి రవాణా సౌకర్యం, తాగునీటి సమస్యలు తీర్చడానికి, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. చివరగా గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు అపరిశుభ్రంగా ఉన్న తాగునీటి బావుల వద్ద నిర్మాణానికి అవసరమైన 20 సిమెంట్ కట్టలను ఎంపీడీవో ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ, ఎంపీడీవో, వైద్య బృందం, పోలీస్ శాఖ గ్రామస్తులతో కలిసి పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, స్టాఫ్ నర్స్ సమ్మక్క, హెల్త్ సూపర్వైజర్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్, నరేష్, పాల్గొన్నారు.